# సూర్య

నేటి దినపత్రిక

సూర్య 19వ వసంతంలోకి ...

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 29 నవంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 39

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతఋతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం నవమి సా.5.31, పూర్వాభాద్ర రా.9.51, వర్జ్యం లేదు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.01 నుంచి 7.33 వరకు

## ఆపరేషన్ సుదర్శన్‌చక్ర దేశానికి భద్రతా

# వలయం

## నయా భారత్ ఎవరికీ తలవంచదు : ప్రధాని మోడీ

ఈ ఏడాది ఎర్రకోట నుంచి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో, ప్రధాని మోదీ 'సుదర్శన చక్ర మిషన్'?ను ప్రకటించారు. రానున్న దశాబ్దకాలంలో భారత జాతీయ భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మిషన్?ను ప్రారంభించామని స్పష్టం చేశారు.



- ఉగ్ర దాడులు తరువాత ప్రతీకారం తీర్చుకోని ప్రభుత్వం కాదు మాది
- దశాబ్దకాలంలో జాతీయ భద్రతను బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- ఉడిపిలో మోడీ రోడ్ షో
- శ్రీ కృష్ణ మఠం లక్ష కంఠ గీతా పారాయణంలో పాల్గొన్న ప్రధాని

నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, దేశ పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఉగ్రదాడుల తర్వాత, ఎలాంటి ప్రతీకారం తీర్చుకోకుండా నిర్లిప్తంగా ఉండేవని విమర్శించారు. "ఆపరేషన్ సుదర్శన్ చక్ర" దేశానికి 'భద్రత వలయాన్ని' అందిస్తుందని, ఎవరైనా శత్రువులు భారత్పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే, వారిని సర్వనాశనం చేస్తుందని అన్నారు.

6లో

## డిసెంబర్ 4న భారత్‌కు పుతిన్



- రెండు రోజులు ఇండియాలోనే!
- కీలక ఒప్పందాలు జరిగే అవకాశం

6లో

### పంచాయతీ ఎన్నికలపై

# స్టే ఇవ్వలేం



- ప్రస్తుత దశలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన ధర్మాసనం
- ఆరు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం

2లో

# కేసీఆర్ దీక్ష నాటకం

- ఉనికి కోసం బీఆర్ఎస్ దీక్షా దివస్ చేయాలని చూస్తుంది
- కేసీఆర్ చేసిన దీక్ష ఎలా చేశాడు, అప్పుడు ఏం జరిగిందో అందరికీ తెలుసు
- తెలంగాణ సోనియా గాంధీ వల్లే వచ్చింది
- టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



2లో

కేసీఆర్‌పై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పార్టీలో జరిగిన పరిణామాలు, బీఆర్ఎస్ ప్రకటించిన "దీక్షా దివస్"పై స్పందిస్తూ, బీఆర్ఎస్ ఇప్పుడు ఉనికి కోల్పోయిన పార్టీగా మారిందని, మళ్ళీ కనిపించేందుకు కొత్త నాటకాలే ఆశ్రయిస్తోందని అన్నారు. కేసీఆర్ గతంలో చేసిన తెలంగాణ రాష్ట్ర దీక్షను పూర్తిగా నాటకమని అభివర్ణిస్తూ, ఎనిమిది రోజుల దీక్షలో ఆయన ఆసుపత్రిలోనే సెలైన్ ఎక్కించుకున్నారని, విటమిన్ ఇంజెక్షన్లు తీసుకున్నారని మహేష్ గౌడ్ ఆరోపించారు. "ఇది ఏ దీక్ష? ప్రజలు మోసపోయారు కానీ నిజాలు బయటకు వచ్చాయి" అని ఆయన అన్నారు. అదే సమయంలో, "తెలంగాణ కోసం కేసీఆర్ కుటుంబంలో ఒక్కరు కూడా ప్రాణత్యాగం చేయలేదు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# స్థానికానికి సై

- నామినేషన్ల నాటి నుండే మారుతున్న ప్రధాన పార్టీల వ్యూహాలు
- ఇప్పుడు గెలిస్తే ... వచ్చే అసెంబ్లీ ఎన్నికలు సులభం అంటున్న వైనం
- సర్పంచే కాదు.. వార్డు మెంబర్ల గెలుపునకు యత్నం




3లో

తెలంగాణ ఆవిర్భావం తర్వాత కాంగ్రెస్ పార్టీ తొలి సారిగా అధికారం లోకి వచ్చింది. మరో సారి గెలవాలంటే గ్రామాల్లో పట్టు సాధించక తప్పదని గ్రహించిన అధికార పార్టీ ఇప్పటి నుండే వ్యూహ రచనకు పదును పెడుతోంది. మొన్నటి అసెంబ్లీ ఉప ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అదే వూపుతో స్థానిక సంస్థలకు సై అంటూ ఆట మొదలు పెట్టింది. ఇప్పుడు గెలిస్తే ... వచ్చే అసెంబ్లీ ఎన్నికలు సులభం అంటున్న వైనం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది.

### మా అధికారాలను హరించే

# విధంగా విత్తన బిల్లు

- సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉండాలి
- నకిలీ విత్తనాలపై నియంత్రణ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉండాలి
- విత్తన ముసాయిదా బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాలు సవరణలు పరిగణలోకి తీసుకోవాలి
- పంట నష్ట పరిహారం విషయంలో విత్తన ముసాయిదా బిల్లులో స్పష్టత లేదు
- కేంద్ర ముసాయిదా విత్తన బిల్లు 2025పై మంత్రి తుమ్మల




2లో

రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విమర్శించారు. కేంద్ర ముసాయిదా విత్తన బిల్లు 2025 పై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### నష్టాల్లో స్టాక్

# మార్కెట్లు



5లో

- ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు
- నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ
- రోజంతా పరిమిత శ్రేణిలోనే సాగిన ట్రేడింగ్
- కీలక స్థాయిల వద్ద నిఫ్టీకి నిరోధం
- మిశ్రమంగా స్పందించిన రంగాల వారీ సూచీలు

## అంతా ఇంతే!




అప్పటిదాకైనా ఉంటామో లేదో కామ్రేడ్..!

### బీసీలను అణచివేయాలని చూస్తే

# సహించం

- బీసీ వ్యతిరేక పార్టీలకు గుణపాఠం తప్పదు
- రాష్ట్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి..చేస్తున్నది మరొకటి
- ఇతర పార్టీలపై బురద జల్లడం కాదు.. ఇచ్చిన హామీని అమలు చేయాలి
- 42% రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- మద్దతు తెలిపిన ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ స్పీకర్ మధు సూధనాచారి



3లో

### మేడారం జాతరకు

# విస్తృత ఏర్పాట్లు



- యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం
- రాష్ట్ర సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి మేడారం అభివృద్ధి పనుల పరిశీలన

ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం ఆదివాసీ గిరిజన జాతరకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులను చేపట్టామని వీటిని నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేస్తామని ప్రకటించారు.

### ఆకలి బాధలు లేని

# హైదరాబాదే లక్ష్యం

- అందుకోసమే ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు
- మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమంకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం
- నగరంలో ఇందిరమ్మ క్యాంటీన్‌ల ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్



3లో

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమంకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జిజిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ , డిప్యూటి మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసిలి బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్, కవాడి గూడ లలోఇందిరమ్మ క్యాంటీన్ల ను జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.

### ప్రపంచంలోనే ఎత్తైన

# శ్రీరాముడి విగ్రహం



6లో

77 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ



"నీవు నిన్ను నీవు తెలుసుకోవడమే అన్ని జ్ఞానాలకు నాంది."
- అరిస్టాటిల్



"విశ్వం మనందరిలో వింతైన రత్నాలను పాతిపెడుతుంది, ఆపై మనం వాటిని కనుగొనగలమా అని చూడటానికి వెనుకకు నిలుస్తుంది."
- ఎలిజబెత్ గిల్బర్ట్



"నీవు కేవలం నిలబడి నీటిని చూస్తూ సముద్రాన్ని దాటలేవు."
- రవీంద్రనాథ్ ఠాగూర్

# కేసీఆర్ దీక్ష నాటకం

- ఉనికి కోసం బీఆర్ఎస్ దీక్షా దివస్ చేయాలని చూస్తుంది
- కేసీఆర్ చేసిన దీక్ష ఎలా చేశాడు.. అప్పుడు ఏం జరిగిందో అందరికి తెలుసు
- తెలంగాణ సోనియా గాంధీ వల్లే వచ్చింది ● టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి : కేసీఆర్‌పై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పార్టీలో జరిగిన పరిణామాలు, బీఆర్ఎస్ ప్రకటించిన "దీక్షా దివస్"పై స్పందిస్తూ, బీఆర్ఎస్ ఇప్పుడు ఉనికి కోల్పోయిన పార్టీగా మారిందని, మళ్ళీ కనిపించేందుకు కొత్త నాటకాలే ఆశ్రయిస్తోందని అన్నారు. కేసీఆర్ గతంలో చేసిన తెలంగాణ రాష్ట్ర దీక్షను పూర్తిగా నాటకమని అభివర్ణిస్తూ, ఎనిమిది రోజుల దీక్షలో ఆయన ఆసుపత్రిలోనే సెలైన్ ఎక్కించుకున్నారని, విటమిన్ ఇంజెక్షన్లు తీసుకున్నారని మహేష్ గౌడ్ ఆరోపించారు. "ఇది ఏ దీక్ష? ప్రజలు మోసపోయారు%ూ% కానీ నిజాలు బయటకు వచ్చాయి" అని ఆయన అన్నారు. అదే సమయంలో, "తెలంగాణ కోసం కేసీఆర్ కుటుంబంలో ఒక్కరు కూడా ప్రాణత్యాగం చేయలేదు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు.. వాళ్లే తమ ప్రాణాలు అర్పించి తెలంగాణను తెచ్చారు" అని తెలిపారు. "వచ్చిన తెలంగాణను మాత్రం కేసీఆర్, అతని కొడుకు, అతని మేనల్లుడు కలిసి దోచుకున్నారు. రాష్ట్రాన్ని కుటుంబ ఆస్తిలా భావించి పాలించారు" అని ఆరోపించారు. తెలంగాణ సృష్టిలో సోనియా గాంధీ పాత్రను గుర్తుచేసిన మహేష్ గౌడ్, "కేసీఆర్‌కి చిత్తశుద్ధి ఉంటే సోనియా గాంధీ ఫోటోకు పాలాభిషేకం చేయాలి. నిజమైన తెలంగాణ తల్లి ఆమె" అని అన్నారు.

అమరవీరులకే తెలంగాణ రుణపడి ఉందని, కేసీఆర్ పేరుకు మాత్రమే ఉద్యమం నడిపాడని వ్యాఖ్యానించారు. హరీష్ రావు వ్యాఖ్యలను కూడా ప్రస్తావిస్తూ, "హరీష్ రావుకు పెట్రోల్ దొరికింది కానీ అగ్గిపెట్టడానికి ధైర్యం దొరకలేదు. దళితులు, బీసీలకు అయితే అగ్గిపెట్టె కూడా దొరికింది" అని అన్నారు. బీఆర్ఎస్ ఇప్పుడు ప్రజా ఆమోదం కోల్పోయి, కొత్త రాజకీయ స్థానం కోసం ప్రయత్నిస్తోంది అని పేర్కొన్నారు. "కేసీఆర్‌కు కూడా బీఆర్ఎస్ శకం ముగిసిన విషయం తెలుసు. అందుకే అసంబద్ధ దీక్షలు, కార్యక్రమాలతో ప్రజల్లో కనిపించేందుకు ప్రయత్నిస్తున్నారు" అని విమర్శించారు.

రాష్ట్రంలోని కార్పోరేషన్ చైర్మన్‌ల పదవులకు కొనసాగింపు లేదని, వారు ఇకపై డిసిసిలుగానే పనిచేస్తారని తెలిపారు. ఈ క్రమంలో నల్గొండ డిసిసి అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తాను కలిసిన విషయం స్పష్టం చేశారు. గతంలో పున్నా కైలాస్ చేసిన వ్యాఖ్యలు తప్పు అని, ఆయన కోమటిరెడ్డికి వివరణ ఇచ్చారని చెప్పారు.

బీజేపీ–ఓవైసీ సంబంధాలపై వ్యాఖ్యానిస్తూ.. "బీజేపీ నేతలు ఓవైసీని తలుచుకోకుండా టిఫిన్ కూడా తినలేరు. రోజంతా ఓవైసీ జపమే. వాళ్ల సమస్య వాళ్లదే%ూ% దానికి మనం ఏమి చేయలేము" అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం ఆమోదం తెలపాలని కోరుతూ, త్వరలో ప్రధానిని కలవనున్నట్లు వెల్లడించారు. బీసీ బిల్లుకు అడ్డుకట్ట వేస్తున్నది బీజేపీ అని ఆరోపించారు. "బీసీ నేతలు కాంగ్రెస్‌ని నిలదీయడం కాదు%ూ% అడ్డుకుంటున్న బీజేపీ, బీఆర్ఎస్‌లను నిలదీయాలి. సాయం చేసినవారి ఇంటి ముందు నిరసన ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు. మేము బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నాం. మాపై ఆందోళనలు చేస్తే నష్టమైతే ప్రజలకే" అని స్పష్టం చేశారు. తాను నక్సలైట్ బాధితుడినని గుర్తుచేసుకున్న మహేష్ గౌడ్, కాంగ్రెస్ ఎలాంటి హింసను కూడా సమర్థించదని తెలిపారు. "పోలీసుల కాల్పుల్లో కూడా కొందరు చనిపోయారు. మావోయిస్టుల చేతుల్లో కూడా ప్రాణాలు పోయాయి. కానీ ఏ హింసనూ సమర్థించను" అని అన్నారు. జనజీవన స్రవంతిలోకి రావాలనుకునే వారికి అవకాశం ఇవ్వాలని, కానీ లొంగిపోవడానికి అవకాశం ఇవ్వకుండా కాల్చివేయడం సరైంది కాదని అన్నారు.

## టీ రైజింగ్ సమ్మిట్‌కు భారీ బందోబస్తు

- వీవీఐపీ ప్రతినిధుల చుట్టూ మూడంచెల భద్రత
- వెయ్యికిపైగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు
- సుమారు 2,500 మంది పోలీసు బలగాలతో బందోబస్తు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : డిసెంబర్ 8, 9వ తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహేశ్వరం, మిరా?న్ పేటలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కి పోలీసుశాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్ల మధ్య భారీ బందోబస్త్ కల్పిస్తోంది. ఈరోజు మహేశ్వరంలో బందోబస్త్ మీద రాచకొండ సిపి సుధీర్ బాబు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, టీజీ ఐసీసీ ఏండి శశాంక్ మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి ట్రాఫిక్ డీసీపీలతో కలిసి టి రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ కమిటీ సభ్యులతో, వివిధ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారినుండి పోలీసు శాఖకు ఎలాంటి సహాయ సహకారాలు అందించాలి, పోలీసు శాఖ నుండి వారికి ఎలాంటి సహాయ సహకారాలు ఇవ్వాలి అనేదానిపై నిర్వాహక కమిటీ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సదస్సుకు సుమారు 2,500 మంది పోలీసు బలగాలు బందోబస్తులో పాల్గొంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో ఈ సమ్మిట్ నిర్వహిస్తునందున లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులతో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, అక్టోపస్, గ్రేహౌండ్స్, డాగ్, బాంబ్ స్క్వాడ్స్తో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమ్మిట్ కి కావాల్సిన సదుపాయాలపై, బేరక్స్, మెస్, కిచెన్, మరుగుదొడ్ల వంటి మౌలిక సదుపాయల గురించి అధికారులతో చర్చించారు. ఈ గ్లోబల్ సమ్మిట్ కి అంతర్జాతీయ పెట్టుబడి సంస్థల ప్రతినిధులు, బహుళ సంస్థల అధినేతలు, దేశీయ సంస్థల ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాలతో కలిపి సుమారు 600 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు అధికారులు వెల్లడించారు. వీరి సహాయక సిబ్బంది సుమారు మూడు వేల మంది రానున్నారు. వీఐపీ ప్రతినిధుల చుట్టూ మూడంచెల భద్రత ఉంటుంది. గ్లోబల్ సమ్మిట్ జరిగే ప్రాంతంలో అడుగడుగునా నిఘా పెట్టేందుకు సుమారు వెయ్యికిపైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇవన్నీ సెంట్రల్ పోలీసు కంట్రోల్ రూమ్కు అనుసంధానమై ఉంటాయి. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం సుమారు వెయ్యి మంది ట్రాఫిక్ పోలీసులను నియమించనున్నారు. రహదారుల మళ్లింపు, రూట్ మ్యాప్ లు, బారికేడ్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్ నిర్వహణ వంటి వాటి కోసం ట్రాఫిక్ మార్షల్స్ నియమించుకోనున్నారు. ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం, ఇబ్బందులు జరగకుండా ఆయా మార్గాలను పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉంటుంది. సాధారణ ప్రజలు, వాహనదారులకు రెండు రోజుల పాటు ఆయా మార్గాలలో రహదారుల మళ్లింపులు ఉంటాయి. మహిళా పారిశ్రామికవేత్తలు, వక్తల, పెట్టుబడిదారుల భద్రత, రక్షణ కోసం ఉమెన్స్ వింగ్, షీ టీమ్స్ ప్రత్యేకంగా వింగ్ నీ ఏర్పాటు చేశారు.

## సర్పంచ్ బ్యాలెట్ లోనూ నోటా గుర్తు : ఎన్నికల సంఘం ఆదేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఫ్రీ సింబల్స్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల గుర్తులను విడుదల చేసింది. బ్యాలెట్ చివరి గుర్తు తర్వాత నోటా గుర్తు ఉండాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్లకు ఈసీ నోటిఫికేషన్ పంపింది. కాగా, ఇప్పటికే మొదటి విడత నామినేషన్ ఘట్టం మొదలైంది. మొదటి విడత జరిగే గ్రామ పంచాయతీల్లో వార్డు, సర్పంచ్ ఎన్నికల కోసం అధికారులు నోటిఫికేషన్‌ను జారీ చేశారు. అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తున్నారు. గ్రామాల్లో ప్రధాన పార్టీల నేతలతో పాటు స్వతంత్రులు కూడా పోటీకి సిద్ధమవుతున్నారు. గ్రామ స్థాయిలోనే తమ అనుచరులతో మంతనాలు జరుపుతూ నామినేషన్లు వేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. చివరి రెండు రోజుల్లోనే పూర్తిస్థాయిలో నామినేషన్లు దాఖలు చేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు.

# పూలే సంస్కరణలే అందరికీ ఆదర్శం

- సమస్యలన్నిటికీ పరిష్కారం విద్యనే ● బీసీల 42% రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- రిజర్వేషన్లను అడ్డుకుంటున్న పార్టీలను నిలదీయాలి ● జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భం నివాళులు అర్పించిన మంత్రి పొన్నం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః జ్యోతిబాపులే భౌతికంగా దూరమై 135 సంవత్సరాలు అవుతున్నా.. ఇంకా చరిత్రలో ప్రజల మధ్యలో ఉన్నారంటే ఆయన చూపిన సంస్కరణలు, ఆయన మార్గమే అందరికీ ఆదర్శం అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే సమస్యలన్నిటికీ పరిష్కారం విద్యనే బలహీన వర్గాల బిడ్డలు , ముఖ్యంగా స్త్రీలు చదువుకోవాలని నినాదం ఇచ్చిన వ్యక్తి. బలహీన వర్గాలు సమాజంలో అందరితో సమానంగా నిలబడాలన్న దానికి విద్య ముఖ్యం అన్నారు. శుక్రవారం మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా అంబర్ పేట్ అలీ కేఫ్ చౌరస్తా వద్ద జ్యోతిబాపులే విగ్రహానికి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్
పూలే వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన మంత్రి మీడియాతో మాట్లాడారు. పూలే 135 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పిస్తున్న. ఈ మధ్య కుల సర్వే లో నివేదిక పరిశీలిస్తే ఉన్నత స్థానాల్లో ఉన్న కుటుంబాలు పరిశీలిస్తే డబ్బున్న ,భూమి ఉన్న అవేమీ కాదు విద్యా ఉన్న కుటుంబాలే ఉన్నత స్థాయిలో ఉన్నాయి

తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం విద్యా, ఉపాధి, రాజకీయ లలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. మన ప్రాథమిక హక్కు ఆర్టికల్ 14 లో కూడా బలహీన వర్గాలకు అన్యాయం చేయమని ఎక్కడ చెప్పలేదు..ఎక్కడ పరిమితి విధించలేదు. దేశంలో ఎక్కడో వేరే రాష్ట్రంలో ఇందిరా సహాని కేసు ,సుప్రీంకోర్టులో కృష్ణ మూర్తి కేసు ను తీసుకొని 50 శాతం రిజర్వేషన్లు దాటవద్దని చెప్తున్నాయి. మా పోరాటం వాటిపైనే.. అప్పుడే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు తీసుకోవడం లో ఏమైనా లోపాలు ఉంటే చెప్పండి. బీసీ సంఘాల నాయకులను కోరుతున్న మీ పోరాటం ఉద్యమాలు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు అడ్డంపడుతున్న పార్టీలను నిలదీయాలి. మేము బలహీన వర్గాల న్యాకులం మా పార్టీలో మా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని నిలదీయడానికి హనుమంతరావు ఉన్నారు. దేశం లో ఐఐటి లాంటి కేంద్ర సంస్థల్లో కూడా27 శాతం రిజర్వేషన్లు రావడానికి దేశ వ్యాప్తంగా బలహీన వర్గాల ఎంపీలను కూడగట్టుకొని సాధించిన వ్యక్తి హనుమంతరావు. బీసీ లకు అన్యాయం చేస్తే ఊరుకోడు.. మేము ఎవరి హక్కులను గుంజుకోవడం లేదు..బలహీన వర్గాలకు అన్యాయం చేస్తే ఊరుకోం. 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడిన ఉన్న ప్రభుత్వం మాది. రాష్ట్రంలో ఉన్న ప్రతి బలహీన వర్గాల బిడ్డ అందరూ కలిసి కళలకు అతీతంగా కష్టపడితేనే ముఖ్యమంత్రి ఆశిస్తున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధ్యం అవుతుంది.. అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# మా అధికారాలను హరించే విధంగా విత్తన బిల్లు ఉంది

- సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉండాలి ● నకిలీ విత్తనాలపై నియంత్రణ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉండాలి
- విత్తన ముసాయిదా బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాలు సవరణలు పరిగణలోకి తీసుకోవాలి ● పంట నష్ట పరిహారం విషయంలో విత్తన ముసాయిదా బిల్లులో స్పష్టత లేదు ● కేంద్ర ముసాయిదా విత్తన బిల్లు 2025పై మంత్రి తుమ్మల




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విమర్శించారు. కేంద్ర ముసాయిదా విత్తన బిల్లు 2025 పై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ ముసాయిదా రైతులకు మేలు చేసేలా కాకుండా, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను హరించే విధంగా రూపుదిద్దుకుందని మంత్రి అభిప్రాయపడ్డారు. వ్యవసాయం పూర్తి బాధ్యత రాష్ట్రాలదైనా, ఈ బిల్లులో కీలక అధికారాలు కేంద్రానికి కట్టబెట్టడం ఆందోళన కరమైన విషయం అని మంత్రి అన్నారు.ఈ ముసాయిదా చట్టంలో విత్తనాల రిజిస్ట్రేషన్ నుంచి లైసెన్సింగ్ వరకు, మార్కెట్ నియంత్రణ నుంచి నాణ్యత పర్యవేక్షణ వరకు అన్నిటినీ కేంద్రం చేతుల్లోకి తీసుకోవాలనే ధోరణి కనిపిస్తోందని, ఇది రాజ్యాంగ భావనకు వ్యతిరేకం మాత్రమే కాక, రైతుల ప్రయోజనాలను కూడా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. విత్తన సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాల వద్దే ఉండాలని, ఎందుకంటే విత్తనాల నాణ్యతపై ప్రత్యక్ష పర్యవేక్షణ చేసే సామర్థ్యం రాష్ట్ర యంత్రాంగానికే ఉండాలన్నారు. కేంద్రం ఇచ్చే లైసెన్స్ గనుక తీసుకుంటే అది ఏ రాష్ట్రంలో అయినా వ్యాపారం చేయడానికి ఈ చట్టం అవకాశం కల్పిస్తుంది. లైసెన్స్ రద్దు చేయాలన్నా మళ్ళీ కేంద్రానికి సిపార్సు చేయాల్సిందే తప్ప రాష్ట్ర పరిధిలో ఇలాంటి అంశాలలో చర్య తీసుకోవడానికి అవకాశం లేదు. మార్కెట్ లో ఏ కంపెనీ ఎంత ధరకు అమ్ముతుందో దాని మీద నియంత్రణ లేదు. ఎంత ధరకు అమ్మాలనే నిర్దేశించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. కేవలము అత్యవసర పరిస్థితి లో మాత్రమే ధర నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఉందని మంత్రి అన్నారు.నాణ్యమైన విత్తనం రైతుకు అందుబాటులో తేవటం ఎంత కీలకమో, నాణ్యత లోపం ఉన్నప్పుడు నకిలీ విత్తనాల వల్ల నష్టం జరిగినప్పుడు రైతులకు సకాలంలో నష్ట పరిహారం అందించే ఏర్పాటు ఉండడం కూడా అంతే కీలకమని మంత్రిగారు అభిప్రాయపడ్డారు. ఇప్పుడున్న 1966 విత్తన చట్టంలో కానీ ,ఈ ముసాయిదా బిల్లులో కానీ నష్ట పరిహారానికి సంబంధించిన నియమం చట్టంలో లేదని, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఈ సమస్య చాలా ఎక్కువగా ఉందన్నారు. భారతదేశంలో పండిస్తున్న విత్తనాలలో 40% పైగా విత్తనాల ఉత్పత్తి తెలంగాణ రాష్ట్రం నుండి జరుగుతున్నది. తెలంగాణలో రైతులు కంపెనీల కోసం విత్తనాలని పండించి ఇచ్చేటప్పుడు వారికి నష్టం జరిగితే నష్ట పరిహారం ఇచ్చే ఏర్పాటు ఉండాలని తుమ్మల డిమాండ్ చేశారు.

సాంప్రదాయ విత్తనాల రక్షణ కోసం తెలంగాణలో రైతుల కోసం పనిచేసే కొన్ని సంస్థలు సీడ్ బ్యాంకులు పెడుతున్నామని, పాతకాలం నాటి విత్తనాలు, మూల విత్తనాలు దాచిపెట్టడం లేదా పాత విత్తనాలను రైతుకు అందుబాటులో ఉంచే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ విత్తనాలన్నింటిని కూడా ఈ చట్టం నుంచి మినహాయింపు చేశారే తప్ప వీటి కోసం ఒక ప్రత్యేకమైన ప్రోత్సాహకాలు తేలేదని వాపోయారు.ఇక ఇతర దేశాల్లో పండించిన విత్తనాలు కూడా అక్కడ సర్టిఫికేషన్ ఏజెన్సీలు గనుక విత్తనాలను సర్టిఫై చేస్తే మన దేశంలో వాటిని తీసుకొచ్చి అమ్ముకొనే వెసులు బాటు చట్టం కల్పిస్తుందని, దీనివల్ల విదేశీ కంపెనీలకు మేలు జరుగుతుంది కానీ రైతాంగానికి నష్టం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. విదేశాలలో ఉత్పత్తయిన విత్తనాలకు మన దేశంలో ట్రయల్స్ జరిగిన తర్వాత, మన దేశంలో ఉన్న సర్టిఫికేషన్ ఏజెన్సీ సర్టిఫికేట్ చేస్తేనే మన దగ్గర అమ్మే విధంగా ఉండాలి. లేదంటే నకిలీ విత్తనాలు దేశంలోకి వచ్చే అవకాశం పెరుగుతుందన్నారు. అందుకు తగ్గట్టుగా ఈ ముసాయిదాల మార్పు చేయాలని కోరారు.

విత్తనాల నాణ్యత, నియంత్రణ కోసం ఈ చట్టం ఉద్దేశ్యం మంచిదే అయినప్పటికి, రైతుల రక్షణ, రాష్ట్రాల హక్కులు, నష్టపరిహారం విధానం, విత్తన రైతుల సమస్యలు వంటి కీలక అంశాల్లో అవసరమైన మార్పులు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. అలాగే రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణలోనిక తీసుకొని, అందుకనుగుణంగా బిల్లులో మార్పులు చేయాలని కోరారు. కేంద్రం ఈ అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని, దేశంలోని ప్రతి రైతుకు మేలు చేసేలా బిల్లు సిద్ధం చేస్తుందని ఆశిస్తున్నట్టు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఈ సమావేశంలో ప్రొ. కొదండరామ్, తెలంగాణ రాష్ట్ర విత్తనభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఉమ్మడి రాష్ట్ర మాజీ వ్యవసాయశాఖ మంత్రి వడ్డె శోభనాద్రీశ్వరరావు, వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్రమోహన్, వైస్ ఛాన్సలర్ లు జానయ్య, రాజిరెడ్డి, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, రైతు సంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, విత్తనరంగ నిపుణులు మరియు అధికారులు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## 30న పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

- మక్తల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు
- మంత్రి శ్రీహరికి ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ ధర్మకర్తలు
- 150 ఏళ్ల పైగా చరిత్ర కలిగిన కోనేరును పున:ప్రారంభించాలని వినతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మంత్రి వాకిటి శ్రీహరి నియోజకవర్గమైన మక్తల్‌లో ఈ నెల 30న పడమటి ఆంజేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఆరంభం కానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు చేస్తుండగా, ఇటు ఆలయ ధర్మకర్తలు శుక్రవారం నాడు మంత్రి శ్రీహరిని కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొని మరింత శోభ తీసుకురావాలని వారు కోరారు. అంతే కాకుండా బ్రహ్మోత్సవాల సందర్భంగా 150 ఏళ్ల పైగా చరిత్ర కలిగిన కోనేరు ను మంత్రి శ్రీహరి చేతుల మీదుగా పునప్రారంభం కానుంది. వివరాల్లోకి వెళితే.. నారాయణపేట జిల్లా నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి పుష్కరిణి (కోనేరు) పునరుద్ధరణ పనులు కొన్ని రోజులుగా ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గత నెల రోజులుగా కొనసాగుతున్న కోనేరు పునరుద్ధరణ పనులు దాదాపుగా చివరి దశకు చేరుకున్నాయి. అపమృత్యు దోష పరిహారకుడిగా కోరిన కోరికలు తీర్చే స్వామిగా భక్తులచే పూజలందుకుంటున్న శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారిని స్వయంగా జాంబవంతుల వారి ప్రతిష్టించారని ప్రతీతి. పశ్చిమముఖంగా ఆంజనేయ స్వామి దేవాలయాలు భారతదేశం మొత్తంలో రెండే ఉన్నట్లు అందులో దక్షిణ భారతంలో ఉన్న ఆలయం మక్తల్ పట్టణం లోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంగా ప్రసిద్ధి చెందింది .గత కొన్ని దశాబ్దాలుగా కోనేరు మరుగునపడగా తాజాగా దీనికి పునర్వైభవం తెస్తున్నారు.ముఖ్యంగా శ్రీ పడమటి ఆంజనేయ స్వామి తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తున్న స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో కోనేరు పునరుద్ధరణ పనులను శ్రీకారం చుట్టారు. ఈ బ్రహ్మోత్సవాలనాటికి కోనేరును పూర్తిస్థాయిలో పునరుద్ధరించి భక్తులకు స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకునేందుకు అందుబాటులోకి తేనున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారు

- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీసీ మేధావులు తిరగబడాలి ● 34 శాతం బీసీ రిజర్వేషన్లను 17 శాతానికి తగ్గించారు
- బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించింది బీజేపీనే ● రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలు, స్ఫూర్తిదాయక ఆలోచనలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ మీడియాతోమాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త ప్రతినబూని ముందుకు సాగాలన్నారు. తెలంగాణలో బీసీల పట్ల ఎన్నో దశాబ్దాలుగా అన్యాయాలు, అక్రమాలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, తెలంగాణ వచ్చిన తర్వాత కూడా బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది. వారికి న్యాయం జరిగేలా ఏ ముఖ్యమంత్రి కూడా కృషి చేయకపోవడం బాధాకరం ఆయన ఉన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పట్ల మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అలవికాని హామీలు, 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను మోసగించారు. బీసీలు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల ప్రకారం సంఘటితమవుతున్నారనే విషయం గ్రహించిన కాంగ్రెస్ పార్టీ, గత ఎన్నికల్లో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు గుప్పించి, అధికారం చేపట్టిన తర్వాత మోసం చేసిందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని, ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో 42% కాంట్రాక్టులు బీసీలకు ఇస్తామని, బీసీ సబ్–ప్లాన్‌ను చట్టబద్ధం చేస్తామని ప్రకటించారు. జనాభాకు అనుగుణంగా 136 కులాల్లో అత్యంత వెనుకబడిన కులాలకు ప్రాధాన్యత ఇస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని రేవంత్ రెడ్డి మాటలు చెప్పారు. కానీ చివరికి ఇవన్నీ మోసంగానే మిగిలిపోయాయన్నారు."తెలంగాణ రోల్ మోడల్" అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం –అశాస్త్రీయ సర్వేలు, తూతూ మంత్ర విధానాలు, కోరలు లేని డెడికేషన్ కమిషన్, ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో చేసిన అసంబద్ధ సర్వేలు%ూ% ఇవన్నీ చివరికి బీసీలను మోసం చేసే కుట్రగానే మారాయన్నారు.. కులగణన, సర్వేలు, కోటా నివేదికలు, అసెంబ్లీలో బిల్లులు, ఆర్డినెన్సులు, జీవోలు%ూ% ఇలా వెనుకబడిన వర్గాలను మభ్యపెట్టి, చివరికి బీసీలకు వెన్నుపోటు పొడిచారు. అశాస్త్రీయ డేటాతో కోర్టుల్లో కూడా అభాసుపాలయ్యారు. కోర్టు కేసులకు లక్షల రూపాయలు అడ్వకేట్లకు వెచ్చించారు.మహారాష్ట్రలో ఎన్నికల సమయంలో బీసీ ఓట్ల కోసం తెలంగాణలో అశాస్త్రీయంగా బీసీ రిజర్వేషన్ల పేరిట హడావుడిగా సర్వేలు జరిపారు. ఆ తర్వాత మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిన తీరుకు ప్రజలు చెంపపెట్టు తీర్పు ఇచ్చారు. అక్కడ కూడా కాంగ్రెస్ అభాసుపాలైంది. నెహ్రూ కుటుంబం నుండి రాహుల్ గాంధీ వరకుకాంగ్రెస్ పార్టీ బీసీలను అడుగడుగునా మోసం చేస్తూనే ఉంది. కాకా కలేల్కర్ కమిషన్, మండల్ కమిషన్ నివేదికలను పట్టించుకోకుండా అడ్డుకున్నది కాంగ్రెస్‌నే అని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించిన ఏకైక పార్టీ బీజేపీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, బి జయశ్రీ, ఈ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ తివారి, వేముల అశోక్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీల కళ్లలో మట్టి కొట్టింది

- రెండేళ్లుగా డ్రామాలు ఆడి మొండిచేయి చూపించింది
- బీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారు ● హుజురాబాద్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మా వాళ్లందరినీ గెలిపించుకుంటాం ● నేనే స్వయంగా ప్రజల దగ్గరికి వెళ్ళి ఓటు అడుగుతా ● ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కమలాపూర్ మండల కేంద్రంలో తన నివాసంలో గ్రామపంచాయితీలకు పోటీ చేసే అభ్యర్థులు, నాయకులతో సమావేశం అయిన ఎంపీ ఈటల రాజేందర్. మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి రకరకాల డ్రామాలాడి మొండి చేయి చూపించారు. ఎన్నికలు వస్తాయని తెలిసినా సరైనా ఏర్పాట్లు లేవు. సర్వర్లు పని చేయడం లేదని కావలసిన సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. కొన్ని జిల్లాల్లో 17% మరికొన్ని జిల్లాల్లో 21% మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు దక్కాయి.

రెండు సంవత్సరాల నిరీక్షణ తరువాత బీసీల కళ్లలో మట్టికొట్టారు. బీసీ వర్గాలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధమవుతున్నారు. గ్రామాల్లో గతంలో పనిచేసిన సర్పంచులకు ఇప్పటివరకు బిల్లులు ఇవ్వలేదు. అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వచ్చిన డబ్బులు కూడా ఖర్చు చేయకుండా చేశారు. మళ్ళీ పోటీ చేయాలంటే భయపడుతున్నారు. నామినేషన్ చివరి రోజు కానీ చాలా ఊర్లలో బతిలాడి నామినేషన్ వేయించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు గుణపాఠం తెచ్చుకొని స్థానిక సంస్థలను బ్రతికించాలి. హుజురాబాద్ లో 107 గ్రామపంచాయితీలున్నాయి. మొదటి విడతలో కమలాపూర్ మండలంలో ఎన్నికలు జరుతున్నాయన్నారు. 25 ఏళ్లుగా ఈ నియోజకవర్గంలో అన్ని ఎన్నికల్లో అన్ని పదవులు మేమే గెలుచుకుంటూ వస్తున్నాం అని అన్నారు. వార్డు మెంబర్లు, సర్పంచ్, ఎంపీటీసీ గెలవకుండా ఎమ్మెల్యే గెలవడం అంత సులభం కాదు. గ్రామాలలో నేరుగా సంబంధం వారికే ఉంటుందన్నారు.

ఇవి అతి కీలకమైన ఎన్నికలు. 25 ఏళ్లుగా ప్రజలతో సంబంధం ఉన్న వానిగా పోటీ చేసేవారికి అండగా ఉండి గెలిపిస్తానని మాట ఇచ్చాను. ప్రజల ఆశీర్వాదంతో ఈసారి కూడా గెలిపించే ప్రయత్నం చేస్తామన్నారు. నామినేషన్ల విత్ డ్రా పూర్తి అయ్యాక గ్రామాలలో ప్రజలకు అప్పీలు చేసుకుని మా వారిని గెలిపించండి.. మీ ఆశీర్వాదంతో మళ్లీ మీకు సేవ చేసే అవకాశం కల్పించాలని నేనే స్వయంగా కోరతానన్నారు. ఇన్నాళ్లు నా గెలుపులో కీలక పాత్ర పోషించిన వారిని గెలిపించుకోవడం నా బాధ్యత అని అన్నారు. హుజురాబాద్ ప్రజానీకానికి నేను వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను నోట్లో నాలుకలా ఉండి, మీ మధ్యలో ఉండి, మీకు సేవ చేసే అభ్యర్థులను గెలిపించండి. మీరు మెచ్చిన, నచ్చిన అభ్యర్థులను మాత్రమే సాధ్యమైనంత మేరకు ఎంపిక చేస్తామని విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు రెండే నన్నారు. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేవు, కేంద్రం నిధులు మాత్రమే వస్తున్నాయి. చౌరస్తాలో బల్బులు వెలగాలన్నా, సిమెంట్ రోడ్లు వేయాలన్నా, మోరీలు కట్టాలన్నా, అంగన్వాడీ బిల్డింగ్ కట్టాలన్నా, గ్రామపంచాయితీ సిబ్బంది జీతాలు రావాలన్నా కేంద్రం నిధులు మాత్రమే దిక్కు. బీజేపీకి ఓటు వేస్తే ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకొని వస్తాం అని అన్నారు.





"నువ్వు ఉదయం లేచినప్పుడు, సజీవంగా ఉండటం ఎంత గొప్ప భాగ్యమో ఆలోచించు."
- మార్కస్ ఆరేలియస్



"నువ్వు ఎక్కడికి వెళ్ళినా, నీ హృదయంతో వెళ్ళు."
- కన్ఫ్యూషియస్



"ప్రతి కళాకారుడు మొదట ఒక ఔత్సాహికుడు."
- రాల్ఫ్ వాల్డో ఎమర్సన్



# స్థానిక ఎన్నికలకు సై

● నామినేషన్ల నాటి నుండే మారుతున్న ప్రధాన పార్టీల వ్యూహాలు

● ఇప్పుడు గెలిస్తే ... వచ్చే అసెంబ్లీ ఎన్నికలు సులభం అంటున్న వైనం ● సర్పంచే కాదు.. వార్డు మెంబర్ల గెలుపునకు యత్నం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఆవిర్భావం తర్వాత కాంగ్రెస్ పార్టీ తొలి సారిగా అధికారం లోకి వచ్చింది. మరో సారి గెలవాలంటే గ్రామాల్లో పట్టు సాధించక తప్పదని గ్రహించిన అధికార పార్టీ ఇప్పటి నుండే వ్యూహ రచనకు పదును పెడుతోంది. మొన్నటి అసెంబ్లీ ఉప ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అదే వూపుతో స్థానిక సంస్థలకు సై అంటూ ఆట మొదలు పెట్టింది. ఇప్పుడు గెలిస్తే ... వచ్చే అసెంబ్లీ ఎన్నికలు సులభం అంటున్న వైనం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది. కాగా, ఈ కుర్చీల ఆటలో గెలుపు ఎవరిని వరిస్తోందో అని అంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. మరి ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారనే దానిపై అంతా ఆధారపడి ఉంది. పంచాయతీ ఎన్నికలు అనగానే ప్రధాన పోటీ సర్పంచి కుర్చీ కోసమే. ఆ కుర్చీని గెలుపొందాలని ఆశావహులు అంతా అనుకుంటారు. కానీ మిగిలిన వార్డు మెంబర్ల స్థానాలను కూడా గెలిస్తేనే ఆ గ్రామంలో పట్టు సాధించవచ్చు. కేవలం సర్పంచి పదవిని గెలుచుకోవటంపైనే దృష్టి పెడితే రాజకీయంగా మరో ప్రతికూలతను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందనేది పార్టీల ఆలోచన. గ్రామంలో ఏ పని చేయాలన్నా పంచాయతీ తీర్మానమే ప్రధానం కానుంది. మెజారిటీ వార్డు సభ్యులు ఆ నిర్ణయాన్ని సమ్మతించాలి.

ఓటర్ల ప్రసన్నం ముఖ్యం : ఈ క్రమంలో సర్పంచి అనే వ్యక్తి తనకు అనుకూలంగా ఉంటే వ్యక్తులనే వార్డుల నుంచి గెలిపించుకోవాలి. ప్రతి ఒక్క ఓటరు సర్పంచికి ఒక ఓటు, వార్డు మెంబర్కు మరో ఓటు వేస్తారు. ఒకే పార్టీ మద్దతుతో బరిలో ఉన్న వారికే రెండు ఓట్లను వేస్తారనే గ్యారంటీ లేదు ఇక్కడ. ఎందుకంటే చేరో ఓటు వేద్దామని అనుకుంటారు. దీనిని దృష్టిలో పెట్టుకొనే గ్రామంపై పూర్తిస్థాయి పట్టుకోసం రెండు పదవులను గెలుపొందేలా ప్రధాన పార్టీలు వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి.

తొలి విడతపైనే: డిసెంబరు 11వ తేదీన తొలి విడతతో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రారంభం కానున్నాయి. అదే రోజునే తొలి విడత ఫలితాలు వెలువడనున్నాయి. వీటి ప్రభావం రెండు, మూడో విడతలపై పడే అవకాశం ఉంది. ఎందుకంటే మొదటి విడతలో ఎక్కువ మెజార్టీ వచ్చిన వారిపైనే రెండో, మూడో విడత ఓటర్లకు ఆకర్షణ ఉంటుంది. అందుకే మొదటి విడతలో సత్తా చాటాలనే వ్యూహాలతో నాయకులు ఉన్నారు. ఇందుకు కాంగ్రెస్లో ప్రజాప్రతినిధులు, డీసీసీ అధ్యక్షులు మేజర్ పంచాయతీల అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. గురువారం ఆశావహుల పేర్లపై ఆయా మండలాల నాయకులతో చర్చించారు. బీఆర్ఎస్ నేతలు కూడా దీక్షా దివస్ సన్నాహక సమావేశాల సందర్భంలోనే ఈ అంశాన్ని కూడా చర్చిస్తున్నారు. బరిలో నిలిపే అభ్యర్థుల కోసం ప్రధాన పార్టీలు ఇప్పటికే కసరత్తును ప్రారంభించేశాయి. రిజర్వేషన్ల ఆధారంగా గెలుపు అవకాశాలు ఉన్న వారి పేర్లను సూచించాలని ఆయా పార్టీ నేతలు మండల, గ్రామస్థాయి ముఖ్య నాయకులకు పలు సూచనలు చేస్తున్నారు. సర్పంచి, వార్డు సభ్యుడి స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఎంపిక చేసే పనిలో నిమగ్నం అయ్యారు. పోటీకి ఎక్కువ మంది ఆసక్తి చూపే చోట మూడేసి పేర్లు సూచిస్తే కాంగ్రెస్లో ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్లో నియోజకవర్గ ఇన్చార్జిలు వారిలో నుంచి ఒకరిని ఎంపిక చేయనున్నాయని తెలుస్తోంది. బీజేపీ సైతం బలంగా ఉన్న గ్రామాల నుంచి పోటీకి నిలిపే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తోంది. వామపక్షాలు సైతం తమకు పట్టున్న గ్రామాల్లో పోటీకి నిలిపేందుకు సిద్ధం అవుతున్నాయి.

## ఈవీఎం తనిఖీ కోసం ఏఒక్క దరఖాస్తు రాలేదు

● జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై సీఈఓ సీ. సుదర్శన్ రెడ్డి

● ఈవీఎం మిషన్లను ప్రజలు నమ్ముతున్నారని వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంను ప్రజలు నమ్ముతున్నారని ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. మొన్నటి జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల్లో వినియోగించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) కాలిపోయిన మెమరీ / మైక్రో కంట్రోలర్ను తనిఖీ చేసి ధృవీకరించాలంటూ అర్హులైన అభ్యర్థుల నుంచి ఏ ఒక్క వ్రాతపూర్వక దరఖాస్తు కూడా అందలేదని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సీ. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం, అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి తరువాత రెండో లేదా మూడో స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు కోరినపక్షంలో, మొత్తం ఈవీఎంలలో 5 శాతం వరకు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ మరియు వివిపాట్లను తయారీ సంస్థల ఇంజినీర్ల బృందం ద్వారా తనిఖీ చేసి ధృవీకరించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఇందుకోసం ఫలితాల తేదీ నుంచి ఏడు రోజులలోపు వ్రాతపూర్వకంగా దరఖాస్తు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఫలితాలు ప్రకటించిన 14.11.2025 నుంచి 21.11.2025 వరకు ఉన్న నిర్ణీత గడువు సమయంలో జిల్లా ఎన్నికల అధికారి / రిటర్నింగ్ అధికారికి ఎలాంటి దరఖాస్తులు రాకపోవడం స్పష్టమైందన్నారు. ఎన్నికల నిర్వహణ మొత్తం భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, విధి నియమాలు మరియు భద్రతా ప్రమాణాల ప్రకారమే పూర్తిస్థాయిలో పారదర్శకంగా సాగిందని, ఈ వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడేలా అన్ని చర్యలు తీసుకున్నామని సీఈఓ పేర్కొన్నారు.

# ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యం

● అందుకోసమే ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు ● మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమంకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం

● నగరంలో ఇందిరమ్మ క్యాంటీన్ల ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: గ్రేటర్ హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమంకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం లిజిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ , డిప్యూటి మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసిలి బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్, కవాడి గూడ లలోఇందిరమ్మ క్యాంటీన్ల ను జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ప్రారంభం అనంతరం మంత్రి, మేయర్, ఎంపీ, ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్, జీహెచ్ఎంసీ అధికారులు లబ్ధిదారులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శనం మేరకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ సారథ్యంలో జీహెచ్ఎంసీ సౌజన్యంతో ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యంగా ఉక్కు మహిళ ఇందిరమ్మ పేరుతో ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా రూ.5 కే ఉదయం నాణ్యమైన అల్పాహారం,రూ.5 కే మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ క్యాంటీన్ లతో హైదరాబాద్ లో ఉపాధి కోసం, పనుల కోసం వచ్చే ప్రజలు, పేదలు,కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారికి ప్రయోజనం కలుగుతుందని మంత్రి చెప్పారు. ఇంకా నగరంలో ఎక్కడెక్కడ ఇందిరమ్మ క్యాంటీన్లు అవసరముంటాయో ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. త్వరలో పూర్తి స్థాయిలో హైదరాబాద్ లో ఏర్పాటు చేస్తామన్నారు. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరిన చోట కూడా ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి లు మాట్లాడుతూ పేదలకు, అల్పాదాయ వర్గాలకు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఎంతో ప్రయోజనకారంగా ఉంటాయన్నారు. ఇప్పటికే ప్రారంభించిన ఇందిరమ్మ క్యాంటీన్ లకు ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తుందని చెప్పారు. ఆర్థికంగా భారమైన పేదల ఆకలిబాధలు దూరం చేసేందుకు జీహెచ్ఎంసీ ఇందిరమ్మ క్యాంటీన్ లు నిర్వహణకు జీహెచ్ఎంసీ ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ లతో ప్రతి లబ్ధిదారునికి నెలకు సగటున సుమారు రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుంది. హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ వీటి నిర్వహణ బాధ్యతలు చూస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనం తో హైదరాబాద్ లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు, మహా నగరం కు ఉపాధి కోసం , ఇతరత్ర పనుల కోసం వచ్చే ప్రజలకు ప్రయోజనం కలగనుంది. కార్యక్రమంలో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, స్థానిక కార్పొరేటర్ లు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు

● యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం ● రాష్ట్ర సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ఎంపీ బలరాం నాయక్తో కలిసి మేడారం అభివృద్ధి పనుల పరిశీలన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం ఆదివాసీ గిరిజన జాతరకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వరంగల్ ఇన్ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులను చేపట్టామని వీటిని నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేస్తామని ప్రకటించారు. మేడారం జాతర నేపథ్యంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క), దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీతక్క, ఎంపీ బలరాం నాయక్ తదితరులతో కలిసి వివిధ నిర్మాణ పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి సూచనలకు అనుగుణంగా ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు.



రోడ్ల నిర్మాణ పనులు, డివైడర్లు, ప్లాంటేషన్ తదితర పనులు పూర్తి కావడానికి 24 గంటలు నిరంతరం పనిచేయాలన్నారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3వేల నుంచి 10వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. ప్రయాణంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా మేడారానికి వచ్చే ప్రధాన రహదారిలో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కోట్లాది మంది భక్తివిశ్వాసాలతో ముడిపడిఉన్న ఈ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తిచేస్తామన్నారు. కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం, బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రధానంగా గుడి ప్రాంగణంలో చేస్తున్న అభివృద్ధి పనులను,జంపన్న వాగు, స్థూపం నుండి బస్టాండ్ వరకు జరిగే రోడ్ల విస్తరణను పరిశీలించారు. జంపన్న వాగు అభివృద్ధి , సుందరీకరణ ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ను కలిసిన జర్మనీ ప్రతినిధులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జర్మనీ దేశ అధికార సోషల్ డెమొక్రటిక్ పార్టీ ప్రతినిధుల బృందం శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన జర్మనీ సెక్రటరీ జనరల్ సబీనా ఫెందరీచ్, ఆసియా-పసిఫిక్ హెడ్ మైక్రో గుంథర్, ఇండియా డైరెక్టర్ క్రిస్టోప్ పి మోర్ లు మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, లేజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి. నరసింహా చార్యులు, అధికారులు ఈ మర్యాదపూర్వక సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం 2014 లో నూతనంగా ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ, శాసనమండలి ఉన్నాయి. శాసనసభలో 119 మంది సభ్యులు, శాసనమండలి లో 40 మంది సభ్యులు ఉన్నారు. శాసనసభ సభ్యులను ఎన్నికల ద్వారా ప్రజలు నేరుగా ఎన్నుకుంటారు. తెలంగాణ శాసనసభలో చర్చలు అర్థవంతంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందున్నది. రాష్ట్రంలో పెట్టుబడులకు మంచి అవకాశం ఉండడంతో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. ఈసందర్భంగా జర్మనీ బృంద సభ్యులకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ ఘనంగా సత్కరించారు.

## పంచాయతీ ఎన్నికలపై స్టే ఇవ్వలేం

### తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసిన హైకోర్టు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.

# బీసీలను అణచివేయాలని చూస్తే సహించం

● బీసీ వ్యతిరేక పార్టీలకు గుణపాఠం తప్పదు ● రాష్ట్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి.. చేస్తున్నది మరొకటి

● ఇతర పార్టీలపై బురద జల్లడం కాదు.. ఇచ్చిన హామీని అమలు చేయాలి ● జీవో నెంబర్ 46తో బీసీలను అణిచివేస్తున్న సర్కార్

● 42% రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి ● గన్పార్క్ వద్ద నిరసన చేపట్టిన బీసీ సంఘాలు

● మద్దతు తెలిపిన ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ స్పీకర్ మధు సూధనాచారి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి. రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధిని అడ్డుకుంటుదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ అసెంబ్లీ ఎదుట గన్పార్క్ వద్ద బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ బీసీ జేఏసీ ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ స్పీకర్ మధుసూధనాచారి, తెలంగాణ బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ గుజ్జ సత్యం, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేశ్, జిల్లపల్లి అంజి, మోడీ రాందేవ్, విద్యార్థి సంఘం నాయకులు పగిళ్ల సతీష్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య, సి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థ రిజర్వేషన్లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఊరువాడ ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం చేశారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని - కామారెడ్డి డిక్లరేషన్ చేశారు. పంచాయతీ రాజ్ సంస్థలలో బీసీలకు 42 శాత రిజర్వేషన్లు కల్పిస్తామని, కోట్ల కరపత్రాల ఎన్నికల మేనిఫెస్టో లో ముద్రించారు. ఇంటింటికి ప్రచారం చేశారు. ఎన్నికల ముందు ప్రతి ఎన్నికల సభలో వాగ్దానం చేశారు. ఎన్నికల తర్వాత ప్రతి సభలో వాగ్దానం పునరుద్ఘటన చేశారు. ఎన్నికల తర్వాత అసెంబ్లీలో చట్టం చేశారు. మంత్రివర్గంలో రెండు సార్లు తీర్మానం చేశారు. జనాభా లెక్కలు తీశారు. ఆఖరకు 42 శాతం కల్పిస్తూ రాజ్యాంగ బద్దంగా జీవో నెంబర్ 9 జారీ చేశారు. బీహార్ ఎన్నికలు ముగియగానే చడి చప్పుడు కాకుండా రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 శాతం తగ్గిస్తూ మరో జీవో నెంబర్ 46 జారీ చేశారు. అమలు చేయడంలో 17 శాతం తగ్గించి తీవ్ర అవక-తవకలు పాల్పడ్డారు. జీవో 46 కారణంగా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. పలు జిల్లాల్లో, అనేక మండలాల్లో, గ్రామాల్లో బీసీలకు ఒక్క సర్పంచ్ లేదా వార్డు సభ్యుని సీటు కూడా కేటాయించలేదని దాదాపు 1200 సర్పంచ్ పదవులు దక్కకుండా పోయాయి. లెక్కలతో సహా అధికారికంగా వివరించారు. బీసీలకు ఇంతకన్నా పెద్ద మోసం మరొకటి లేదని ఆయన విమర్శించారు. మొదటి నుంచి బి.సి రిజర్వేషన్లు కల్పించే విషయంలో కాంగ్రెస్ తీరు-తెన్నులు అనుమాదాస్పదంగా ఉన్నవి. అసెంబ్లీ తీర్మానం చేసిన తర్వాత అఖిలపక్షాన్ని ప్రధానమంత్రిని కలవడానికి తీసుకు వెళ్ళలేదు. లోక్ సభలో ఇండియా కూటమికి 236 మంది ఎంపీలు ఉన్నారు. గత పార్లమెంటు సమావేశాలు బీహార్ ఓటర్ల విషయంలో నెల రోజులు పార్లమెంట్ బహిష్కరించారు. కానీ బీసీల విషయంలో ఒక్కరోజు కూడా ప్రస్తావించలేదు. బహిష్కరించలేదు కనీసం మాట్లాడలేదు. అంతే కాదు రిజర్వేషన్ల కేసు హై కోర్ట్ లో నడుస్తుంది. తీర్పు రాకముందే ఎన్నికలకు ఎలా వెళతారు అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే ప్రైవేటు బిల్లు ఎందుకు పెట్టలేదు. ఇదేనా వాగ్దానం అమలు చేసే విధానం.

ఇదంతా చుస్తే ప్రతి దశలో కాంగ్రెస్ ప్రభుత్వానికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి లేదని తేట తెల్లు అవుతుంది.కాంగ్రెస్ అంటే మోసం అనేది ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చి, మోసం చేశారని, బీసీ వ్యతిరేకులకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు.





# ముమ్మరంగా పంచాయతీ నామినేషన్లు

● గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి ● రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా నామినేషన్ల పర్వం

● తొలిరోజు నామినేషన్ దాఖలు చేసిన 5,063 మంది అభ్యర్థులు

● మొదటి విడతలో 4,236 సర్పంచి, 37,440 వార్డు సభ్యుల పదవులకు ఎన్నికలు

గ్రామపంచాయతీ ఎన్నికల హడావుడి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైంది. ఇప్పటికే మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. తొలి విడతలో 4,236 సర్పంచి, 37,440 వార్డు సభ్యుల పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. గురువారం నుంచి మొత్తం ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి (కోడ్) అమలులో ఉంటుంది. ఈ కోడ్ అమలును పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వం గురువారం స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్గా, ప్రభుత్వ శాఖల కార్యదర్శి, జీఏడీ కార్యదర్శి, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలో మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 27న (గురువారం) నామినేషన్ల పర్వం మొదలైంది. తొలి రోజు 5,063 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో సర్పంచి పదవులకు 3,242, వార్డు పదవులకు 1,821 నామినేషన్లు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియలో ఏముందంటే? ఎన్నికల వ్యయ పరిశీలన కోసం అభ్యర్థులకు కొత్త బ్యాంకు అకౌంట్ ఉండాలి. దీనితో అభ్యర్థులంతా బ్యాంకులను ఆశ్రయిస్తున్నారు. అకౌంట్ తెరవడానికి బ్యాంకు అధికారులు పాన్ కార్డును అడుగుతున్నారు. చాలా మందికి పాన్ కార్డు లేకపోవడంతో ఖాతాలు తెరవలేకపోయారు. పోస్టాఫీసులోనూ ఖాతా లు తెరిచేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించినా, చాలా గ్రామాల్లో అవి లేవు. మరోవైపు నామినేషన్లకు ఈ నెల 29 వరకే గడువుంది.

కుల ధ్రువీకరణకు వెసులుబాటు : నామినేషన్లకు కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉండగా, కొత్తగా వాటిని పొందే అవకాశం లేదని ఎన్నికల సంఘం గుర్తించింది. దీంతో అభ్యర్థులు తమ కులంపై స్వీయ ధ్రువీకరణ సమర్పించేందుకు అనుమతించింది. ఓటర్ స్లిప్ను ఎలా డౌన్లోడ్ చేసుకోవాలి : పౌరులు తమ ఓటర్ స్లిప్లను డౌన్లోడ్ చేసుకోవడానికి టీ-పోల్ అనే మొబైల్ అప్లికేషన్ను రూపొందించింది. దానిని ప్లేస్టోర్లో అందుబాటులో ఉంచినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. అప్లికేషన్ను ఇన్స్టాల్ చేసుకోవాలని, అలాగే అందులో ఫిర్యాదులను కూడా అప్లోడ్ చేసి, వాటి పరిష్కార ప్రగతిని ట్రాక్ చేయవచ్చని వెల్లడించింది.

పంచాయతీరాజ్ డైరెక్టరేట్లో న్యాయ విభాగం : పంచాయతీ ఎన్నికలపై న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలవుతున్న నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ డైరెక్టరేట్లో న్యాయ విభాగం ఏర్పాటైంది. ఇందులో ముగ్గురు సూపరింటెండెంట్ స్థాయి అధికారులను నియమిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సంచాలకురాలు సృజన గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 'ఈ ఎన్నికలో సర్పంచుల, వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియకు పిటిషన్లతో ఎలాంటి ఆటంకం కలగకుండా వెను వెంటనే చర్యలు తీసుకునేలా ఈ విభాగం పని చేస్తుంది. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, డీపీవోలు తమ అధికార పరిధిలోని ఎన్నికల కేసులకు సంబంధించిన వివరాలను, సూచనలను 24 గంటల్లోపు అదనపు అడ్వొకేట్ జనరల్కు, ప్రభుత్వ న్యాయవాదికి నివేదించాలి. ఈ కేసులను పర్యవేక్షించడానికి జిల్లాల్లో ప్రత్యేక అధికారిని నియమించాలి' అని కలెక్టర్లకు ఆమె తెలిపారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

AU SMALL FINANCE BANK LIMITED
(A SCHEDULED COMMERCIAL BANK)
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001, రాజస్థాన్, (ఇండియా)
(CIN:L36911RJ1996PLC011381)

సెక్యూరిటైజేషన్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద డిమాండ్ నోటీస్

రుణ ఖాతా NPAగా మారినందున, "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002"లోని సెక్షన్ 13(2) కింద అధీకృత అధికారి పట్టికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు (సమిష్టిగా "రుణగ్రహీతలు" అని పిలుస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజుల్లోపు మొత్తం మొత్తాన్ని డిపాజిట్ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తుల వేలం నుండి ఆ మొత్తాన్ని తిరిగి పొందుతారు. అందువల్ల, డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోపు భవిష్యత్తు వడ్డీ మరియు ఖర్చులతో పాటు మొత్తం రుణ మొత్తాన్ని డిపాజిట్ చేయాలని రుణగ్రహీతలకు తెలియజేయబడింది, లేకుంటే ఆ చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కోసం స్వాధీనం చేసుకునే స్వేచ్ఛ ఉంది.
ఈ నోటీసు అందిన తర్వాత, 2002 చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, అమ్మకం, లీజు లేదా ఇతరత్రా సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయకుండా మీరు నిషేధించబడ్డారని మరియు నిరోధించబడ్డారని రుణగ్రహీతలు గమనించాలి.
సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) r/w రూల్ 3(5) వైపు రుణగ్రహీతల దృష్టిని ఆకర్షిస్తారు, వేలం నోటీసు ప్రచురించబడటానికి ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన తర్వాత రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తిని రీడీమ్ చేసుకోవడానికి అర్హులు అవుతారు, ఆ తర్వాత అది ఉనికిలో ఉండదు.

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత/ తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేదీ మరియు వ్యయం |
|---|---|
| (Loan Ac/ No.) 2221261245188414 & 9001231631102611, M/s. KRS గ్రూప్ ద్వారా ఇది భాగస్వాములు శ్రీ శ్రీనివాస హర్ష జమ్ము మరియు శ్రీ రవి కిరణ్ క్రొవ్విడి (రుణగ్రహీత/తనఖాదారు), శ్రీ శ్రీనివాస హర్ష జమ్ము S/o శ్రీ దుర్గా రవీంద్రనాథ్ జమ్ము (హామీదారు), శ్రీ రవి కిరణ్ క్రొవ్విడి S/o శ్రీ రామమోహన్ క్రొవ్విడి (హామీదారు), శ్రీమతి జమ్ము సుజాత W/o శ్రీ దుర్గా రవీంద్రనాథ్ జమ్ము (హామీదారు/తనఖాదారు) | 17/11/2025 Rs. 3,67,25,471 + 17,40,287 = Rs. 3,84,65,758/- 15/11/2025 నాటికి (మూడు కోట్ల ఎనభై నాలుగు లక్షల అరవై ఐదు వేల ఏడు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కపటీకరణ షెడ్యూల్
ఇన్వెంటరీ, బుక్ అప్పులు, ఇతర ప్రస్తుత ఆస్తులు & కదిలే స్థిర ఆస్తులు, ప్రస్తుత మరియు భవిష్యత్తు రెండింటిపై హైపోథికేషన్ ద్వారా మొదటి మరియు ప్రత్యేక ఛార్జ్
తనఖా పెట్టిన స్థిర ఆస్తుల షెడ్యూల్: -
1. ప్రస్తుత మరియు భవిష్యత్తు పారిశ్రామిక ఆస్తి నిర్మాణాలతో పాటు, ఆ భాగం మరియు పార్శిల్ అంతా, 4840 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న పారిశ్రామిక సైట్ ప్రకటన, సర్వే నెం. 182/Aలో, అన్నారం గ్రామ పంచాయతీ, ఆదిత్య ఎరువుల దగ్గర, అన్నారం గ్రామంలో ఉంది, ఫారోసినగర్ మండలం, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా. M/s. KRS గ్రూప్ యాజమాన్యంలో ఉంది. ఈ క్రింది విధంగా సరిహద్దులు: -
**తూర్పు: సర్వే నం. 180, పశ్చిమం: రామేశ్వరం నుండి కిషానగర్ రోడ్డు, ఉత్తరం: సర్వే నం. 182 మరియు చంద్రశేఖర్ రెడ్డి భూమి, దక్షిణం: సర్వే నం. 182లోని విక్రేత భూమి**
2. ఆ భాగం మరియు పార్శిల్ అంతా, నివాస ఆస్తి యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలతో పాటు, 287.77 చదరపు గజాల విస్తీర్ణంలో 224.77 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది, S. No. 132/5 ద్వారా కప్పబడి ఉంది, ఇది విశాఖపట్నంలోని గాజువాకలోని చినగంట్యాడ గ్రామంలో ఉంది, ఇది గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ మరియు గాజువాక జాయింట్ S.R.O. పరిమితుల పరిధిలో ఉంది, ఆంధ్రప్రదేశ్. శ్రీమతి జమ్మూ సుజాత యాజమాన్యంలో ఉంది. సేల్ డీడ్ నం. 2831/2000 సరిహద్దులు:-
**తూర్పు: ఎస్. కృష్ణారావు స్థలం, పశ్చిమం: ఎస్. తిరుపతిరావు స్థలం, ఓర్త్: 15 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు, దక్షిణం: జె. టాటబ్బాయి స్థలం** సేల్ డీడ్ నం. 1295/2001 సరిహద్దులు:-
**తూర్పు: ఎస్. ధర్మారావు స్థలం, పశ్చిమం: డి. రాములు స్థలం, ఉత్తరం: 15 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు, దక్షిణం: జె. టాటబ్బాయి స్థలం**

తేదీ : 28/11/2025 స్థలం : తెలంగాణ అధీకృత అధికారి,AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## వంధ్యత్వంపై వైద్య పోరాటం!

సంతానం లేని దంపతులకు నేటి ఆధునిక వైద్య ప్రపంచం ఒక వరం లాంటిది. ఒకప్పుడు అసాధ్యంగా భావించిన సంతాన భాగ్యాన్ని ఇప్పుడు అనేక అత్యాధునిక చికిత్సలు, విప్లవాత్మక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సులభంగా పొందవచ్చు. అత్యాధునిక సాంకేతికత సహాయంతో వీర్యకణాలు, అండాలు లేదా పిండాలను భవిష్యత్తు అవసరాల కోసం గడ్డకట్టించి నిల్వ చేయగలుగుతున్నారు. దీనిని సంతానోత్పత్తి సంరక్షణ అంటారు. వయసు పెరుగుతున్న కారణంగా లేదా క్యాన్సర్ వంటి చికిత్సల కారణంగా సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గనున్న వారికి ఈ పద్ధతి గొప్ప భరోసాను ఇస్తుంది. పిండ ప్రతిస్థాపనకు ముందు జన్యు పరీక్ష వంటి అధునాతన పరీక్షలు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఈ పరీక్ష ద్వారా పిండాన్ని గర్భాశయంలో ప్రవేశపెట్టే ముందు, అందులో ఏవైనా జన్యుపరమైన అసాధారణతలు, లోపాలు ఉన్నాయేమో తెలుసుకుని, ఆరోగ్యకరమైన పిండాలను మాత్రమే ఎంపిక చేస్తారు. దీనివల్ల జన్యు వ్యాధులు లేని బిడ్డ పుట్టే అవకాశాలు పెరుగుతాయి.

ఈ ఆధునిక సంతానోత్పత్తి ప్రయాణంలో అంతర్జాల వీర్యదానం లేదా వీర్యకణాల నిధి సేవలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. వంధ్యత్వం సమస్యతో బాధపడుతున్న దంపతులకు, ఒంటరి మహిళలకు ఈ ప్రక్రియ కొత్త ఆశను అందిస్తుంది. వీర్యదానం అనేది ఒక దాత నుండి వీర్యాన్ని సేకరించి, దాన్ని పరీక్షించి, భద్రపరిచి, అవసరమైన వారికి చికిత్స కోసం అందించే ప్రక్రియ. ఈ మొత్తం ప్రక్రియ లైసెన్స్ పొందిన వీర్యకణాల నిధులు లేదా సంతానోత్పత్తి కేంద్రాల ద్వారా జరుగుతుంది. ఇక్కడే ఆధునిక సాంకేతికత యొక్క అనుసంధానం కూడా కనిపిస్తుంది. దాతలు తమ వీర్యాన్ని దానం చేయడానికి ముందు చాలా కఠినమైన ఆరోగ్య పరీక్షలకు లోనవుతారు. వీరికి 18 నుండి 39 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి, ఎలాంటి జన్యుపరమైన లేదా సంక్రమణ వ్యాధులు ఉండకూడదు. దాత యొక్క విద్య, శారీరక లక్షణాలు, వంశపారంపర్య చరిత్ర వంటి పూర్తి వివరాలను సేకరించి వీర్యకణాల నిధులలో భద్రపరుస్తారు. అంతర్జాలం ద్వారా లేదా కేంద్రాల ద్వారా వీర్యం అవసరమైన వారు ఈ వివరాలను చూసి తమకు సరిపోయే దాతను ఎంచుకోవచ్చు. ఎంచుకున్న దాత యొక్క వీర్యాన్ని ద్రవ నైట్రోజన్లో స్తంభింపజేసి (శీతల సంరక్షణ) నిల్వ చేస్తారు. దీనివల్ల వీర్య నాణ్యత ఎక్కువ కాలం అలాగే ఉంటుంది.

అయితే, భారతదేశంలో, సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టాల ప్రకారం, దాత యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. దాత తన వివరాలను గ్రహీతకు తెలియజేయడానికి అనుమతి ఇవ్వవచ్చు లేదా ఇవ్వకపోవచ్చు. అయినప్పటికీ, అంతర్జాల సేవలు ఇప్పుడు వివిధ వీర్యకణాల నిధులు మరియు దాతల వివరాలను పరిశీలించే సౌలభ్యాన్ని అందిస్తున్నాయి. ఈ విధంగా, అత్యాధునిక చికిత్సలు మరియు సాంకేతికత కేవలం సంతాన భాగ్యాన్ని అందించడమే కాకుండా, ఈ మొత్తం ప్రక్రియను మరింత సురక్షితంగా, పారదర్శకంగా మరియు సౌకర్యవంతంగా మార్చడంలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి. సంతాన భాగ్యం కోసం నేడు అందుబాటులో ఉన్న సాంకేతికతలు మరియు వాటిపై జరుగుతున్న పరిశోధనలు వంధ్యత్వ చికిత్సలలో నూతన శకానికి నాంది పలుకుతున్నాయి. సాంప్రదాయ చికిత్సలకు లొంగని సంక్లిష్ట సమస్యలకు కూడా పరిష్కారాలను అన్వేషించడానికి శాస్త్రవేత్తలు మరియు వైద్య నిపుణులు అత్యాధునిక పరికరాలను, విశ్లేషణ పద్ధతులను ఉపయోగిస్తున్నారు. ఈ పురోగతి కేవలం గర్భధారణ అవకాశాలను పెంచడమే కాకుండా, ప్రక్రియను మరింత కచ్చితంగా, సురక్షితంగా మారుస్తోంది.

సంతానోత్పత్తి కేంద్రాలలో ఉపయోగించే సాంకేతికతలలో ఎలక్ట్రానిక్ మైక్రోస్కోప్ వ్యవస్థలు అత్యంత ముఖ్యమైనవి. ఈ అత్యంత శక్తివంతమైన సూక్ష్మదర్శినులు వీర్యం నమూనాలను పెద్దదిగా చేసి, అతి తక్కువ లోపాలు ఉన్న వీర్యకణాలను కూడా గుర్తించేందుకు వీలు కల్పిస్తాయి. మగవారి వంధ్యత్వ సమస్యలలో, వీర్యకణాల సంఖ్య తక్కువగా ఉన్నా లేదా వాటి నాణ్యత తక్కువగా ఉన్నా, అత్యంత సమర్థవంతమైన వీర్యకణాన్ని మాత్రమే ఎంపిక చేయడానికి ఈ మైక్రోస్కోప్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ కచ్చితత్వంతో కూడిన ఎంపిక, కణద్రవ్యంలోకి నేరుగా వీర్యకణ ఇంజెక్షన్ (ఐ.సి.ఎస్.ఐ.) వంటి విధానాల విజయాన్ని గణనీయంగా పెంచుతుంది.అంతేకాకుండా, క్రయోప్రిజర్వేషన్ అనే శీతల సంరక్షణ సాంకేతికత సంతానోత్పత్తి సంరక్షణలో విప్లవాన్ని తెచ్చింది. ఈ ప్రక్రియలో, అండాలు, వీర్యకణాలు లేదా పిండాలను మైనస్ 196 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉన్న ద్రవ నైట్రోజన్లో భద్రపరుస్తారు. దీనివల్ల వాటి నాణ్యత ఎక్కువ కాలం దెబ్బతినకుండా అలాగే ఉంటుంది. క్యాన్సర్ వంటి చికిత్సలు చేయించుకునే ముందు, వయసు పెరిగే కొద్దీ సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉన్న మహిళలు, లేదా సైన్యంలో పనిచేసే పురుషులు తమ భవిష్యత్తు సంతానం కోసం ఈ పద్ధతిని ఉపయోగించుకుంటున్నారు. ఇది వారికి ఒక భరోసా ఇస్తుంది.మరో కీలకమైన సాంకేతికత పిండ ప్రతిస్థాపనకు ముందు జన్యు పరీక్ష దీనిని ఉపయోగించి, గర్భాశయంలోకి పిండాన్ని ప్రవేశపెట్టడానికి ముందు, దానిలోని కొన్ని కణాలను సేకరించి, జన్యుపరమైన అసాధారణతలు (ఉదాహరణకు, ట్రిసోమీలు వంటి క్రోమోజోమ్ లోపాలు) లేదా తీవ్రమైన జన్యు వ్యాధులు ఉన్నాయో లేదో పరీక్షిస్తారు. దీని ద్వారా ఆరోగ్యకరమైన, జన్యుపరమైన సమస్యలు లేని పిండాలను మాత్రమే ఎంచుకోవచ్చు. ఇది గర్భస్రావాల రేటును తగ్గించడంలో మరియు జన్యు వ్యాధులు లేని ఆరోగ్యకరమైన బిడ్డ పుట్టే అవకాశాలను పెంచడంలో సహాయపడుతుంది. శస్త్రచికిత్స రంగంలో, రోబోటిక్ సహాయక పద్ధతులు ఒక ముందడుగు వేశాయి. గర్భాశయ కంతులు (ఫైబ్రాయిడ్లు) లేదా ఎండోమెట్రియోసిస్ వంటి సంతానోత్పత్తిని ప్రభావితం చేసే సమస్యలకు చికిత్స చేయడానికి ఈ పద్ధతులను ఉపయోగిస్తున్నారు. రోబోటిక్ శస్త్రచికిత్సలు అధిక కచ్చితత్వంతో పనిచేయడం, వైద్యులు అత్యంత క్లిష్టమైన భాగాలలో కూడా సులభంగా శస్త్రచికిత్స చేయగల గడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. దీనివల్ల రోగులు త్వరగా కోలుకోవడంతో పాటు, శస్త్రచికిత్స అనంతర గాయాలు మరియు నొప్పి కూడా తక్కువగా ఉంటాయి.ప్రస్తుతం కృత్రిమ మేధస్సు సంతానోత్పత్తి పరిశోధనలలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తోంది. ఉదాహరణకు, వీర్యం నమూనాలను శ్లేషించే ప్రక్రియను కృత్రిమ మేధస్సు ఆధారి త అల్గారిథమ్లు వేగవంతం చేస్తున్నాయి. శీఘ్ర వీర్యకణ ట్రాకింగ్ మరియు రికవరీ (స్టార్) వంటి పద్ధతులలో, కంప్యూటర్ దృష్టి వ్యవస్థలు నిజ సమయంలో వీర్యకణాల కదలిక మరి యు స్వరూపాన్ని అంచనా వేస్తాయి. ఈ సాంకేతికత, మామూలు కంటికి కనిపించని, అత్యంత సమర్థవంతమైన వీర్యకణాలను గుర్తించి, వేరు చేయడానికి ఉపయోగపడుతుంది. ఇది అజూస్పెర్మియా (వీర్యం ఉత్పత్తి కాని పరిస్థితి) వంటి సంక్లిష్ట సమస్యలతో బాధపడు తున్న పురుషులకు కూడా వారి సొంత వీర్యకణాలతో సంతానం పొందే అవకాశాన్ని అంది స్తుంది.జన్యుపరమైన సమస్యలను పరిష్కరించడానికి జన్యు సవరణ సాంకేతికత (ఉదాహరణకు, క్రిస్పర్-సి ఏ ఎస్ 9) పై విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ సాంకేతికత ద్వారా భవిష్యత్తులో పిండాలలోని కొన్ని తీవ్రమైన జన్యు లోపాలను సవరించడానికి లేదా నిరోధించడానికి అవకాశం ఉంటుంది. ఈ దిశగా జరిగే పరిశోధనలు జన్యు వ్యాధులు లేకుండా ఆరోగ్యవంతమైన తరాన్ని సృష్టించడానికి ఆశ కల్పిస్తున్నాయి. అయితే, దీనిపై నైతిక మరియు చట్టపరమైన అంశాలపై ప్రపంచవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి.మరో ముఖ్యపరిశోధన అంశం ప్రయోగశాల పరిపక్వత (విట్రో మెచ్యూరేషన్ లేదా వి.ఎం.). ఈ పద్ధతిలో, స్త్రీ అండాశయం నుండి అపరిపక్వ దశలో ఉన్న అండాలను సేకరించి, వాటిని ప్రయోగశాలలో ప్రత్యేకమైన పోషక మాధ్యమాలలో పరిపక్వం అయ్యేలా చేస్తారు. హార్మోన్ల ఇంజెక్షన్ల ద్వారా అండాశయాన్ని ఉత్తేజపరిచే సాధారణ పద్ధతులు పనిచేయని మహిళలకు, లేదా హార్మోన్లకు సున్నితంగా స్పందించే వారికి ఈ పద్ధతి సురక్షితమైన ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంది.కృత్రిమ వీర్యకణాల నిర్మాణంపై జరుగుతున్న పరిశోధనలు వీర్యం ఉత్పత్తి లేని పురుషులకు ఒక పెద్ద ఆశను అందిస్తున్నాయి. శాస్త్రవేత్తలు మూలకణాలను ఉపయోగించి, ప్రయోగశాలలో వీర్యకణాల వంటి కణాలను సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిశోధనలు విజయవంతమైతే, అత్యంత తీవ్రమైన పురుష వంధ్యత్వంతో బాధపడుతున్న వారు కూడా జీవసంబంధమైన సొంత సంతానాన్ని పొందే అవకాశం లభిస్తుంది. ఈ సాంకేతిక పురోగతులు మరియు పరిశోధనలు సంతానోత్పత్తి వైద్యం యొక్క భవిష్యత్తును రూపుదిద్దుతున్నాయి, వంధ్యత్వ సమస్యలకు మరింత మెరుగైన, వ్యక్తిగతీకరించిన పరిష్కారాలను అందిస్తున్నాయి.

నిస్సందేహంగా, సంతానోత్పత్తి చికిత్సలలో అత్యాధునిక సాంకేతికత మరియు నిరంతర పరిశోధనలు వంధ్యత్వ సమస్యలను ఎదుర్కొంటున్న దంపతులకు నూతన ఆశను, మెరుగైన అవకాశాలను కల్పిస్తున్నాయి. కృత్రిమ మేధస్సు వంటి అధునాతన సాధనాలను ఉపయోగించడం ద్వారా వీర్యకణాల ఎంపికలో కచ్చితత్వం పెరగడం, శీతల సంరక్షణ ద్వారా సంతానోత్పత్తి సంరక్షణ సులభతరం కావడం, మరియు జన్యు పరీక్షల ద్వారా ఆరోగ్యకరమైన పిండాలను ఎంపిక చేయడం వంటి పురోగతులు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను సూచిస్తున్నాయి. భవిష్యత్తులో, జన్యు సవరణ మరియు కృత్రిమ వీర్యకణాల నిర్మాణం వంటి పరిశోధనలు మరిన్ని అసాధ్యాలను సుసాధ్యం చేయబోతున్నాయి. ఈ సాంకేతిక అభివృద్ధి సంతాన భాగ్యం కోసం ఎదురుచూస్తున్న వారికి సురక్షితమైన, సమర్థవంతమైన మరియు వ్యక్తిగతీకరించిన పరిష్కారాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

# అజేయ ఆర్థిక శక్తితో 'తెలంగాణ రైజింగ్ 2047'



- 2047 నాటికి %వి%3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చాలని లక్ష్యం
- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించి విప్లవాత్మక మార్పులు అత్యంత కీలకం
- పరిశ్రమలు, విద్యా సంస్థలు మరియు పౌరులందరి భాగస్వామ్యంతోనే సాకారం
- స్థూల దేశీయోత్పత్తి వృద్ధిలో కీలకపాత్ర వహించే రంగాలపై ప్రభుత్వం దృష్టి
- ఐటీ పరిశ్రమలను విస్తరించడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి

తేజస్వి
హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక విధానం రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దడానికి ఉద్దేశించిన ఒక విస్తృత ప్రణాళిక. ఈ దార్శనికత ముఖ్యంగా 2034 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను %వి%1 ట్రిలియన్ స్థాయికి, 2047 నాటికి %వి%3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భారీ ఆర్థిక మైలురాళ్లను చేరుకోవడానికి, ప్రస్తుత వృద్ధి రేటును గణనీయంగా పెంచడం, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం, మరియు కీలక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం అత్యంత కీలకం. ఈ లక్ష్యం కేవలం సంఖ్యాత్మక వృద్ధిని మాత్రమే కాకుండా, రాష్ట్రంలో సుస్థిరమైన మరియు సమ్మిళిత అభివృద్ధిని సాధించాలని ఉద్దేశిస్తుంది.

ఈ ఆర్థిక లక్ష్యాన్ని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపాలి. అందులో భాగంగా, ఆర్థిక నిర్వహణలో మూలధన వ్యయం పెంచడానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. మూలధన వ్యయం అనేది రహదారులు, విద్యుత్ కేంద్రాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య కేంద్రాలు వంటి దీర్ఘకాలిక ఆస్తుల కల్పనపై పెట్టే పెట్టుబడి. ఈ వ్యయం ద్వారా మౌలిక సదుపాయాలు బలోపేతమై, రాష్ట్ర ఉత్పత్తి సామర్థ్యం పెరిగి, పారిశ్రామికాభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుంది.అంతేకాక, స్థూల దేశీ-యోత్పత్తి వృద్ధిలో కీలకపాత్ర వహించే రంగాలపై ప్రభుత్వం దృష్టి సారించడం ద్వారానే ఈ లక్ష్యాలను సాధించడం సాధ్యపడుతుంది. ప్రపంచంలోని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ఒకటిగా తెలంగాణను నిలబెట్టడానికి, విధానాల రూపకల్పనలో పారదర్శకతను పాటించాలి. పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం, అనుమతులను వేగవంతం చేయడం, మరియు భూ కేటాయింపు ప్రక్రియలను సులభతరం చేయడం వంటి చర్యలు వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ బృహత్తర లక్ష్యం కేవలం ప్రభుత్వ ప్రయత్నాలతోనే కాకుండా, పరిశ్రమలు, విద్యా సంస్థలు మరియు పౌరులందరి భాగస్వామ్యంతోనే సాకారమవుతుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత, తెలంగాణను 2047 నాటికి ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన ఆర్థిక కేంద్రాలలో ఒకటిగా నిలబెట్టడానికి ఒక స్పష్టమైన మార్గసూచిని అందిస్తుంది.

**సాఫ్ట్వేర్ మరియు సమాచార సాంకేతికత (ఐటీ):** తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సాఫ్ట్వేర్ మరియు సమాచార సాంకేతికత (ఐటీ)రంగం ప్రధాన చోదక శక్తిగా ఉంది. హైదరాబాద్ నగరం దేశంలోనే ఐటీ రంగంలో అగ్రగామిగా నిలవడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు నైపుణ్యం కలిగిన మానవ వనరులు కలిగి ఉంది. ఈ రంగాన్ని 2047 లక్ష్యానికి అనుగుణంగా విస్తరించడానికి, ప్రభుత్వం ద్వితీయ శ్రేణి నగరాలైన వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ వంటి ప్రాంతాలకు ఐటీ పరిశ్రమలను విస్తరించడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలి.ద్వితీయ శ్రేణి నగరాల్లో ఐటీ కార్యకలాపాలను ప్రోత్సహించడం ద్వారా, ప్రాంతీయ అసమానతలు తగ్గి, రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఇందుకోసం ఆయా నగరాలలో అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన ఐటీ టవర్లు, టెక్ పార్కులను వేగంగా అభివృద్ధి చేయాలి. అంతేకాకుండా, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మరియు స్టార్టప్లకు అవసరమైన నిధులను, మార్గదర్శకత్వాన్ని అందించడానికి ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి.పరిశోధన మరియు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, బ్లాక్చెయిన్ మరియు సైబర్ సెక్యూరిటీ వంటి అధునాతన సాంకేతికతలలో ప్రపంచ స్థాయి పరిశోధన సంస్థలను ఆకర్షించాలి. స్థానిక విశ్వవిద్యాలయాలు మరియు అంతర్జాతీయసాంకేతిక సంస్థల మధ్య భాగస్వామ్యాలను పెంపొందించడం ద్వారా నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలి. ఈ రంగాలలో పెట్టుబడులను సులభతరం చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించాలి. మానవ వనరుల అభివృద్ధి ఈ రంగంలో అత్యంత కీలకం. రాష్ట్రంలోని య-వతకు కేవలం డిగ్రీ విద్య కాకుండా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉండే నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి. ఐటీ నిపుణులకు తిరిగి శిక్షణ ఇచ్చే కార్యక్రమాలను నిర్వహించడం, మరియు పాఠశాల స్థాయి నుంచే సాంకేతిక విద్యను ప్రవేశపెట్టడం ద్వారా 2047 నాటికి అవసరమయ్యే అత్యంత నైపుణ్యం కలిగిన మానవ వనరులను సృష్టించవచ్చు.

**ఔషధ రంగం మరియు జీవశాస్త్రాలు (ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్)**

తెలంగాణ రాష్ట్రం ఔషధ రంగంలో ప్రపంచానికే ఒక నాయకత్వ కేంద్రంగా ఉంది. హైదరాబాద్ను జినోమ్ వ్యాలీ గా, మరియు ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా హబ్ గా తీర్చిదిద్దే లక్ష్యం 2047 ప్రణాళికలో ప్రధానాంశంగా ఉంది. ఇప్పటికే ఇక్కడ అనేక అంతర్జాతీయ ఔషధ సంస్థలు ఉన్నాయి. ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి, ప్రభుత్వం ఔషధాల తయారీ మరియు పరిశోధన పట్ల అధిక శ్రద్ధ వహించాలి.

ఫార్మా రంగంలో వృద్ధిని సాధించడానికి, పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఫార్మా వ్యాలీ మరియు ఇతర ఔషధ క్లస్టర్లలో వ్యర్థాల నిర్వహణకు కఠినమైన నిబంధనలు మరియు అత్యాధునిక ప్రాసెసింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. దీనివల్ల పరిశ్రమల విస్తరణ జరుగుతూనే, పర్యావరణంపై దుష్ప్రభావం లేకుండా చూడవచ్చు. పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాల స్థాపనకు ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు అందించడం ద్వారా, నూతన ఔషధాల ఆవిష్కరణలో తెలంగాణ ముందుండాలి.

జీవశాస్త్రాల రంగంలో బయోటెక్నాలజీ మరియు వ్యాక్సిన్ల తయారీపై దృష్టి సారించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు ఇతర అంతర్జాతీయ సంస్థల నుండి వ్యాక్సిన్ తయారీ కేంద్రాలను ఆకర్షించడం ద్వారా, రాష్ట్రం గ్లోబల్ హెల్త్కేర్ సప్లై చైన్లో ముఖ్యమైన పాత్ర పోషించవచ్చు. ఈ రంగంలో నైపుణ్యం కలిగిన శాస్త్రవేత్తలను మరియు పరిశోధకులను ఆకర్షించడానికి ప్రత్యేక ఫెలోషిప్ కార్యక్రమాలను ప్రకటించాలి.అంతర్జాతీయ ఔషధ నియంత్రణ సంస్థల ప్రమాణాలకు అనుగుణంగా తయారీ ప్రక్రియలను మెరుగుపరచడం అత్యవసరం. ఔషధాల నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా, అత్యాధునిక పరీక్షా ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలి. ఈ చర్యల ద్వారా తెలంగాణ ఔషధాల మరియు జీవశాస్త్రాల రంగంలో స్థిరమైన మరియు దీర్ఘకాలిక వృద్ధిని సాధించి, 2047 లక్ష్యానికి బలం చేకూర్చగలదు.

**డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్:** తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో రక్షణ మరియు ఏరోస్పేస్ రంగాలు త్వరలో ముఖ్యమైన కేంద్రంగా మారనున్నాయి. హైదరాబాద్ చుట్టూ ఉన్న డి.ఆర్.డి.ఓ. మరియు ఇతర రక్షణ సంస్థల నెట్వర్క్ ఈ రంగంలో రాష్ట్రానికి ఉన్న విశేష సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. ఈ లక్ష్యాల సాధనలో, ప్రైవేట్ రంగాన్ని రక్షణ మరియు ఏరోస్పేస్ తయారీలో భాగస్వామ్యం చేయడం అత్యంత అవసరం.రక్షణ ,ఏరోస్పేస్ తయారీ యూనిట్లకు అవసరమైన భూమి మరియు మౌలిక సదుపాయాలను ప్రభుత్వం త్వరితగతిన కేటాయించాలి. దేశీయంగా మరియు అంతర్జాతీయంగా రక్షణ పరికరాలను, విడిభాగాలను తయారు చేసే సంస్థలను ఆకర్షించడానికి ప్రత్యేక రాయితీ ప్యాకేజీలను ప్రకటించాలి. దీనిద్వారా రాష్ట్రంలో ఈ రంగాల కోసం ఒక బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను సృష్టించవచ్చు.

(మిగతా రేపటి సంచికలో)

# అమెరికా విధించిన అధిక సంకాలపై భారత్ రిటన్ గిఫ్ట్



- రష్యా నుంచి ముడిచమురు దిగుమతులను నిలిపేసిన రిలయన్స్...
- రిలయన్స్ నిర్ణయాన్ని స్వాగతించిన వైట్ హౌస్
- దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన రంగాలపై ట్రంప్ సుంకాల ప్రభావం
- అమెరికా విధానాలు అవలంభిస్తే.. భవిష్యత్తులో పలు దేశాలకు ఆర్థిక భారం
- ధీటైన సమాధానం చెప్పడానికి భారత్తో పాటు అనేక దేశాలు సిద్ధం

ఎలిబి.వి.వెంకటేశ్వరరావు,
63008 66637.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి వరుస సుంకాల పెంపుతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలపై తీవ్రమైన ప్రభావం చూపించే విధంగా చేపట్టి చర్యలకు భారత్ క్రిస్మస్...న్యూఇయర్ రెండింటికీ కలిపి రిటన్ గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధమైందనే చెప్పాలి. ముఖ్యంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన వివిధ రంగాలపై అమెరికా అధ్యక్షుడు సుంకాల ప్రభావం తీవ్రంగానే ఉందని చెప్పొచ్చు. ఇదే తరహా విధానాలను అమెరికా అవలంభిస్తే.. భవిష్యత్తులో ప్రపంచ పటంలోని పలు దేశాలు ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతూ వెనుకబడిపోవడంతో ఖాయమనే అనుమానాలు కలుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా అధ్యక్షుడి స్వేతభవనంలో కూర్చొని పగటి కలలు కంటుంటే.. అందుకు ధీటైన సమాధానం చెప్పడానికి భారత్తో పాటు అనేక దేశాలు సిద్ధంగా ఉన్నయన్న సంకేతాలు వెలువడుతున్నాయి.

భారత్ ఆర్థిక వ్యవస్థపై పెను భారం వేసేందుకు సిద్ధపడిన అగ్రరాజ్య అహంకారపూరితమైన నిర్ణయాలపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన విధమైన గుణపాఠం చెప్పాలన్న ఉద్దేశంతో చమురు దిగుమతిపై ఆంక్షలు విధించింది. అమెరికా అండదండలు చూసుకొని.. ట్రంప్ సరసన చేరిన రష్యా ప్రభుత్వ పనితీరుపై భారత్ మొదటి నుండీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే రష్యానుండి దిగుమతి చేసుకుంటున్న ముడి చమురుపై తన ఇష్టారాజ్యమైన అధిక సుంకాలను విధించడంతో భారత్ తలొగ్గి తనకు అనుకూలంగా మారుతుందన్న కలలకు ముగింపు పలికింది భారత్. ఈ నేపథ్యంలోనే భారత్లోని అతిపెద్ద వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ అనూహ్యమైన నిర్ణయాన్ని ప్రకటించి ప్రపంచ దేశాలను ఖంగుతినేలా చేశారు. గుజరాత్లోని జామ్నగర్లో గల ఆయిల్ రిఫైనరీకి రష్యా నుండి ముడి చమురు దిగుమతులను నిలిపివేసింది.

మన దేశంలోని గుజరాత్ రాష్ట్రంలోని జామ్నగర్లో శుద్ధి చేసిన చమురు ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ కోసం మన దేశంలో పాటు అనేక దేశాలు రష్యా నుంచి ముడిచమురు దిగుమతి చేసుకుంటున్న విషయం మనకు తెలిసిందే. అయితే, రష్యన్ ముడిచమురు దిగుమతులపై యూరోపియన్ యూనియన్ విధించిన ఆంక్షలు వచ్చే ఏడాది (2026 జనవరి) నుంచి అమల్లోకి రానున్నాయి. అగ్రరాజ్యం అండదండలతో రష్యా విధించిన భారీ సుంకాల నుండి విముక్తి పొందడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను నిలిపివేసింది. రష్యన్ చమురు సంస్థలు రోస్నెఫ్ట్, లుకోయిల్పై అమెరికా విధించిన ఆంక్షలు కూడా గత వారం రోజుల నుంచి అమల్లోకి వచ్చాయి. "2026, జనవరి 21 నుంచి అమల్లోకి రానున్న దిగుమతుల ఆంక్షలకు అనుగుణంగా ముందుగానే ఈ మార్పులు అమలు చేశాం" అని రష్యా ప్రభుత్వానికి రిలయన్స్ సంస్థ తెలియజేయడంతో పాటు ఒక ప్రత్యేక ప్రకటన కూడా విడుదల చేసింది. రష్యా ముడిచమురు దిగుమతులపై భారత్ వ్యాపార సంస్థ రిలయన్స్ తీసుకున్న నిర్ణయంపై అమెరికా వైట్ హౌస్ ఆచితూచి స్పందించింది. ఈమేరకు "ఈ మార్పును స్వాగతిస్తున్నాం. భారత్ అమెరికా వాణిజ్య చర్చలలో అర్థవంతమైన పురోగతి కోసం ఎదురుచూస్తున్నాం" అని వైట్ హౌస్ ప్రెస్ ఆఫీస్ వాషింగ్టన్ పోస్టుకు తెలపడం కొసమెరుపు. భవిష్యత్తులో భారత్తో అమెరికా వాణిజ్యపరమైన సత్సంబంధాలను మరింత మెరుగుపర్చుకుంటామన్న ఉద్దేశంతోనే అమెరికా ఈ ప్రకటన విడుదల చేసినట్లు నిపుణులు చెబుతున్నారు.

**ముడిచమురు దిగుమతుల తగ్గుదల..?!** రష్యా నుంచి భారత్ ముడిచమురు కొనుగోలు చేయడమే భారత్- అమెరికా మధ్య వివాదానికి ప్రధాన కారణం. అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఆగస్టులో భారత్పై 50 శాతం సుంకాలు విధించారు. ఇందులో రష్యన్ చమురు, ఆయుధాలను కొనుగోలు చేసినందుకు 25 శాతం జరిమానా కూడా ఉంది. రష్యా నుంచి చమురు, ఆయుధాలను కొనుగోలు చేయడం ద్వారా యుక్రెయిన్- రష్యా యుద్ధంలో, భారత్ రష్యాకు సాయం చేస్తోందని ట్రంప్ ఆరోపించారు. అయితే భారత్ ఈ ఆరోపణలను తిరస్కరించింది. 2022లో రష్యా యుక్రెయిన్పై దాడికి ముందు భారత్ రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు కేవలం 2.5 శాతంగా మాత్రమే ఉండేవి. అవి 2024-25 నాటికి 35.8 శాతానికి పెరిగాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ రష్యా నుంచి అధికంగా ముడిచమురు దిగుమతి చేసుకుంటోంది. రష్యా నుంచి భారత్కు వచ్చే ముడిచమురులో 50 శాతం రిలయన్స్ ఇండస్ట్రీస్కు వస్తోంది. గుజరాత్లోని జామ్నగర్లో రిలయన్స్కు చెందిన రిఫైనరీ ప్రపంచంలోనే అతి పెద్ద సింగిల్ రిఫైనింగ్ కాంప్లెక్స్. ఇక్కడ నుంచి శుద్ధి చేసిన చమురు ఉత్పత్తులను దేశీయ మార్కెట్లకు సరఫరా చేయడంతో పాటు ఎగుమతులు కూడా చేస్తారు.

రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించాలని అమెరికా చేస్తున్న ఒత్తిడి భారత్ కొద్దినెలలుగా ప్రతిఘటిస్తూ వచ్చింది. అయితే, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఒత్తిడి పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది. పలు నివేదికల ప్రకారం, భారత ఆయిల్ రిఫైనరీలు కొద్ది నెలలుగా చమురు దిగుమతులు తగ్గించుకుంటూ వస్తున్నాయి.

**ఇకనైనా అమెరికా సుంకాలు తగ్గిస్తుందా..?**

ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యన్ కంపెనీల నుంచి దిగుమతులను రిలయన్స్ 13 శాతం తగ్గించింది. ఇదిలా ఉండగా.. సౌదీ అరేబియా నుంచి భారత్కు దిగుమతులు గత రెండు నెలల్లో గణనీయంగా పెరిగాయి అవి.. అక్టోబర్లో 87 శాతం, ఇరాక్ నుంచి 31 శాతంగా నమోదు అయ్యింది. కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోని రిఫైనరీలు కూడా డిసెంబర్లో చమురు దిగుమతుల కోసం రష్యన్ కంపెనీలను పక్కనపెట్టినట్లు బ్లూంబర్గ్ నివేదిక వెల్లడించింది. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు తగ్గించింది కాబట్టి, అమెరికా "భారతీయ వస్తువులపై విధించిన అదనపు 25 శాతం సుంకాన్ని వెంటనే తొలగించాలి" అని భారత్ ఆర్థిక నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. "అమెరికా ఆశించినట్లు నిర్ణయాలు తీసుకున్నా అధిక సుంకాలను కొనసాగించడం రెండు దేశాల సంబంధాల మధ్య సుహృద్భావ వాతావరణాన్ని దెబ్బతీస్తుంది. దీని వల్ల ఇప్పటికే సున్నితమైన దశలో ఉన్న వాణిజ్య చర్చలను నెమ్మదింపజేస్తుంది" అని వారు అభిప్రాయపడ్డారు. రష్యా చమురు కొనుగోళ్లు భారత్ - అమెరికా మధ్య సమగ్ర వాణిజ్య ఒప్పంద చర్చలను తీవ్రంగా దెబ్బతీశాయి. నెలల తరబడి అనిశ్చితి తర్వాత ఇప్పుడు ఉద్రిక్తతలు క్రమంగా తగ్గుతున్నట్లు కనిపిస్తున్నాయి.



# పత్తి రైతుకు కేంద్రం 'కత్తి' లాంటి నిబంధనలు

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) దేశంలో పత్తిని కొనుగోలు చేసే సంస్థ. ఇప్పుడు పత్తి రైతులకు విపత్తు సంస్థగా తయారైంది. మన తెలంగాణలో 43.29 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతోందని దీని దిగుబడి 24.70 లక్షల టన్నుల వరకు ఉండవచ్చని ప్రభుత్వ వర్గాల అంచనాలు. ఏపీలో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేశారు. సుమారు 8 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి పంట విపరీతంగా దెబ్బతింది. ఎకరానికి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతుకు ఇప్పుడు సిసిఐ పెట్టిన రూల్స్ రైతులకు దిక్కుతోచని పరిస్థితిని కల్పిస్తున్నాయి. రెండు రాష్ట్రాల్లో ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేస్తామని చెప్పిన సిసిఐ... ఇప్పుడు 7 క్వింటాళ్ల మాత్రమే మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రకటించడం రైతులకు ఇబ్బంది పెట్టడమే. రూ. 8,110 మద్దతు ధర చెల్లించాలంటే తేమ 12% మించరాదని నిబంధన. వర్షంలో తడిసి, శీతాకాలం, పైగా మంచు ప్రభావం, మొంథా తుఫాన్ వైపరీత్యాల కారణంగా చాలా చోట్ల పత్తి దెబ్బతింది. ఈ సమస్యలతో సతమతమవుతున్న పత్తిరైతుకు సిసిఐ రూల్స్ రంధిపెట్టడమే.

తుఫాన్, భారీ వర్షాల వల్ల రెండు రాష్ట్రాల్లో ఎకరాకు దిగుబడి 5 నుండి 7 క్వింటాళ్లకు మించి రాదని, అందువల్లనే ఎకరాకు 12 నుండి 7 క్వింటాళ్లకు సేకరణ తగ్గించామని సిసిఐ బుజ్జగిస్తోంది. గత ఏడాది దిగుబడిపై 10% పెరుగుదలను పరిగణనలోకి తీసుకుని ఈ ఏడాది పత్తి కొనుగోలు పరిమితిని ఎకరానికి 7 క్వింటాళ్లుగా నిర్ణయించినట్టు కేంద్ర జౌళిశాఖ అధికారులు తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేసింద్రు. తెలంగాణలో చాలా జిల్లాల్లో పత్తి దిగుబడి ఎకరానికి 11 క్వింటాళ్ల వరకు ఉంటుందని జిల్లా కలెక్టర్లు అంచనా... పత్తి కొనుగోలు పరిమితిని ఎకరానికి 7 క్వింటాళ్లనుంచి 11 క్వింటాళ్ల వరకు పొడిగించాలని కేంద్రానికి తెలంగాణ విజ్ఞప్తి చేస్తోంది.

వాస్తవానికిపత్తి కొనుగోలు కేంద్రాలు కూడా ఆలస్యంగా ఏర్పాటయ్యాయి. సిసిఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకోవాలంటే ముందుగా రైతు సేవా కేంద్రాల్లో పేరు నమోదు చేసుకున్న తరువాత కేంద్రం పెట్టిన 'కిపాస్ కిసాన్ స్లాట్ 'లో 24 గంటల ముందు బుక్ చేసుకోవాలి. ఈ స్లాట్ బుకింగ్ విధానం మారుమూల ప్రాంతాల్లోని దాదాపు 70 శాతం మంది రైతులకు తెలియదు. ఈ బుకింగ్ విధానంలో ఎలాంటి పొరపాట్లు జరిగినా రైతులు ఇబ్బంది పడాల్సిందే. రవాణాకు ఖర్చులు భరించి కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాక అనేక నిబంధనలు, ఆంక్షలతో కొనుగోలు చేయకపోయే సరికి బయట ప్రైవేట్ వ్యాపారులకు లేదా దళారులకు క్వింటాల్కు రూ. 6400 వంతున అమ్ముకోవలసి వస్తోంది. అంటే క్వింటాలుకు కనీసం దక్కాల్సిన రూ. 8000 కు కేవలం రూ. 6000 మాత్రమే దక్కుతుందంటే ఆ రైతు పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పలేం. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో జిన్నింగ్ మిల్స్ మూతపడడంతో పత్తి కొనుగోళ్లు అసలు జరగడం లేదు. ఎల్1, ఎల్2 అంటూ కేటగిరిలవారీగా జిన్నింగ్ మిల్లులను విభజించడమే జిన్నింగ్ మిల్స్ మూతపడడానికి దారితీసింది. అమెరికాతో వాణిజ్య చర్చలు పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ పంటలపై ప్రభావం చూపిస్తున్నట్లు వాణిజ్యరంగాల నిపుణుల మాట. అమెరికా పత్తి దిగుమతులపై 11% సుంకాన్ని భారత ప్రభుత్వం అకస్మాత్తుగా ఎత్తివేసింది. ఆ ఎత్తివేత మొదట గత ఆగస్టు నుంచి సెప్టెంబర్ వరకు మాత్రమే జరగ్గా, మళ్లీ ఇప్పుడు డిసెంబర్ వరకు పొడిగించారు. ఈ కారణంగానే గతంలో ఎలాంటి నిబంధనలు లేకుండా, అడ్డంకులు లేకుండా పత్తిని కొనుగోలు చేసే %ఎిఐఅ% ఇప్పుడు 7 క్వింటాళ్లు మాత్రమే కొంటానని చెబోతోంది. భారత్ వ్యవసాయ ఆధారిత దేశం. ఆర్థిక రంగంలో వ్యవసాయ రంగం 15 శాతం వాటాను కలిగి ఉంది. దేశం లోని శ్రామిక శక్తిలో దాదాపు 45.5 శాతం మంది వ్యవసాయంతో ఉన్నట్లు నివేదికలు వెల్లడించాయి. రైతు వ్యతిరేక చట్టాలు, అధిక రుణ భారాలు, ప్రభుత్వ విధానాలు సరిగ్గా లేకపోవడం, సబ్సిడీల్లో అవినీతి, పంట వైఫల్యం, ఆర్థిక సమస్యలు.... ఇవన్నీ రైతు కుటుంబాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. దీంతో రైతుల ఆత్మహత్యలకు కారణంగా అధ్యయనాలు వెల్లడి. వ్యవసాయానికి సంబంధించి రైతులు, రైతు కూలీలు, కార్మికులు కలిపి మొత్తం 11,290 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. దేశంలోని మొత్తం ఆత్మహత్య బాధితుల్లో ఈ సంఖ్య 6.6 శాతంగా ఉన్నట్టు తేలింది. ఇంకా పెరిగే అవకాశం కనిపిస్తోంది. పత్తి రైతుల విషయంలో కేంద్రం ఈ సంక్షోభంపై చర్యలు తీసుకోకుంటే కాస్త ఊరట లభించే అవకాశం ఉంది.

## తొలితరం బాలీవుడ్ సూపర్ హీరో ధర్మేంద్ర

బాలీవుడ్ పరిశ్రమ దిగ్భ్రాంతికి లోనవుతున్నది. బాలీవుడ్ పరిశ్రమలో అగ్ర నటుల జాబితాలో ముందు నిలిచిన ధర్మేంద్ర మరణం వెండి తెరకు తీరని లోటు. 89 - ఏండ్ల ధర్మేంద్ర అస్తమయంతో సినీ పరిశ్రమ శోక సముద్రంలో మునిగిపోయింది. "హీ మ్యాన్ ఆఫ్ హిందీ సినిమా" దివికేగిన వేళ అభిమానుల కళ్లు తేమతో నిండి ఉన్నాయి. శ్వాస కోశ సమస్యలతో పోరాటం చేసిన ధర్మేంద్ర ముంబాయి ఆసుపత్రిలో సోమవారం 24 నవంబర్ రోజు తుది శ్వాస విడిచారు. బాలీవుడ్ తొలి తరం యాక్షన్ హీరో, నవరసాలను పండించగల అగ్ర నటుడిగా ధర్మేంద్ర భారతీయుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారు. రచయిత, నటుడు, ప్రేమికుడు, తండ్రి, అందగాడు, రాజకీయ నాయకుడు వంటి బహుముఖ పాత్రల్లో ప్రతిభ కలిగిన ధర్మేంద్ర ఆరు దశాబ్దాలుగా అనేక సినిమాల్లో నటించి కోట్ల అభిమానులను సంపాదించుకున్నారు. రొమాంటిక్, ఆక్షన్, హాస్య నటుడిగా తనదైన ముద్ర వేసి ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

**ధరమ్ సింగ్ డియోల్ నుంచి ధర్మేంద్ర వరకు**08 డిసెంబర్ 1935 రోజు నస్రాలి, లుధియానా జిల్లా పంజాబ్లో సత్వంత్ కౌర్ - కేవల్ కిషన్ సింగ్ డియోల్ దంపతులకు జన్మించిన ధర్మేంద్ర అసలు పేరు "ధరమ్ సింగ్ డియోల్". లుధియానా సమీప గ్రామంలో పాఠశాల విద్య ప్రారంభించి 1952లో ఫగ్వారా కళాశాలలో మెట్రిక్యులేషన్ పూర్తి చేశాడు. ఫిలింఫేర్ పత్రిక నిర్వహించిన న్యూ టాలెంట్ పురస్కారంతో ముంబాయికి చేరి 1960లో "దిల్ భీ తేరా హమ్ భీ తేరా" సినిమాతో ధర్మేంద్రగా తెరంగేట్రం చేశారు. పలు చిత్రాల్లో సహాయ నటుడిగా నటించిన తర్వాత 1966లో ఫూల్ ఔర్ పత్తర్ సినిమాతో తొలి సారి సేవలో హీరోగా రంగ ప్రవేశం చేశారు. 1960 - 67 మధ్య నటించిన పలు చిత్రాలతో రొమాంటిక్ హీరోగా పేరును సుస్థిరం చేసుకున్నారు. వైవిధ్యభరిత నటుడిగా చుప్కే చుప్కే, దిల్లగీ, నౌకర్ బీవీకా లాం టి సినిమాల్లో నటించి హాస్యరసా ప్రధాన పాత్రలతో విమర్శకుల మన్ననలు సహితం పొందారు. హేమామాలినీతో కలిసి రాజా రాణీ, సీతా ఔర్ గీతా, షరాఫత్, నయా జమానా, జుగ్ను, దోస్త్, చరస్, ఆజాద్, షోలే లాంటి పలు విజయవంతమైన సినిమాల్లో నటించిన ధర్మేంద్ర ఆ తర్వాత ఆమెను వివాహం ఆడారు. 2012లో పద్మ భూషన్, 1990లో నేషనల్ ఫిలిం అవార్డు, 2017లో బాబా సాహెబ్ అంబెడ్కర్ పురస్కారం అందుకున్నారు. ప్రకాశ్ కౌర్(1954), హేమామాలినీ(1980)లను వివాహమాడిన ధర్మేంద్ర సంతానంలో కుమారులు సన్నీనా డియోల్, బాబీ డియోల్, కుమార్తె ఇషా డియోల్లు కూడా చిత్ర సీమలో నటులుగా పేరు తెచ్చుకున్నారు.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037

# బిజినెస్

## మరుతి సుజుకి-చత్తీస్‌గఢ్ గ్రామీణ బ్యాంక్



మరుతి సుజుకి ఇండియా లిమిటెడ్ చత్తీస్‌గఢ్ గ్రామీణ బ్యాంక్ తో వ్యూహాత్మక వాహన ఆర్థిక సహకారం కోసం అవగాహన ఒప్పందం సంతకం చేసింది. కొత్త కార్లు మరియు వాణిజ్య వాహనాల రిటైల్ ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించే ఈ భాగస్వామ్యం, మరింత విస్తృత కస్టమర్ శ్రేణికి మరుతి సుజుకి వాహనాలను చేరువగా మరియు ఆర్థికంగా సౌకర్యవంతంగా చేసేందుకు ఏర్పాటు చేయబడింది.

ఈ భాగస్వామ్యం ద్వారా బ్యాంక్ యొక్క పెరుగుతున్న కస్టమర్ బేస్ ను వినియోగించి, వివిధ కస్టమర్ ప్రొఫైల్స్ కు విస్తృత ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందిస్తారు. కస్టమర్లకు ప్రత్యేక లాభాలు కలిగించే ఆకర్షణీయమైన ఆర్థిక ఆఫర్లు కూడా ఈ భాగస్వామ్యం ద్వారా అందించబడతాయి.

మరుతి సుజుకి మరియు చత్తీస్‌గఢ్ గ్రామీణ బ్యాంక్ అధికారులు ఈ అవగాహన ఒప్పందం ను సంతకం చేశారు. ఈ సహకారం ద్వారా వాహన కొనుగోలు ప్రక్రియను సులభతరం చేస్తూ, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి, వినియోగదారులకు సౌకర్యవంతమైన, కస్టమర్-కేంద్రిత ఆర్థిక ఎంపికలను అందించడంలో మరుతి సుజుకి దృష్టి నిలిచింది. ఈ భాగస్వామ్యం ద్వారా చత్తీస్‌గఢ్ గ్రామీణ బ్యాంక్ కూడా తన సేవా పరిధిని విస్తరించి, కస్టమర్ల ఆర్థిక అవసరాలను తీర్చడంలో మరింత ప్రభావవంతంగా మారుతుంది. మరుతి సుజుకి లీడర్‌గా ఉన్న ఆటోమొబైల్ పరిశ్రమలో భాగస్వామ్యం, బ్యాంక్ కు విశ్వసనీయత మరియు మార్కెట్ లో స్థిరమైన ప్రాతినిధ్యం అందిస్తుంది. కస్టమర్ల కోసం అనుకూలమైన ఫైనాన్సింగ్ అవకాశాలు మరియు పోటీ అవకాశాలను అందించడం ద్వారా, వారి ఆర్థిక సౌకర్యాన్ని పెంచుతుంది.

భాగస్వామ్యం ద్వారా వినియోగదారులు మరింత సౌకర్యవంతంగా కార్లను యాజమాన్యం చేసుకోవడానికి అవకాశాలు పొందుతారు. నూతన ఫైనాన్సింగ్ పథకాలు మరియు వాహన ఆర్థిక సేవల ద్వారా, కస్టమర్లు తాము కోరుకునే మార్గంలో వాహనాన్ని సులభంగా కొనుగోలు చేయగలుగుతారు. దీని ద్వారా, మరుతి సుజుకి మరియు బ్యాంక్ కస్టమర్ సంతృప్తి మరియు నమ్మకాన్ని పెంచే దిశగా ముందుకు సాగతారు.

## అపోలో ఔషధాల ఏడు వేల దుకాణాల విశాల విజయగాథ



అపోలో ఫార్మసీ దేశవ్యాప్తంగా ఏడు వేల దుకాణాలను చేరుకొని ఆరోగ్య సేవల విస్తరణలో నూతన అధ్యాయాన్ని రాసింది. అపోలో సంస్థ నాలుగు దశాబ్దాల ప్రయాణంలో విశ్వసనీయతను పెంపొందిస్తూ ప్రతిరోజు లక్షలాది ఆర్డర్లను నెరవేర్చుతూ, అపోలో సర్కిల్ సభ్యత్వం ద్వారా కోట్లాది కుటుంబాలకు విలువైన సేవలను అందిస్తోంది. దేశంలోని 19,000కు పైగా పిన్‌కోడ్లకు చేరువైన డిజిటల్ వేదిక అపోలో 24ఎ7 ద్వారా ఔషధాలు, వైద్య సంప్రదింపులు, నిర్ధారణ సేవలు వంటి సమగ్ర ఆరోగ్య సేవలను అందిస్తూ ప్రజల ఆరోగ్య అవసరాలను వేగంగా తీర్చుతోంది. ప్రతి రోజూ రెండు కొత్త దుకాణాలను ప్రారంభిస్తూ, అత్యుత్తమ నాణ్యత గల ఔషధాలను అందరికీ చేరవేయాలన్న సంకల్పంతో అపోలో ముందుకు సాగుతోంది.

## నివా బూపా బీమా అకాడమీతో దేశవ్యాప్త నైపుణ్య విస్తరణ

నివా బూపా ఆరోగ్య బీమా సంస్థ దేశంలోని సలహాదారుల సామర్థ్యాన్ని పెంపొందించి చివరి అంచు వరకు బీమా అవగాహనను తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా రూపొందించిన బీమా అకాడమీని ప్రవేశపెట్టింది. ఈ అకాడమీ ద్వారా దాదాపు లక్షకు పైగా సలహాదారులకు ఉత్పత్తి జ్ఞానం, వినియోగదారుల మార్గదర్శక నైపుణ్యాలు, డిజిటల్ పరిజ్ఞానం వంటి శిక్షణలు అందించి సరైన బీమా ఎంపిక నుంచి క్లెయిమ్ ప్రక్రియ వరకూ వినియోగదారులకు నమ్మకాన్ని కలిగించే సేవలను అందించేందుకు సిద్ధం చేస్తోంది. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను ప్రతి భారతీయునికి చేరవేయాలన్న లక్ష్యంతో ‘ఆరోగ్య కెప్టెన్లు’గా సలహాదారులను తీర్చిదిద్దే ఈ ప్రణాళిక, బీమాను కేవలం విక్రయ ప్రక్రియగా కాకుండా కుటుంబాలకు రక్షణనిచ్చే బాధ్యతాయుత సేవగా మలచడానికి దోహదపడుతోంది. సంస్థ యొక్క ‘కార్యంలో గౌరవం’ స్ఫూర్తితో రూపొందిన ఈ కార్యక్రమం తరగతి బోధన, ఇ-పాఠాలు, డిజిటల్ సాధనాలు, క్లెయిమ్ నిర్వహణ పాఠాలతో ఏకరీతిలో అమలవుతూ నగరాల నుంచి గ్రామాల వరకు ఆరోగ్య బీమా ప్రవేశాన్ని పెంచి దేశం లక్ష్యం చేసుకున్న ‘బీమా అందరికీ’ భావనను బలపరుస్తోంది.

## ఏఐ ప్లస్ కొత్త ల్యాప్‌ట్యాబ్ పరికరం విప్లవాత్మక ఆవిష్కరణ



ఐప్లస్ సంస్థ ల్యాప్‌టాప్ శక్తిని టాబ్లెట్ సౌలభ్యంతో కలిపిన ల్యాప్‌ట్యాబ్‌ను మూడు పరిమాణాల్లో ఆవిష్కరించి దేశంలోని విద్యార్థులు, సృజనాత్మకులు, వృత్తిపరుల కోసం ఒకే పరికరంలో చదువు, రూపకల్పన, వినోదం, పనితీరును అందించే నూతన యుగానికి నాంది పలికింది. 2026 తొలి త్రైమాసికంలో దేశవ్యాప్తంగా అందుబాటులోకి రానున్న ఈ పరికరం కీబోర్డు, స్టైలస్ అనుకూలతతో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మార్పు చెందుతు ప్రత్యేకంగా రూపొందిన ఎన్ఎక్స్‌ట్క్యూ వ్యవస్థ ద్వారా సంపూర్ణ కంప్యూటర్ మోడ్‌లో పలు విండోలు, పత్రాలు, దీర్ఘరచనలను సులభంగా నిర్వహించే సామర్థ్యాన్ని కల్పిస్తుంది. భద్రతను ప్రధానంగా భావించిన ఈ వ్యవస్థలో అనవసర ఫైలులు, గూఢ నిఘా లేకుండా వినియోగదారుడి డేటాపై పూర్తి నియంత్రణ ఉంటుంది. ఏఐ ప్లస్ ఎకోసిస్టమ్‌లో భాగమైన ఈ ల్యాప్‌ట్యాబ్ యువతకు అధిక పనితీరు, మెరుగైన రూపకల్పన, దీర్ఘకాల బ్యాటరీ వంటి ప్రయోజనాలను అందుబాటు ధరలో అందిస్తూ ప్రతిరోజు జీవితంలో సహజంగా కలిసిపోయే అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది.

## ఏస్ ఇంటర్నేషనల్ పోషక పదార్థాల విస్తరణకు భారీ పెట్టుబడి

ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ తన మొదటి సంస్థాగత నిధి సమీకరణలో గ్లోబల్ పెట్టుబడిదారుల నుండి 35 మిలియన్ డాలర్లు సమీకరించి కుప్పంలో ఆధునిక పోషకాహార-డెయిరీ పదార్థాల సమగ్ర తయారీ కేంద్రాన్ని స్థాపించేందుకు పునాది వేసింది. ఆసియాలో తొలిసారిగా పరిచయం కానున్న ఆధునిక సాంకేతికతతో ప్రత్యేకమైన, అధిక పనితీరున్న పోషక పదార్థాలను తయారు చేయగల ఈ కేంద్రం ఏస్‌కు వేగవంతమైన విస్తరణ, సరికొత్త ఉత్పత్తుల వైవిధ్యాన్ని సాధించేందుకు దోహదపడుతుంది. వ్యవసాయ పర్యావరణంలో ఉన్న ఈ ప్రాజెక్ట్ 40,000కి పైగా రైతులనుముఖ్యంగా మహిళలనుసమగ్ర భాగస్వామ్యాల ద్వారా ఆదరిస్తూ గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేస్తుంది. పోషక విజ్ఞానం, స్థిరత్వం, బాధ్యతాయుత సోర్సింగ్ మీద దృష్టి పెట్టిన ఏస్ సంస్థను అంతర్జాతీయ పెట్టుబడిదారులు బలంగా ప్రోత్సహించగా, 2030 నాటికి రైతు సరఫరా శ్రేణిని 80,000 మందికి పెంచే లక్ష్యంతో సంస్థ ప్రపంచ స్థాయిలో భారత పోషక విలువ గొలుసుకు కొత్త శక్తిని అందించనుంది.

## ఏస్యూస్ భారత్‌లో రెండో స్థానానికి ఎదిగిన నోట్‌బుక్ నేత

ఐడీసీ నివేదిక ప్రకారం 2025 మూడో త్రైమాసికంలో ఏస్యూస్ భారత్‌లో రెండవ అతిపెద్ద వినియోగదారుల నోట్‌బుక్ బ్రాండ్‌గా నిలిచి ఏడాది వారీగా 7% వృద్ధిని సాధించింది. దేశవ్యాప్తంగా 600కుపైగా జిల్లాల్లో చేరువవుతూ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను విస్తరించడం, రిటైల్ నెట్‌వర్క్‌ను బలపరచడం ద్వారా ఈ పురోగతి సాధ్యమైంది. ఏఐ ఆధారిత పీసీలు, గేమింగ్, వినియోగదారుల నోట్‌బుక్లు, డెస్క్‌టాప్‌లు, ఎఐఓ వంటి విభాగాల్లో నూతన ఆవిష్కరణలు, విభిన్న ప్రచారాలు వినియోగదారుల స్పందనను పెంచగా, విపణిలో ఎఐఓ విభాగం అగ్రస్థానాన్ని కొనసాగించింది. తేలికైన కోపైలట్+ పీసీగా జెన్‌బుక్ ఏ14ను పరిచయం చేయడం, ఆర్‌టిఎక్స్ 5000 సిరీస్‌లో దేశంలో మొదటి స్థానాన్ని సాధించడం సంస్థకు మరింత బలం చేకూర్చాయి. 320కుపైగా ప్రత్యేక దుకాణాలు, 20 ఆర్ఓజి స్టోర్లు, 5000ం మల్టీ-బ్రాండ్ కేంద్రాలు ద్వారా బలమైన రిటైల్ ఉనికి పెంచుకున్న ఏస్యూస్, ఈ-కామర్స్, క్విక్-కామర్స్ ద్వారా కూడా సరఫరాను విస్తరించింది. డిజిటల్ లెర్నింగ్, గేమింగ్ అనుభవాల కేంద్రాలుగా రిటైల్ టచ్‌పాయింట్లను మార్చి చిన్న నగరాల్లో యువ సృజనకారులను ప్రోత్సహిస్తూ బ్రాండ్ నిబద్ధతను పెంచింది. భారతీయ పీసీ మార్కెట్ రికార్డు స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో, 2026లో ఏఐ పీసీలు, ప్రీమియం ఆఫర్లపై దృష్టి పెట్టి ఏస్యూస్ మొదటి స్థానం కోసం సవాలు విసరడానికి సిద్ధమవుతోంది.

## హోండా అమేజ్ మూడో తరం భరత్ ఎన్‌సాప్‌లో ఐదు నక్షత్రాలు




మూడో తరం హోండా అమేజ్ భరత్ ఎన్‌సాప్ క్రాష్ పరీక్షల్లో పెద్దల రక్షణకు ఐదు నక్షత్రాలు, పిల్లల రక్షణకు నాలుగు నక్షత్రాలు సాధించి హోండా సురక్షా నిబద్ధతను మరింత బలపరిచింది. 2024లో విడుదలైన ఈ ఆధునిక కాంపాక్ట్ సెడాన్ 28.33/32 పాయింట్ల పెద్దల రక్షణ స్కోరు, 40.81/49 పాయింట్ల పిల్లల రక్షణ స్కోరుతో తన విభాగంలో అత్యంత సురక్షిత కార్లలో ఒకటిగా నిలిచింది. స్టైలిష్ రూపకల్పన, విశాలమైన ఇంటీరియర్, అధునాతన భద్రతా సాంకేతికతలతో ఆకట్టుకునే అమేజ్, హోండా సెన్సింగ్ ఆధారిత ఏడీఏఎస్‌ని అందించే దేశంలో అత్యంత అందుబాటు కారు కూడా. కోలిషన్ మిటిగేషన్, అడాప్టివ్ క్రూజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్ వంటి అనేక స్మార్ట్ రక్షణ వ్యవస్థలు, ఏసీఈ బాడీ స్ట్రక్చర్, ఆరు ఎయిర్‌బ్యాగులు, ఐఎస్ఓఫిక్స్, ఏబీఎస్-ఈబీడీ, వాహన స్థిరత్వ నియంత్రణ వంటి యాక్టివ్-పాసివ్ భద్రతా అంశాలు ఈ కాంపాక్ట్ సెడాన్‌ను మరింత నమ్మకమైనదిగా నిలబెడుతున్నాయి. 1.2 లీటర్ ఐ-విటెక్ ఇంజిన్‌తో సీవీటీ, మాన్యువల్ ఎంపికలు అందుబాటులో ఉండగా, మొదటిసారి కొనుగోలు దారులు, యువ కుటుంబాలు, వృత్తిపరులు ఈ కారును విశేషంగా ఆదరిస్తున్నారు.

## మదుపర్లలో అప్రమత్త ధోరణి సూచీలు స్థిరంగా ముగింపు

దేశీయ స్టాక్ మార్కెట్‌లో సూచీలు రోజంతా మోస్తరు పరిధిలో ఊగిసలాడి చివరికి ఫ్లాట్ ముగింపునకు చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో కనిపించిన ప్రతికూల సంకేతాలు, గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ పెరగడం వల్ల మార్కెట్లో ఒత్తిడి నెలకొంది. అలాగే అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోతపై ఉన్న అనిశ్చితి, దేశంలో వెలువడనున్న క్యూ2 జీడీపీ వివరాల ప్రభావంతో మదుపర్లు జాగ్రత్త వైఖరినే అవలంబించారు. సెన్సెక్స్ ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైనప్పటికీ తరువాత ఒత్తిడికి లోనై రోజంతా తగ్గుదలలోనే కొనసాగింది. చివరికి ఇది స్వల్ప నష్టంతో ముగిసింది. నిఫ్టీ కూడా చిన్న పతనంతోనే సుమారు 26,200 పైన స్థిరపడింది. రూపాయి-డాలర్ మారకం విలువలోనూ అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం ప్రతిఫలించి, రూపాయి కొద్దిగా బలహీనత చూపించింది.

సెన్సెక్స్ 30 కంపెనీల్లో పవర్‌గ్రిడ్, ఎటెర్నల్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టపోగా, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, కోటక్ బ్యాంక్, ఎస్‌బీఐ, హిందుస్థాన్ యూనిలీవర్ లాభపడ్డాయి. అంతర్జాతీయ



విపణిలో బ్రెంట్ క్రూడ్ ధరలు 62 డాలర్ల వద్ద, బంగారం ధరలు 4176 డాలర్ల వద్ద కొనసాగడం కూడా మార్కెట్ భావజాలంపై ప్రభావం చూపింది.

## స్విగ్గీ భారత ఆహార సేవల పెరుగుదలపై కీలక విశ్లేషణ

స్విగ్గీ-కెర్నీ సంయుక్తంగా విడుదల చేసిన ‘హౌ ఇండియా ఈట్స్ 2025’ నివేదిక ప్రకారం భారత ఆహార సేవల మార్కెట్ 2030 నాటికి భారీగా విస్తరించి 125 బిలియన్ డాలర్లను దాటనుండగా, వ్యవస్థీకృత విభాగం అసంఘటిత విభాగం కంటే రెండింతలు వేగంగా ఎదిగి మొత్తం వృద్ధిలో 60%కుపైగా వాటాను అందుకోనుంది. పెరుగుతున్న ఆదాయాలు, డిజిటల్ వినియోగం, సౌలభ్యంపై ఆకర్షణ వంటి అంశాల నేపథ్యంతో వినియోగదారులు కొత్త రకాల వంటకాలను ఎక్కువగా ఆరాధిస్తూ ఆరోగ్యం మరియు రుచికరత అనే ద్వంద్వ ధోరణులను ఏకకాలంలో అనుసరిస్తున్నారు. అర్ధరాత్రి ఆర్డర్లు వేగంగా పెరగడం, ఆరోగ్యకర భోజనాలపై అధిక ఆసక్తి, ప్రాంతీయ వంటకాలైన గోయన్, బీహారీ, పహారీ వంటి వాటి పునరుద్ధరణ, అలాగే కొరియా, వియత్నాం వంటి గ్లోబల్ వంటకాల విస్తృతి భారత రుచుల భవిష్యత్తును మరింత సమృద్ధిగా మలుస్తున్నాయి. చాయ్, షర్బత్ వంటి స్థానిక పానీయాల వేగవంతమైన పెరుగుదల, బోబా టీ, మాచా టీపై పెరిగిన ఆసక్తి, సోషల్ మీడియా ప్రభావంతో సుశి, టాకోస్, కొరియన్ బార్బిక్యూ వంటి వంటకాలు సాధారణ దినసరి ఎంపికలుగా మారుతున్నాయి. స్పీడ్‌పై అంచనాలు పెరగడంతో స్విగ్గీ బోల్ట్ వంటి 10 నిమిషాల డెలివరీ సేవలు ప్రధాన స్థానాన్ని దక్కించుకుంటుండగా, క్యూఎస్ఆర్‌లు, క్లౌడ్ కిచెన్లు వేగవంతమైన వార్షిక వృద్ధిని సాధిస్తున్నాయి. మెట్రోలకు బయట రెండు రెట్లు పెరుగుతున్న డైనింగ్-అవుట్, జెన్‌జడ్ వినియోగదారుల వినూత్న అభిరుచులు, రెస్టారెంట్ల డిజిటల్ మార్కెటింగ్ ఆధారిత వ్యూహాలు, ఈ-కామర్స్ శైలిలో రూపుదిద్దుకుంటున్న ఫుడ్ డెలివరీ ప్యాకేజింగ్‌అన్నీ కలిమిభారత ఆహార సేవలను వచ్చే దశాబ్దంలో మరింత శక్తివంతమైన, విభిన్నమైన దిశలో నడిపిస్తున్నాయి.

## ఏషియన్ పెయింట్స్ ఎక్స్‌పీరియన్షియల్ స్టోర్ల ప్రారంభం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఏషియన్ పెయింట్స్ ఇప్పుడు తెలంగాణ, ఏపీ లో డిజైన్ ఆధారిత ఎక్స్‌పీరియన్షియల్ స్టోర్లతో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఈ రెండు రాష్ట్రాలలో ఐదు కలర్ ఐడియాస్ షోరూమ్లు, 23 కలర్ క్యూబ్ షాప్-ఇన్-షాప్ కాన్సెప్టులతో మొత్తం 28 నూతన ఎక్స్‌పీరియన్షియల్ స్టోర్లను ప్రారంభించింది. ఇంటి అలంకరణ, పెయింటింగ్ అవసరాలన్నీ ఒకేచోట అందించేందుకు ఇవి రూపొందించబడ్డాయి. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ ఎండీ, సీఈఓ అమిత్ సింగిల్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఇప్పటికే 44 స్టోర్లు ఉన్నాయన్నారు. తాజా విస్తరణలో తెలంగాణలోని సిద్దిపేట, బోధన్, భైంసా, అల్వాల్ ప్రాంతాలు, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, తణుకు, మార్టూరు, వైజాగ్, విజయనగరం ప్రాంతాలకు స్టోర్లు వచ్చాయన్నారు. దీంతో ప్రజలు ప్రీమియం డెకర్ సొల్యూషన్ల కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. స్థానిక అభిరుచులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల కోసం ట్రాక్టర్ ఎమల్షన్, ఏస్ ఎమల్షన్‌ల స్పెషల్ ఎడిషన్ రీజినల్ ప్యాక్స్‌ను కూడా ప్రవేశపెట్టామన్నారు. ఇక్కడ ఉన్న కన్సల్టేషన్ లాంజ్‌లలో ట్రెయిన్డ్ కలర్ నిపుణులు కస్టమర్లకు వారి గదులను 3డీలో విజువలైజ్ చేసి చూపుతారన్నారు. ఇక్కడ కస్టమర్లు మూడు వేలకు పైగా పెయింట్ షేడ్స్, డిజైనర్ టెక్చర్లు, వాల్‌పేపర్లు పరిశీలించవచ్చన్నారు. ఈ స్టోర్లలో వివిధ పెయింట్ ఫినిష్‌లు, టెక్చర్లు, వాల్‌పేపర్లు వివిధ బడ్జెట్‌లకు సరిపడ ఎంపికలు అందుబాటులో ఉంటాయన్నారు. వినియోగదారులకు టచ్-అండ్-ఫీల్ అనుభవంతో కూడిన ఆకర్షణీయమైన అనుభవాన్ని ఇవి అందిస్తాయని తెలిపారు. కలర్ క్యూబ్ స్టోర్లు, ఏషియన్ పెయింట్స్ ఆసియాన్ కలర్ ఆలోచనలు , ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హోమ్స్ పెయింటింగ్ సర్వీసెస్‌ను ప్రధానంగా ప్రోత్సహిస్తాయన్నారు. దీని ద్వారా ట్రెయిన్డ్



పెయింటర్ల ద్వారా ప్రొఫెషనల్ వర్క్, గ్యారంటీడ్ టైమ్‌లైన్స్‌తో అందించబడుతుందన్నారు. ఈ కాన్సెప్ట్ ప్రీమియం ఉత్పత్తులు, సేవలను విస్తృత రిటైల్ నెట్వర్క్‌లో వినియోగదారులకు మరింత చేరువ చేస్తూ.. తమ ఇళ్ల కోసం సమగ్ర నిర్ణయాలు తీసుకునేలా చేస్తుందన్నారు. ఈ అనుభవ కేంద్రాల ద్వారా ఏషియన్ పెయింట్స్ స్థానిక డీలర్లు, కాంట్రాక్టర్లు, కళాకారుల నైపుణ్యాన్ని పెంపొందిస్తోందన్నారు. వీరికి అధునాతన పరికరాలు అందించడం పని నాణ్యతను మరింత మెరుగుపరచడం చేస్తుందన్నారు.

## స్థానిక స్వరాలు, ఫాంట్లతో క్రియేటర్ల ఇన్‌స్టాగ్రామ్‌లో గ్లోబల్



మెటాకు భారతదేశం ప్రాముఖ్యతను తెలియజేసేందుకు, క్రియేటర్లు కొత్త ప్రేక్షకులను చేరుకునేందుకు అవకాశాలను మరింత విస్తరించేందుకు ఇన్‌స్టాగ్రామ్ నేడు రెండు కొత్త అప్‌డేట్లను ప్రకటించింది. వీటిలో ఐదు కొత్త భారతీయ భాషలకు మెటా ఎఐ వాయిస్ అనువాదాల విస్తరణ, ఎడిట్‌లలో కొత్త భారతీయ ఫాంట్‌లను పరిచయం ఉన్నాయి.

రాబోయే నెలల్లో, ప్రజలు ఐదు కొత్త భారతీయ భాషలలో రీల్‌లను అనువదించేందుకు మెటా ఎఐని ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటుందని ఇన్‌స్టాగ్రామ్ వెల్లడించింది. ఇది భారతదేశం అంతటా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మరింత వినోదాత్మక కంటెంట్‌ను కనుగొనడంలో వినియోగదారులకు సహాయపడుతుంది. ఇన్‌స్టాగ్రామ్ సృష్టికర్తలు తమ రీల్స్‌ను ఇంగ్లీష్, హిందీ, స్పానిష్ మరియు పోర్చుగీస్‌లకు డబ్ చేసి లిప్-సింక్ చేసే సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ద్వారా వారు ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మందిని చేరుకోగలుగుతారు. అదే సామర్థ్యం త్వరలో బెంగాలీ, తమిళం, తెలుగు, కన్నడ మరియు మరాఠీలలో అందుబాటులో ఉంటుంది, క్రియేటర్లు తమ రీల్స్‌ను మార్చడానికి మెటా ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటుంది. దీనితో అవి ప్రపంచంలోనే ఎక్కువగా మాట్లాడే కొన్ని భాషలలో ధ్వనించేలా, అనర్గళంగా కనిపించేలా చేస్తాయి.

ఇది వారు మరింత ప్రపంచ ప్రేక్షకులను చేరుకునేందుకు, అంతర్జాతీయంగా అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది. ఆన్ చేసినప్పుడు, ఈ సాధనం క్రియేటర్ స్వరం ధ్వని, టోన్‌ను సంరక్షిస్తుంది. తద్వారా అనువాద రీల్స్ ప్రామాణికమైనవిగా అనిపిస్తాయి. సృష్టికర్తలు లిప్-సింకింగ్ ఫీచర్‌ను కూడా ప్రారంభించవచ్చు. ఇది అనువాద ఆడియోను వారి నోటి కదలికలకు సమకాలీకరిస్తూ, సహజ వీక్షణ అనుభవాన్ని సృష్టిస్తుంది.

ఎడిట్‌లలో అందుబాటులో ఉన్న తెలుగు, ఇతర కొత్త భారతీయ ఫాంట్‌లు ఇన్‌స్టాగ్రామ్ ఎడిట్‌లలో కొత్త భారతీయ ఫాంట్‌లను ప్రవేశపెట్టినట్లు ప్రకటించింది. దీనితో క్రియేటర్లు హిందీ, మరాఠీ, బెంగాలీ, అస్సామీ వంటి భాషల్లో దేవనాగరి మరియు బెంగాలీ-అస్సామీ స్క్రిప్ట్‌లతో టెక్స్ట్, క్యాప్షన్‌లను స్టైల్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ అప్‌డేట్ రాబోయే రోజుల్లో ఆండ్రాయిడ్ వినియోగదారులకు అందుబాటులోకి వస్తుంది.

కొత్త ఫాంట్‌లను ఉపయోగించడానికి, క్రియేటర్లు వారి ఎడిటింగ్ టైమ్‌లైన్‌లోని దిగువ టూల్స్ ట్రేలో “టెక్స్ట్” వెళ్లవలసి ఉంటుంది. పరికరం ఇప్పటికే దేవనాగరి లేదా బెంగాలీ-అస్సామీ లిపిలలో ఉంటే, ఈ ఫాంట్‌లు ఫాంట్ ట్యాబ్‌లో డిఫాల్ట్‌గా ఉంటాయి. లేకపోతే, భాష వారీగా ఫాంట్‌లను ఫిల్టర్ చేయడానికి “అన్ని ఫాంట్‌లు” ట్యాబ్‌పై కొద్దిగా క్రిందికి స్వైప్ చేయండి. ఈ కొత్త అప్‌డేట్లు గత నెలలో ప్రవేశపెట్టిన క్రియేటర్-కేంద్రీకృత లక్షణాల శ్రేణిని అనుసరిస్తాయి.

## భవిష్యత్ ఆరోగ్యం నేటి మెనింజైటిస్ టీకాకరణపై ఆధారపడుతోంది

### డా. డి. వి. ప్రియాంక, పీడియాట్రీషియన్ , నెస్ట్ చిల్డ్రెన్ క్లినిక్

విశాఖపట్నం, 28 నవంబర్ 2025: మెనింజైటిస్, సాధారణంగా బ్రెయిన్ ఫీవర్ అని కూడా పిలువబడే ఈ వ్యాధి, టీకాతో నివారించగల తీవ్రమైన సంక్రమణ. ఇది ముఖ్యంగా పిల్లల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. మెనింజైటిస్ అవేర్‌నెస్ ఇనిషియేటివ్ ఈ వ్యాధి గురించి అవగాహన పెంచడం, తొందరగా గుర్తించడం మరియు టీకాల ద్వారా నివారణ యొక్క ప్రాణరక్షక సామర్థ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్లోబల్ స్థాయిలో ఈ వ్యాధిని పూర్తిగా ఎదుర్కొనే ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్తోంది.

ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సుమారు 25 లక్షల కేసులు నమోదవుతున్నాయి. వీరిలో మరణించే వారికి దగ్గరగా 70% మంది ఐదేళ్ల లోపు పిల్లలు ఉంటారు. మెనింజైటిస్ లేదా బ్రెయిన్ ఫీవర్ అనేది మెదడు మరియు వెన్నెముకను కప్పి ఉంచే పొరలు (మెనింజీస్) వాపు చెందడం వల్ల కలిగే వ్యాధి. ఇది సాధారణంగా బ్యాక్టీరియా, ఫంగస్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది. 3 మెనింజైటిస్ లక్షణాలు వ్యాధి కారణం, దాని తీవ్రత (తీవ్రమైనది, ఉపతీవ్రం లేదా దీర్ఘకాలికం), మెదడు భాగస్వామ్యం (మెనింగో-ఎన్సెఫలైటిస్) మరియు ఇతర సమస్యల (ఉదాహరణకు సెప్సిస్) ఆధారంగా భిన్నంగా ఉంటాయి. సాధారణ లక్షణాలు: మెడ గట్టిపడటం, జ్వరం, అయోమయం లేదా చైతన్యం తగ్గడం, తలనొప్పి, మలబద్ధకం, వాంతులు. 3 అరుదుగా కనిపించే లక్షణాలు: పాలిసులు (సీజర్స్), కోమా, అలాగే వినికిడి/దృష్టి లోపం, జ్ఞాపకశక్తి సమస్యలు, అరచేతులు/కాలుల్లో బలహీనత వంటి నర సంబంధ సమస్యలు.

భారతదేశం, మెనింజైటిస్‌కు సంబంధించిన మరణాల పరంగా ప్రపంచంలో ముందున్న మూడు దేశాలలో ఒకటి. అక్యూట్ బ్యాక్టీరియల్ మెనింజైటిస్‌కు కారణమయ్యే మూడు రకాల పాతోజెన్లలో, నైసీరియా మెనింజిటిడిస్ చికిత్స ఉన్నా 15% వరకు, చికిత్స లేకపోతే 50% వరకు కేస్ ఫాటాలిటీ రేట్ కలిగిస్తుంది. భారతదేశంలో 2 ఏళ్ల లోపు పిల్లల్లో ఈ బ్యాక్టీరియా కారణంగా వచ్చే అక్యూట్ బ్యాక్టీరియల్ మెనింజైటిస్ కేసులు పెరుగుతున్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి.

నెస్ట్ చిల్డ్రెన్ క్లినిక్, విశాఖపట్నం పీడియాట్రీషియన్ డా. డి. వి. ప్రియాంక గారు తెలిపారు:

“మెనింజైటిస్ విషయంలో, టీకాలు ప్రధానమైన నిరోధక సాధనం. బలహీన రోగనిరోధక శక్తి ఉన్న పిల్లలు, విద్యార్థులు వంటి హై-రిస్క్ గ్రూపులు తప్పనిసరిగా టీకాలు తీసుకోవాలి. వ్యక్తిని రక్షించడం అంటే కుటుంబాన్ని మరియు సమాజాన్ని రక్షించడం.”ఈ ప్రమాదకరమైన వ్యాధిని నివారించడానికి, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఎపి) 9-23 నెలల వయసున్న పిల్లలకు 2-డోస్ టీకా షెడ్యూల్‌ను, అలాగే 2 సంవత్సరాల పైబడిన ప్రమాదంలో ఉన్న పిల్లలకు ఒకే డోస్ టీకా ఇవ్వాలని సూచిస్తోంది. “మీ పిల్లవాడు/పిల్ల 9 నెలల వయసు దాటితే, ఇన్వేసివ్ మెనింజోకోకల్ డిసీజ్‌కి వ్యతిరేకంగా టీకా పొందడం తప్పనిసరి.”



## ముత్తూట్ మైక్రోఫిన్ ఎన్సీడీల ద్వారా నిధులు సేకరణ

ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ డిసెంబర్ 2025 మరియు జనవరి 2026లో రేటెడ్, సెక్యూర్డ్, లిస్ట్ అయిన నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్స్ (ఎన్సిడిలు) ద్వారా రూ. 450 కోట్ల నిధులు సేకరించనుంది. 9.70%-9.95% వార్షిక కూపన్ రేట్లు అందించే ఈ ఎన్సిడిలు 24 నెలల మరియు 36 నెలల పదవీకాలాలతో, నెలవారీ వడ్డీ చెల్లింపులతో ఇన్వెస్టర్లకు స్థిర ఆదాయాన్ని అందిస్తాయి. మొత్తం 6 ట్రాంచీలలో, ఒక్కో ట్రాంచీ రూ. 75 కోట్లు, రెండు దశల్లో రూ. 225 కోట్లు ప్రతిదశలో సేకరించబడతాయి. ఎన్సిడిలు “క్రిసిల్ ఎం/పాజిటివ్” రేటింగ్ తో రేటింగ్ పొందినవి, కంపెనీ రిసీవబుల్స్ పై మొదటి స్థాయి హక్కుతో సెక్యూరిటీ కవర్ 1.05xతో బాకప్ కలిగి ఉంటాయి. ఈ ఫండ్ల మైక్రోఫైనాన్స్ విభాగంలో రుణకట్టుబాటును పెంచడానికి, దేశవ్యాప్తంగా విస్తరణలో, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, రుణ రీపేమెంట్, మరియు సాధారణ కార్పొరేట్ అవసరాలను మద్దతు ఇవ్వడానికి ఉపయోగిస్తారు. ఎన్సిడిలు బిఎస్ఇలో లిస్ట్ చేయబడతాయి, ఇన్వెస్టర్లకు లిక్విడిటీ సౌలభ్యం అందించబడుతుంది.

## క్యూఇ కాన్‌క్లేవ్‌లో ఏఐ నమ్మకాన్ని పెంచిన వాలిడ్‌ఏఐట్ ఆవిష్కరణ

క్యూఇ కాన్‌క్లేవ్ 2025 హైదరాబాద్‌లో 400కి పైగా సంస్థల నుంచి వచ్చిన 850మంది పరిశ్రమ నేతలను ఏకం చేస్తూ ఏఐ యుగంలో నమ్మకాన్ని ఇంజినీరింగ్‌గా నిర్మించాల్సిన అవసరాన్ని ప్రధానాంశంగా ప్రతిపాదించింది. క్వాలిజీల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్ఐఎస్టీ ఏఐ రిస్క్ మేనేజ్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్, ఐఎస్ఓ/ఐఇసి 42001 ప్రమాణాలతో సమన్వయంగా రూపొందించిన వాలిడ్‌ఏఐట్ అనే నూతన ఏఐ తనిఖీ-నమ్మక నిర్ధారణ వ్యవస్థను విడుదల చేశారు. ఎంటర్‌ప్రైజ్ ఏఐ పైప్లైన్లలో నేరుగా నమ్మక ధృవీకరణను ప్రవేశపెట్టి భద్రత, న్యాయం, వివరణాత్మకతను ఎలా సాధించవచ్చో ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా చూపించారు. టెస్ట్ ఆటోమేషన్ నుంచి ట్రస్ట్ ఆటోమేషన్ వైపు క్యూఇ పరిణామాన్ని సూచించిన ఈ కాన్‌క్లేవ్‌లో నమ్మక ఇంజినీరింగ్, ఏజెంటిక్ క్వాలిటీ, అనుభవం-వ్యాపార విలువ, హైపర్‌స్కేల్ ఇంజినీరింగ్ వంటి అంశాలపై కీలక ప్రసంగాలు, చర్చలు జరిగాయి. సంస్థలకు ఇక భరోసా మాత్రమే కాకుండా ధృవపరచదగిన నమ్మకం అవసరమని పరిశ్రమ నేతలు పునరుద్ఘాటించగా, భవిష్యత్ క్యూఇ మానవ టెస్టర్ల నుంచి నమ్మక ఇంజినీర్ల వైపు మారుతుందని ముగింపు కీలక ప్రసంగంలో హైలైట్ చేశారు. 2026లో మరింత విస్తృతమైన ఏజెంటిక్ ధృవీకరణ, నమ్మక కేంద్రీకృత ఏఐ ఇంజినీరింగ్‌పై తదుపరి కాన్‌క్లేవ్ జరగనుంది.

## గోద్రెజ్-అటిపికల్ అద్వాంటేజ్ చేత మొదటి పరిధి ఉపకరణం



గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ (జిసిపిఎల్) మరియు అటిపికల్ అద్వాంటేజ్ సంయుక్తంగా భారత్‌లోని తయారీ పరిశ్రమలో అంగవైకల్యుల ఉద్యోగావకాశాలను పెంచే ‘వర్క్ డాట్ ఇన్‌క్లూజ్’టూల్‌కిట్ని ప్రారంభించాయి. ముంబైలో జరిగినతయారీ సదస్సులో ఉపాధి 2025లో పరిశ్రమ నేతలు, విధాన నిర్ణాయకులు, సామాజిక ప్రతినిధులు కలిసి అంగవైకల్యుల సమగ్ర సమానత్వం, జాబ్ మ్యాపింగ్, ప్రాప్తి తనిఖీ, వర్క్‌ఫ్లో మార్పులు, ఇండియన్ సైన్ లాంగ్వేజ్ (ఐఎస్ఎల్) పదకోశాలు, మరియు వాస్తవ వ్యాపార ఉదాహరణల ద్వారా అమలు దశలలో మార్గనిర్దేశక మార్గాన్ని అందించే ఈ టూల్‌కిట్ను సమక్షించారు. జిసిపిఎల్ మలాన్‌పూర్ (మధ్యప్రదేశ్) మరియు చెంగల్పట్టు (తమిళనాడు) ప్లాంట్‌లలో ఇప్పటికే అంగవైకల్యులతో పలు ఉద్యోగాలు సృష్టించి, సమర్థత, సాంకేతిక శిక్షణ, ఐఎస్ఎల్ మాడ్యూల్స్‌ను శిక్షణ వ్యవస్థలో చేర్చడం ద్వారా సమానత్వాన్ని వ్యాపార సామర్థ్యానికి అనువదించడం చూపించాయి. ఈ టూల్‌కిట్ ద్వారా పరిశ్రమకి అంగవైకల్యుల చేర్చింపును కేవలం సామాజిక బాధ్యత కాకుండా వ్యూహాత్మక వ్యాపార ప్రయోజనంగా మార్చే మార్గాన్ని అందిస్తుంది.

## ఒమ్నిసైన్స్ క్యాపిటల్ కొత్త పోర్ట్ఫోలియో సేవలు




హైదరాబాదు, నవంబర్ 29, 2025: 10 బిలియన్ రూపాయల ఆస్తులను నిర్వహిస్తున్న ఒమ్నిసైన్స్ క్యాపిటల్ తన శాస్త్రీయ ఇన్వెస్టింగ్ ఫ్రేమ్‌వర్క్ ఆధారంగా పోర్ట్ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసులు (పిఎంఎస్) ప్రారంభించింది. ప్రారంభ సంవత్సరం 250 కోట్లు, మూడు సంవత్సరాల్లో 1000 కోట్లు ఓయుఎం లక్ష్యంగా నిర్ణయించింది. 22 ప్రాథమిక స్ట్రాటజీలను సంస్థ స్వంత మూలధనంతో ప్రారంభించి వినియోగదారుల నమ్మకాన్ని పొందింది. శాస్త్రీయ పెట్టుబడి విధానం సురక్షతను సాధించడం ద్వారా అసలు అల్ఫాను పొందే లక్ష్యంతో మార్కెట్ సైకిళ్లలో స్థిరమైన రాబడిని కలిగిస్తుంది. పిఎంఎస్లో మూడు ఉత్పత్తి వర్గాలను అందిస్తుంది: ,ఓమ్నిక్రెస్ట్ (స్థాపనాత్మక వ్యూహాలు), ,ఓమ్ని అనివార్యమైన (అనుసరణ లేని వృద్ధి రంగాలలో శాస్త్రీయ పెట్టుబడులు),ఓమ్ని సంస్థాగత (సంస్థల కోసం ప్రత్యేక అనుకూల పరిష్కారాలు). ,ఓమ్నిఅనివార్యమైన ప్రధాన ఆవిష్కరణగా, భారతీయ ఆర్థిక మార్పులో పాల్గొని, వినియోగదారులకు అసంబంధ అవకాశాల ద్వారా ఆల్ఫా సృష్టించే అవకాశాన్ని ఇస్తుంది.

## సామ్‌సంగ్ యువత కోసం రిటైల్ నైపుణ్య శిక్షణ విస్తరణ




సామ్‌సంగ్ ఇండియా ‘దోస్ట్ సేల్స్’ కార్యక్రమాన్ని విస్తరించి 9,400 యువతకు రిటైల్ రంగంలో నైపుణ్య శిక్షణ అందిస్తోంది. ఈ 5 నెలల శిక్షణలో 120 గంటల ఆన్‌లైన్ క్లాస్ రూమ్ మోడ్యూల్, 60 గంటల ప్రాక్టికల్ ట్రైనింగ్ ద్వారా విద్యార్థులు కస్టమర్ ఇంటరాక్షన్, సేల్స్ ఫండమెంటల్స్, ఉత్పత్తి పరిజ్ఞానం, స్టోర్ ఆపరేషన్స్ మరియు సర్వీస్ ఎక్సలెన్స్ లో నైపుణ్యాలు పొందుతారు. శిక్షణ తర్వాత, అర్హత సాధించినవారికి ప్రభుత్వ గుర్తింపు పొందిన నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్స్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్.ఎస్.క్యూ.ఎఫ్.) సర్టిఫికేట్ లభించి, వీరు భారత్‌లోని ఆర్గనైజ్డ్ రిటైల్ వ్యవస్థలో దీర్ఘకాలిక ఉద్యోగ అవకాశాలు పొందగలరు. ఈ కార్యక్రమం సమాజంలోని విస్తృత పూర్వప్రత్యేకతలతో ఉన్న యువతను సాధికారత కల్పిస్తూ, ఇంక్లూజివ్, సుస్థిర ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది.

## భారత గిగ్ వర్కర్స్ కోసం పెద్ద ప్లాట్‌ఫారమ్‌ల లాభాలు

భారత గిగ్ ఆర్థిక వ్యవస్థలో పెద్ద రిటైల్, ఈ-కామర్స్ సంస్థలు గిగ్ వర్కర్స్ సంక్షేమాన్ని పెంపొందిస్తూ, కొత్త శ్రామిక కోడ్స్ ద్వారా గిగ్ ఉద్యోగుల జీవితాలను మెరుగుపరుస్తున్నాయి. అమెజాన్, ఢిల్లీవరీ, రిలయన్స్ రిటైల్ వంటి కంపెనీలు పద్ధతిగత ఆదాయ మోడల్స్, సురక్షిత టెక్నాలజీ, సామాజిక భద్రతా వ్యవస్థలతో ఉద్యోగులకు స్థిరమైన అవకాశాలు కల్పిస్తున్నాయి. భారతదేశాన్ని శక్తివంతం చేయండి అధ్యయనం ప్రకారం ప్రదర్శన వర్కర్ కుటుంబాలలో 70% మంది పెరిగిన చెల్లించదగిన ఆదాయాన్ని పొందుతున్నారు. మహిళల భాగస్వామ్యం పెరిగినది, శిక్షణ, కెరీర్ రైజ్ మార్గాలు అందుబాటులో ఉన్నాయి, మరియు సురక్షా చర్యలు మెరుగుపడుతున్నాయి. గిగ్ సంక్షేమం, అర్హతలు, మరియు సమయోచిత విధానాలను బలోపేతం చేయడానికి పెద్ద సంస్థలు, పాలిసీమేకర్స్, వర్కర్స్ మధ్య సహకారం కీలకం. విదేశీ యూనియన్ల ఒత్తిడులు స్థానిక అవసరాలను అర్థం చేసుకోకుండా ప్రదర్శన ఉద్యోగుల జీవితాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 17వ రక్తదానం డ్రైవ్




హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ డిసెంబర్ 5, 2025న 17వ వార్షిక రక్తదానం కార్యక్రమాన్ని నిర్వహించనుంది, ఇది పరివర్తన్ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగం. దేశవ్యాప్తంగా 1,100ంస్టాడ్లెన్లో ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5:30 వరకు డ్రైవ్ జరుగుతుంది. ఉద్యోగులు, కస్టమర్లు, ఫోర్స్ సభ్యులు, విద్యార్థులు, సామాజిక సభ్యులు పాల్గొంటారు. రక్తదానం ద్వారా జీవాలను రక్షించడం, సమాజంలో ఆరోగ్యపరమైన బాధ్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా ఉంది. 2007 నుంచి ప్రారంభమైన ఈ డ్రైవ్ 88 కేంద్రాల నుండి 4,385 యూనిట్లతో ప్రారంభమై, 2024లో 5,533 శిబిరాల ద్వారా 3.38 లక్షల యూనిట్ల రక్త సేకరణకు చేరుకుంది. దాతలు 18%-%60 ఏళ్ళ మధ్య ఆరోగ్యంగా ఉండాలి, మూడు నెలలలో ఒకసారి మాత్రమే రక్తం దానించాలి, తగిన భోజనం తీసుకోవాలి, తక్కువ తగ్గులు మరియు వైద్య పరీక్షల తర్వాత మాత్రమే రక్తం ఇవ్వగలరు. ఇచ్చుకురయినవారు ఎటువంటి శిబిరానికి వెళ్లి రక్తదానంలో పాల్గొనవచ్చు, అన్ని వివరాలు హెచ్డీఎఫ్సీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.



“వినడం అనేది నిశ్శబ్దమైన ప్రభావం.”
- మీరా సొలేస్



“వైఫల్యం కేవలం పాండిత్యం కోసం ఒక రిహార్సల్.”
- రాఫెల్ క్రేన్



“మీరు స్పష్టతను కనుగొనలేరు మీరు దానిని చెక్కారు.”
- హెన్రిట్టా వేల్



# “ఆపరేషన్ సుదర్శన్‌చక్ర' దేశానికి ‘భద్రత వలయం

● ‘నయా భారత్' ఎవరికీ తలవంచదు ●ఉగ్ర దాడులు తరువాత ప్రతీకారం తీర్చుకోని ప్రభుత్వం కాదు మాది
● దశాబ్ధకాలంలో జాతీయ భద్రతను బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నాం ● ఉడుపిలో మోడీ రోడ్ షో
●శ్రీ కృష్ణ మఠం లక్ష కంఠ గీత పారాయణంలో పాల్గొన్న ప్రధాని

ఉడిపీ : నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, దేశ పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఉగ్రదాడుల తర్వాత, ఎలాంటి ప్రతీకారం తీర్చుకోకుండా నిర్లిప్తంగా ఉండేవని విమర్శించారు. “ఆపరేషన్? సుదర్శన్? చక్ర” దేశానికి ‘భద్రత వలయాన్ని' అంది స్తుందని, ఎవరైనా శత్రువులు భారత్?పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే, వారిని సర్వనాశనం చేస్తుందని అన్నారు. కర్ణాటకలోని ఉడిపిలో జరిగిన లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.
ఈ ఏడాది ఎర్రకోట నుంచి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో, ప్రధాని మోదీ ‘సుదర్శన చక్ర మిషన్'?ను ప్రకటించారు. రానున్న దశాబ్ధకాలంలో భారత జాతీయ భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మిషన్?ను ప్రారంభించామని స్పష్టం చేశారు. కాగా, ఉడిపిలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, “శ్రీకృష్ణుడు యుద్ధభూమిలో గీతా ప్రబోధం చేశాడు. శాంతి, సత్యాన్ని పునరుద్ధరించడానికి దుర్మార్గులైన శత్రువులను అంతం చేయడం ముఖ్యమని భగవద్గీత మనకు బోధిస్తుంది. ఇది జాతీయ భద్రత విధానానికి చెందిన సారాంశం. మనం వసుదైవ కుటుంబం అని నమ్ముతాం. ‘ధర్మో రక్షతి రక్షితః' అనే మంత్రాన్ని పఠిస్తాం. అందుకే ఎర్రకోట నుంచి మేము శ్రీకృష్ణుని సందేశంతో మిషన్ సుదర్శన చక్రను ప్రకటించాం. దీని ద్వారా శత్రువులు మన దేశంలో చొరబడకుండా భద్రతా వలయాన్ని నిర్మించాం. ఒకవేళ శత్రువు దాడి చేయడానికి ధైర్యం చేస్తే, మన సుదర్శన చక్రం వారిని నాశనం చేస్తుంది” అని అన్నారు. పాక్ ముష్కరులు పహల్గాం దాడి చేసిన తర్వాత, ప్రతీకారం తీర్చుకోవాలనే దృఢ సంకల్పంతో మన దేశం ఆపరేషన్? సిందూర్ చేపట్టిందని మోదీ పేర్కొన్నారు. “పహల్గాం ఉగ్రదాడిలో మన కర్ణాటకకు చెందిన సోదరులు, సోదరీమణులు బాధితులయ్యారు. మునుపటి ప్రభుత్వాలు ఉగ్రదాడుల తర్వాత ఎలాంటి ప్రతీకార దాడులు చేయలేదు. కానీ ఇది సరికొత్త భారతదేశం. శాంతిని ఎలా స్థాపించాలో, దానిని ఎలా కాపాడాలో మాకు తెలుసు. అందుకే మా ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీనిని దేశం మొత్తం చూసింది” అని మోదీ పేర్కొన్నారు. పాక్? ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్?లోని పహల్గాంలోకి చొరబడి హిందూ



పురుషులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించారు. దీనితో భారత్? మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్?, పీవోకేల్లోని ఉగ్రస్థావరాను మట్టుబెట్టి, అనేక మంది ముష్కరులను హతమార్చిన విషయం తెలిసిందే. ఇక, కర్ణాటకలో చేపట్టిన లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో విద్యార్థులు, సాధువు లు, పండితులు, వివిధ రంగాలకు చెందిన పౌరులు సహా లక్ష మందికి పైగా పాలొ ్గన్నారు. వీరందరూ భగవద్గీతను పారాయణం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కృష్ణమందిరి ముందున్న సువర్ణ తీర్థ మండపాన్ని ప్రారంభించారు. పవిత్రమైన కనకన కిండి (కిటికీ ) కోసం బంగారు కవచాన్ని అంకితం చేశారు. వాస్తవానికి ఈ కిటికీ ద్వారానే కనకదాసు నేరుగా శ్రీకృష్ణుని దివ్యదర్శనం చూశాడని భక్తులు నమ్మకం.

# డిసెంబర్ 4న భారత్‌కు పుతిన్

● రెండు రోజులు ఇండియాలోనే! ● కీలక ఒప్పందాలు జరిగే అవకాశం



న్యూఢిల్లీ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారు అయ్యింది. డిసెంబర్ 4, 5 తేదీల్లో పుతిన్ భారత్?లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో పుతిన్ 23వ ఇండియా%-%రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. పుతిన్ భారత పర్యటన రెండు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని ఎంఈఏ పేర్కొంది. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తోన్న సమయంలో పుతిన్ రాక ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలు జరిగే అవకాశం**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఆయన మన దేశంలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మోదీ-పుతిన్ ద్వైపాక్షికంగా భేటీ కానున్నారు. ఆయన గౌరవార్థం భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. పుతిన్ పర్యటనలో భాగంగా ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. రష్యా ఆర్థిక వ్యవస్థకు భవన నిర్మాణం, ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్, జౌళి రంగాల్లో నిపుణుల కొరత ఏర్పడింది. ఈ క్రమంలో 70వేల మందికి పైగా భారతీయ కార్మికులు, నిపుణులకు రష్యాలో ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు రెండు దేశాలు ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.“రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ఇరుదేశాలకు ముఖ్య మైంది. రష్యా- భారత్ సంబంధాలపై కీలకమైన వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు రాజకీయ, వాణిజ్య, శాస్త్రసాంకేతిక, సాంస్కృతిక రంగాల అభివృద్ధిపై సమగ్రంపై చర్చించనున్నారు. ఇంకా వీటితో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపైన చర్చించనున్నారు. అన్ని కీలక అంశాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బృందంతో పుతిన్? చర్చలు జరపనున్నారు.”

**2021 తర్వాత భారత్‌కు ఇప్పుడే :** 2021 తర్వాత పుతిన్ భారత్‌కు మళ్లీ ఇప్పుడే వస్తున్నారు. గతేడాది ప్రధాని మోదీ, పుతిన్ రెండుసార్లు భేటీ అయ్యారు. 2024 జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు. ఆ సందర్భంలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం ‘ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్' అందుకున్నారు. అదే ఏడాది అక్టోబర్‌లో బ్రిక్స్ సదస్సు సందర్భంగా రష్యాలోని కజాన్‌లో వీరిద్దరూ మరోసారి సమావేశమయ్యారు. ఇక, ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో పుతిన్-మోదీ భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. అంతకుముందు కొద్ది రోజుల క్రితం జరిగిన షాంఘై సహకార సంస్థ దేశాధినేతల మండలి సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ భేటీ అయ్యారు. అటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పుతిన్ సన్నిహితుడు నికోలాయ్ పాత్రుషేవ్ కూడా సమావేశమ య్యారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీరిద్దరూ ఇరుదే శాల ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసే మార్గాలపై ఆ సమయంలో చర్చించారు.

## ప్రపంచంలోనే ఎత్తైన శ్రీరాముడి విగ్రహం

### 77 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

గోవా : ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన శ్రీరాముడి విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఆవిష్కరించారు. దక్షిణ గోవాలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగాలీ జీవోత్తమ్ మఠంలో ఏర్పాటు చేసిన 77 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రారంభించారు. మఠం 550 వ వార్షికోత్సవం సందర్భంగా అక్కడ పర్యటించిన ప్రధాని మోదీ, విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అశోక్ గజపతిరాజు, సీఎం ప్రమోద్ సావంత్, పలువురు రాష్ట్రమంత్రులు హాజరయ్యారు. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ ఈ మఠంలో ఉన్న ఆలయాన్ని కూడా దర్శించారు. ఈ మఠం భారతదేశంలోనే అతి పురాతన మత సంస్థల్లో ఒకటిగా ప్రాచుర్యం పొందింది. గుజరాత్‌లో ఉన్న ‘స్టాచ్యూ ఆఫ్ యూనిటీ'ని తీర్చిదిద్దిన శిల్పి రామ్ సుతార్ శ్రీరాముడి విగ్రహాన్ని కూడా తయారుచేశారు.



## థాయ్?లాండ్‌లో వరద బీభత్సం

### 145 మంది మృతి



న్యూఢిల్లీ : థాయ్?లాండ్?లో వరదలు బీభత్సం సృష్టించాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన అకాల వర్షాల కారణంగా వరదల పోటెత్తడం వల్ల మరణించినవారి సంఖ్య 145కి పెరిగింది. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. భారీ వర్షాలు కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. అనేక ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో థాయ్?లాండ్ ప్రభుత్వం సాయుధ దళాలను సహాయక చర్యల కోసం కోసం రంగంలోకి దించింది. ఈ మేరకు థాయ్?లాండ్ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. “దక్షిణ థాయ్?లాండ్?లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భారీ వరదలు పోటెత్తంతో ఇప్పటివరకు 145 మంది మరణించారు. ఆ ప్రాంతంలోని పెద్ద పెద్ద నగరాల్లో నిరంతరాయంగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. భారీ వర్షాలు కారణంగా సహాయక చర్యలకు విఘాతం కలుగుతోంది. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను ఆర్మీ అధికారులు సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నారు”అని థాయ్ ప్రభుత్వ అధికారి ఒకరు వెల్లడించారు.

# ట్రాలి కాలుష్యంపై మోదీ మౌనం ఎందుకు?

- పార్లమెంట్?లో చర్చకు రాహుల్ డిమాండ్

న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో దిల్లీ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో నెలకొన్న గాలి కాలుష్యంపై చర్చించాలని లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గాలి కాలుష్యంపై కేంద్రానికి ఎలాంటి అప్రమత్తత, ప్రణాళిక, జవాబుదారీతనం లేదని ఆరోపించారు. ఇలాంటి హెల్త్? ఎమర్జెన్సీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. డిసెంబర్? 1న పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కొంత మంది తల్లులతో మాట్లాడిన వీడియోను రాహుల్ గాంధీ ఎక్స్? వేదికగా పోస్ట్ చేశారు.
“నేను కలిసిన ప్రతీ తల్లీ ఒకటే మాట చెబుతోంది. మా పిల్లలు విషపూరిత గాలిని పీలుస్తూ పెరుగుతున్నారని బాధపడుతున్నారు. దీనిపై వారంతా అలసిపోయి భయపడుతున్నారు. పిల్లలు మన ముందే ఇబ్బందులకు గురవతున్నారు. అయినా ప్రధాని మోదీ ఎలా నిశబ్దంగా ఉండగలుగుతున్నారు? అసలు ప్రభుత్వం ఎందుకు అప్రమత్త, ప్రణాళిక, జవాబుదారీతనం చూపించడం లేదు? తక్షణమే గాలి కాలుష్యంపై సమగ్రంగా పార్లమెంట్?లో చర్చించాలి. ఈ హెల్త్ ఎమర్జెన్సీని కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలి. మన పిల్లలకు ఎలాంటి సాకులు, అడ్డంకులు లేకుండా స్వచ్ఛమైన గాలి అందించాలి. ప్రతి ఒక్కరు గాలి కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. దిల్లీలో ఉంటున్న నిరుపేద వ్యక్తి నుంచి ధనికుల వరకు అందరూ దీని బారిన పడుతున్నారు. నేను కూడా మీరు పీల్చే గాలినే పీలుస్తున్నాను. నా మేనకోడలు, మేనల్లుడు కూడా ఇదే గాలిని పీలుస్తూ పెరిగారు. దీని నుంచి మీరు తప్పించుకునేందుకు మరో మార్గం లేదు.దిల్లీలో కాలుష్యానికి దాని వల్ల ప్రయోజనం పొందే వారు ఉండడమే కారణం. సరిగ్గా చెప్పాలంటే వారు మీకంటే చాలా శక్తమంతమైనవారు. ఈ శక్తితో రాజకీయాలను ప్రభావితం చేస్తారు. దిల్లీలో కాలుష్యానికి 500 నుంచి 1000 పరిశ్రమలు కారణం అనుకుంటే వారందరికి రాజకీయ శక్తి అండగా ఉంది. అదే సాధారణ ప్రజలు వీటిని పట్టించుకోలేరు అదే సమస్య.” అని లోక్?సభ ప్రతిపక్ష నేతురాహుల్ గాంధీ, మండి పడ్డారు.
గాలి కాలుష్యం కారణంగా దేశంలో ఐదేళ్ల లోపు వయసున్న పిల్లలు రోజూ 500 మంది మరణిస్తున్నారని రాహుల్ గాంధీతో సమావేశం సందర్భంగా ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఇంకా దీనిని హెల్త్? ఎమర్జెన్సీగా భావించడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ఇంత జరుగుతున్నా ఇప్పటికీ కనీసం హెల్త్ అడ్వైజరీ కూడా కేంద్రం జారీ చేయలేదని మరో మహిళ ఆరోపించారు. ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని ఆమె ప్రశ్నించారు. ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే వచ్చే 10 ఏళ్లలో ఇదో పెద్ద బాంబులా మారుతుందని అన్నారు.మరోవైపు పార్లమెంట్?లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు నవంబర్?



30న సాయంత్రం 5 గంటలకు కాంగ్రెస్? కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. 10 జన్?పథ్?లో ఉన్న సోనియా గాంధీ నివాసంలో ఈ సమావేశం జరగనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు శీతాకాల సమావేశాల వరకు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు శనివారం వెల్లడించారు.

### హాంకాంగ్ అగ్నిప్రమాదంలో

## పెరుగుతున్న మృతుల సంఖ్య



హాంకాంగ్?లోని బహుళ అంతస్తుల భవనాల్లో జరిగిన అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకు మొత్తం 128 మరణించారని, మరో 79 మంది తీవ్రంగా గాయపడ్డారని అధికారులు శుక్రవారం తెలిపారు. ఇంకా 200 మందికిపైగా బాధితుల ఆచూకీ దొరకలేదని పేర్కొన్నారు. హాంకాంగ్?లోని 7 బహుళ అంతస్తుల భవనాల్లో బుధవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగింది. వాస్తవానికి ప్రమాదానికి గురైన భవనాలు అన్నీ పక్కపక్కనే ఉన్నాయి. అందుకే మంటలు వెంటనే పక్కనున్న భవనాలకు వ్యాపించాయి. దీనితో రంగంలోకి దిగిన దాదాపు 1000 అగ్నిమాపక సిబ్బంది 24 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే ఇప్పటికీ కొన్ని భవనాల నుంచి పొగ వెలువడుతూనే ఉంది. అయితే చివరి ప్రయత్నంగా అధికారులు ఒక్కో అపార్ట్?మెంట్?లో తనిఖీలు చేస్తున్నారు. పరిస్థితిని బట్టి మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. హాంకాంగ్‌లో గత 30 ఏళ్లలో జరిగిన అత్యంత ఘోర అగ్నిప్రమాదాల్లో ఇదే పెద్దదని చెబుతున్నారు. 1996లో కోవ్లూన్‌లోని గార్లీ బిల్డింగ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 41 మంది చనిపోగా, ఇప్పుడు దానికి 3 రెట్లు కంటే ఎక్కువ మంది చనిపోవడం బాధాకరం. వాస్తవానికి ఈ బహుళ అంతస్తుల భవనాలు అన్నీ పక్కపక్కనే ఉన్నాయి. ఈ భవంతుల మరమ్మతుల కోసం కిటికీల వద్ద పాలిస్టరైన్ బోర్డులు అమర్చారు. అలాగే వెదురు బొంగులు, మెష్? ఏర్పాటు చేశారు. అందువల్లే మంటలు వేగంగా అన్ని భవంతులకు వ్యాపించినట్లు అధికారులు భావిస్తున్నారు.




# మరో బాంబు పేల్చిన ట్రంప్

● పేద దేశాల నుంచి శాశ్వతంగా వలసలు నిలిపివేస్తామని ప్రకటన

వాషింగ్టన్ : తమ దేశంలోకి వలసలు గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం సంచలన ప్రకటన చేశారు. పేద దేశాల (థర్డ్ వరల్డ్ దేశాలు) నుంచి అగ్రరాజ్యానికి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తామని తెలిపారు. తద్వారా అమెరికాలోని అక్రమ ప్రవేశాలను అడ్డుకోవడానికి వీలు కల్పిస్తామని అన్నారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పుల ఘటన నేపథ్యంలో ట్రంప్ ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు.జో బైడెన్ ఆటోపెన్?తో సంతకం చేసిన లక్షల మంది అక్రమ అడ్మిషన్లను రద్దు చేయనున్నామని ట్రంప్ ప్రకటించారు. అమెరికాకు ఆస్తి కాని లేదా మన దేశాన్ని ప్రేమించని వ్యక్తులను ఇక్కడి నుంచి పంపించేస్తామని వెల్లడించారు. అమెరికాయేతర పౌరులందరికీ ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను నిలిపివేస్తామని స్పష్టం చేశారు. దేశ ప్రశాంతతకు భంగం కలిగించే, అమెరికా భద్రతకు ముప్పుగా మారే వారిని బహిష్కరిస్తామని పేర్కొన్నారు. రివర్స్ మైగ్రేషన్ వలస విధానంతోనే ఈ లక్ష్యాలను సాధించగలమని అభిప్రాయపడ్డారు.

**‘అందుకే థర్డ్ వరల్డ్ కంట్రీస్ నుంచి శాశ్వతంగా వలసలు నిలిపివేత'**
అమెరికా సాంకేతికంగా ముందుకెళ్తున్నప్పటికీ యూఎస్ ఇమిగ్రేషన్ విధానం ఆ ప్రయోజనాలను, చాలామంది జీవన పరిస్థితులను దెబ్బతీస్తోందని ట్రంప్ తెలిపారు. అందుకే అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకునేందుకు వీలుగా థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నామని ప్రకటించారు. చట్టవిరుద్ధంగా అగ్రరాజ్యంలోకి ప్రవేశించినవారిని తగ్గించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. శరణార్థుల భారం అమెరికాలో సామాజిక అస్తవ్యస్తతకు ప్రధాన కారణమని ఆరోపించారు. అమెరికా సమాజానికి నష్టం కలిగిస్తున్న వ్యక్తులను శాశ్వతంగా డిపోర్టేషన్ చేస్తామని అన్నారు. అమెరికాను ప్రేమించలేని ప్రతి వ్యక్తిని తిరిగి పంపించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.“అమెరికాలోకి అక్రమ వలసలు అడ్డుకునేందుకు, విధ్వంసక జనాభాను గణనీ యంగా తగ్గించడానికి ఈ వలస నిరోధక చర్యలు పనికొస్తాయి. ప్రపంచంలోని కొన్ని మూర? దేశాలకు చెందిన ప్రజలతో పాటు, మన దేశాన్ని విభజించడానికి, దోచుకోవడానికి, ప్రశాంతతను దెబ్బ తీయడానికి వచ్చినవారిని అమెరికా పౌరులు, దేశ భక్తులు మంచి మనసుతో అనుమతించారు. అమెరికాలో విదేశీ జనాభా 53 మిలియన్ల మంది (జన గణన ప్రకారం). వీరిలో ఎక్కువ మంది సంక్షేమం కోసం విఫలమైన దేశాల్లోని జైళ్లు, ముఠాలు, మాదకద్రవ్యాల కార్టెల్?ల నుంచి వచ్చారు. గ్రీన్ కార్డ్ తో 30,000 అమెరికన్ డాలర్లు సంపాదించే వలసదారుడి ఫ్యామిలీ ఏటా 50,000 అమెరికన్ డాలర్ల ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను పొందుతున్నారు. ఈ శరణార్థుల భారం అమెరికాలో సామాజిక అస్తవ్యస్తతకు ప్రధాన కారణం” అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్?లో పేర్కొన్నారు.

**వైట్ హౌస్ కాల్పుల కారణంగానే!** అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్?కు సమీపంలో బుధవారం మధ్యాహ్నం (అమెరికా కాలమానం ప్రకారం) కాల్పులు జరి గాయి. ఈ ఘటనలో నేషనల్ గార్డ్?కు చెందిన ఒకరు మరణించారు. మరొకరు గాయపడ్డారు. నిందితుడిని అఫ్గాన్‌కు చెందిన రెహ్మానుల్లా లకన్ వాల్ గా గుర్తించారు అధికారులు. సీఐఏ మద్దతు ఉన్న అఫ్గాన్ ప్రత్యేక సైనిక విభాగంలో అతడు కొన్నాళ్లు పనిచేసి అమెరికాకు వలస వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ వలసలపై తాజాగా సంచలన నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అంతేకాకుండా అఫ్గానిస్థాన్ సహా మరో 18 దేశాలకు చెందిన గ్రీన్ కార్డ్ హోల్డర్స్ ను అధికారులు సమీక్షించనున్నారు.అంతకుముందు శ్వేతసౌధం సమీపంలో జరిగిన కాల్పులను దారుణమైన ఉగ్రచర్యగా అభివర్ణించారు ట్రంప్. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఈ కాల్పులకు కారణమని పరోక్షంగా ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఇది యావత్ అమెరికాపై జరిగిన దాడి అని, మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన దీన్ని ఖండిస్తున్నానని అన్నారు. కాల్పుల అనంతరం అదుపులోకి తీసుకున్న వ్యక్తి ఈ భూమి పైనే ప్రమాదకర ప్రాంతమైన అఫ్గానిస్థాన్?కు చెందినవాడని వెల్లడించారు.

# ఢిల్లీలో పెరుగుతున్న గాలి కాలుష్యం..

### వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు..

న్యూఢిల్లీ : అనుకున్నదే జరిగింది. ఢిల్లీలో గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. పీల్చే గాలి విషపూరితంగా మారడంతో హస్తిన ప్రజలు వ్యాధి బారిన పడుతున్నారు. దీంతో ఎన్ -95 మాస్క్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు. వాయు నాణ్య త కూడా సగటున 414 పాయింట్లకు చేరుకుంది. కాలుష్యం, పొగమంచుతో విజిబిలిటీ పూర్తిగా తగ్గింది. మరోవైపు గాలి కాలుష్యంపై అధికార-విపక్షాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నాయి. గత 14రోజులు నుండి గాలి నాణ్యత దారుణంగా పడిపోయింది.
ఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఎయిర్ క్వాలిటీ ఇండెక్సా లి కాలుష్యం.. ఆ ప్రాంతాలు.. ఆనంద్ విహార్ (411), బవానా (414), చాందిని చౌక్ (407), నరేలా (407), జెఎల్ ఎన్ స్టేడియం (401), బురారి (402), అశోక్ విహార్ (417) మరియు అయా నగర్ (402), ఐటిఓ (396), అలీపూర్ (355), ఐజిఐ విమానాశ్రయం (360),



నజాఫ్‌గఢ్ (361) ఉన్నాయి.అటు ఢిల్లీ కాలుష్యంపై.. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్య లు చేశారు. సంక్షోభాన్ని పరిష్కరించేందుకు కోర్టుల దగ్గర మంత్రదండం లేదన్నారు. శుద్ధమైన గాలి కోసం ఏం ఆదేశించాలో కూడా తెలియడం లేదంటున్నారు. గాలి నాణ్యత తగ్గిన వేళ తాను బయటికి వెళ్లడం.. వాకింగ్ కూడా చేయడం మానేసినట్లు చెప్పారు. ఇక సమస్యను పరిష్కరించేందుకు కోర్టులు అద్భుతాలు చేయలేవన్నారు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్. ఢిల్లీ కాలుష్య సమస్యకు కారణమేంటనేది అందరికీ తెలుసన్నారు. వాటికి పరిష్కారాన్ని గుర్తించాలని సూచనలు చేశారు. జనం కూడా బయటకు రావాలంటే హడలిపోతున్నట్లు చెప్పారు. అంతేకాకుండా ఈ కేసు ప్రతి ఏడాది దీవాళి సమయంలో తెరపైకి వస్తుందని గుర్తు చేశారు.

# పాక్‌లో హిట్లర్ అణచివేత

ఇమ్రాన్ ఖాన్?ను కలిసేందుకు అనుమతి ఇవ్వడం లేదు - పాకిస్థాన్ ప్రభుత్వంపై ఇమ్రాన్ ఖాన్ సోదరి విమర్శలు

ఇస్లామాబాద్ : జైల్లో ఉన్న తన సోదరుడితో మాట్లాడేందుకు అనుమతించడంలేదని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్? సోదరి నూరీన్ నియాజీ తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి గురించి ప్రభుత్వం రహస్యంగా ఉంచుతుందని, గత నాలుగు వారాలుగా తమను కలవనీవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ పరిస్థితి హిట్లర్? యుగంలో చూసిన అణచివేతలా ఉందని ఆరోపించారు.‘మాకు ఏమీ తెలియడం లేదు. వారు ఏ సమాచారమూ చెప్పడం లేదు. ఎవరికీ ఆయనను కలుసుకునే అనుమతి ఇవ్వట్లేదు. పార్టీ నాయకులను కూడా లోపలకు అనుమతించలేదు. నాలుగు వారాలుగా మేమెవ్వరూ ఆయనను చూడలేదు. భారత్‌లో కూడా ఆయన చనిపోయారన్న వార్తలు వచ్చాయి. ఇమ్రాన్ ఖాన్ అనుచరులపై పాకిస్థాన్ ప్రభుత్వం, పోలీసుల ద్వారా అమానుషంగా వ్యవహరిస్తోంది. పోలీసులకు మమ్మల్ని అడ్డుకోవాలని ఆదేశించారు. అంతేకాదు, తమకు నచ్చినట్లు చేయడానికి కూడా అనుమతి ఇచ్చేశారు. పాక్?లో ఇంతకుముందెప్పుడు ఇలాంటిది జరగలేదు. మహిళలను ఇలా అవమానించిన దాఖలాలు లేవు. ఇప్పుడు అయితే చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఎవర్నైనా కొట్టడానికే లైసెన్స్ ఇచ్చేశారు. దీని గురించి ప్రపంచం మొత్తానికి తెలుసు' అని నూరీన్ తెలిపారు.

**‘వారికి అన్నీ తెలిసినా నిశ్శబ్దం'** ప్రభుత్వంపై, ఇమ్రాన్ ఖాన్ నిర్బంధంపై ప్రజల్లో తీవ్రమైన అసహనం పెరుగుతోందని నూరీన్ తెలిపారు. ‘ప్రజలు ఇంతగా అణగదొక్కారు ఒక్క చిన్న మంట చాలు. ప్రజలు ఎంతదూరం వెళ్తారో వీరికి కూడా తెలియదు. జైల్లో ఉన్న నా అన్నతో పాటు పేద, నిరపరాధుల గురించి ఆందోళనగా ఉంది. పాకిస్తాన్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలన్నీ విదేశీ ప్రభుత్వాలకు తెలుసు. కానీ వారు ఏ చర్య తీసుకోరు. పాకిస్థాన్?లో నివసించే వారికి స్వేచ్ఛ లేదు. కానీ విదేశాల్లో ఉన్న పాక్? పౌరులు మాట్లాడగలరు. వారు అణచివేతపై గళమెత్తాలి. ప్రజలు ఈ అణచివేతకు వ్యతిరేకంగా నిలబడే పరిస్థితి దగ్గరపడుతోంది' అని నూరీన్ హెచ్చరించారు.



**పాకిస్థాన్‌లో అత్యంత చీకటి కాలం : నూరీన్**
ప్రస్తుతం పాకిస్థాన్ చరిత్రలోనే అత్యంత చీకటి కాలాన్ని ఎదుర్కొంటోందని నూరీన్ అన్నారు. ప్రస్తుత పరిస్థితులు హిట్లర్ యుగంలో చూపిన అణచివేతలా ఉన్నాయని విమర్శించారు. ‘పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిం మునీర్ ఒక నియంత. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని దేశ చరిత్రలోనే అత్యంత ప్రజాదరణ లేనిది. పాక్? తన అత్యంత చీకటి దశలో ఉంది. గతంలో క్రూర పాలకుల కథలు చదివేవాళ్లం. ఇప్పుడు వాటిలోనే జీవిస్తున్నాం. ప్రజలను ఎత్తుకెళ్లి చంపేస్తున్నారు. హిట్లర్ కాలం గురించి వింటేవాళ్లం. ప్రజలను భూగర్భ గదుల్లోకి లాగేసేవారట. అదే ఇప్పుడు ఇక్కడ జరుగుతోంది. పాక్‌లో మీడియా వ్యక్తులను ఎత్తుకెళ్తున్నారు. ఛానల్ నడిపిన షోరబ్ బర్కత్‌ను ఎత్తుకెళ్లారు. అంతకుముందు జర్నలిస్టు అఘా షేక్ సర్వర్‌ను ఎత్తుకెళ్లారు.



"మీ ఊహ దృష్టి మసకబారినప్పుడు మీరు మీ కళ్ళపై ఆధారపడలేరు."
- మార్క్ ట్వైన్



"ఆనందం యొక్క ఒక తలుపు మూసుకున్నప్పుడు, మరొకటి తెరుచుకుంటుంది."
- హెలెన్ కెల్లర్



"ఊహా శక్తి మనల్ని అనంతంగా చేస్తుంది."
- జాన్ ముయిర్



# హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ తనిఖీ చేసిన కిషన్ రెడ్డి

● పునరాభివృద్ధి పనులపై ఆరా ● రూ. 25.93 కోట్లతో అత్యాధునిక నిర్మాణాలు.. ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పిస్తాం
● వచ్చే ఏడాది పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం ● మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి స్పష్టీకరణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి శుక్రవారం నాడు తనిఖీ చేశారు. ఆయనతో పాటు చేవేళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్ దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ. శ్రీధర్ ఉన్నారు. స్టేషన్‌లోని నిర్మాణంలోన్న ప్రదేశాలను కేంద్ర మంత్రి సందర్శించి, అభివృద్ధి పనుల పురోగతిని స్వయంగా తెలుసుకున్నారు. నూతన స్టేషన్ భవనం, 12 మీటర్ల ఎఫ్.ఓ.బి, ప్లాట్‌ఫామ్ మరియు సర్క్యులేటింగ్ ప్రాంతాన్నిఆయన పరిశీలించారు. పని ప్రదేశాలలో తీసుకుంటున్న భద్రతా చర్యలను కూడా ఆయన సమీక్షించారు. తదుపరి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి స్టేషన్ వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని అన్నారు. తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునిక సౌకర్యాలతో పునరాభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రయాణీకులకు సౌకర్యాలు ఉండేలా ఐదేళ్ల గౌరవ ప్రధానమంత్రి చర్లపల్లి కొత్త రైల్వే టెర్మినల్‌ను కూడా ప్రారంభించారని ఆయన అన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధిని రూ. 720 కోట్లతో చేపట్టామని, పనులు బాగా జరుగుతున్నాయని, హైదరాబాద్ స్టేషన్‌ను కూడా రూ. 350 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని మరియు కాచిగూడ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి ప్రణాళిక ఆమోదం దశలో ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్ పట్టణ ప్రాంతంలోని హఫీజ్‌పేట, హైటెక్ సిటీ, మలక్‌పేట వివిధ రైల్వే స్టేషన్లను కూడా పునరాభివృద్ధి చేస్తున్నామని, వచ్చే ఏడాది పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. మొదటి దశలో భాగంగా హైటెక్ సిటీ స్టేషన్‌ను రూ. 25.93 కోట్లతో అత్యాధునిక నిర్మాణాలు మరియు ప్రయాణీకుల సౌకర్యాలతో పునరాభివృద్ధి చేస్తున్నట్లు జి. కిషన్ రెడ్డి తెలిపారు. రెండవ దశలో భాగంగా పాత స్టేషన్ భవన పునరుద్ధరణ మరియు ఇతర పనులను రూ. 10 కోట్లతో చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ స్టేషన్ నుండి సికింద్రాబాద్, హైదరాబాద్, ఉమ్దానగర్, ఫలక్‌నుమా, మేడ్చల్ మరియు ఘట్‌కేసర్‌లకు ప్రతిరోజూ దాదాపు 62 సబ్ అర్బన్ రైళ్లు తిరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. స్టేషన్‌కు రోజుకు 5400 మంది ప్రయాణీకులకు వస్తున్నారని, ఇది మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. గౌరవ మంత్రి పునరాభివృద్ధి పనుల్లో భాగంగా 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, రెండు అదనపు లిఫ్టులు, రెండు ఎస్కలేటర్లు, వెయిటింగ్ హాల్, అదనపు టికెట్ కౌంటర్లు, ప్లాట్‌ఫామ్ పై కప్పు పొడిగింపు, దివ్యాంగుల సౌకర్యాలు మొదలైన వాటిని స్టేషన్‌లో కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బీదర్, విశాఖపట్నం, ముంబై, కాకినాడ, షిర్డీ, నర్సాపూర్ మొదలైన ప్రాంతాల వైపు వెళ్లే 16 మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లకు దసరా మరియు దీపావళి పండుగ సీజన్‌లో, ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లో నివసించే ప్రయాణీకుల సౌకర్యార్థం హైటెక్ సిటీ స్టేషన్‌లో స్టాప్ సౌకర్యం కల్పించిందని తెలిపారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గంలోని హైటెక్, తాండూరు, వికారాబాద్, హఫీజ్‌పేట్ మొదలైన 4 స్టేషన్లను అమృత్ స్టేషన్లుగా ఆధునీకరిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రయాణీకుల అనుభవాన్ని మెరుగుపరచడానికి ముందస్తు చర్యలు తీసుకున్నందుకు రైల్వేలను ఆయన అభినందించారు. పండుగ సీజన్‌లో హైటెక్ సిటీ స్టేషన్‌లో 16 మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాప్‌లు ఏర్పాటు చేసినందుకు రైల్వేలను కూడా ఆయన అభినందించారు. ముందుగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగత ప్రసంగం చేశారు. ఈ ప్రాజెక్టు ముఖ్యాంశాలను ఆర్.వి.ఎ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సందీప్ జైన్ మీడియాకు వివరించారు.

# హిల్ట్ పాలసీపై బహిరంగ చర్చకు మంత్రి ఉత్తమ్ సిద్ధమా?

● హిల్ట్ పాలసీపై బహిరంగ చర్చకు సవాల్ ● బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ ఫర్మేషన్ పాలసీ ప్రతిపక్షాలకు అర్థం కాలేదనడం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దివాళాకోరుతనానికి నిదర్శనం అని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ విధానంలో పారదర్శకత ఉంటే, దానిపై చర్చించేందుకు అసెంబ్లీని ఎందుకు సమావేశపరచడం లేదని అన్నారు. హిల్ట్ పాలసీ అత్యంత పారదర్శకంగా ఉందని, ఎలాంటి కుంభకోణానికి అస్కారం లేదంటున్న మంత్రి ఉత్తమ్ గారు, ఈ విధానంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని మహేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు . ఓపెన్ డిబేట్ కు మంత్రి సిద్ధపడితే శనివారం ఉదయం 11 గంటలకు అసెంబ్లీ మీడియా పాయింటులో జర్నలిస్టుల సమక్షంలో చర్చకు తాను సిద్ధం అని తెలిపారు. లేదంటే డేట్, టైమ్, వేదికను మంత్రిగారు ఖరారు చేసినా తనకు అభ్యంతరం లేదన్నారు. ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమే అని సవాల్ విసిరారు. హిల్ట్ పాలసీ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తెచ్చింది కాదని, దీనిపై గతబీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చర్చ జరిగిందంటున్న మంత్రి ఉత్తమ్ ... బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని, అక్రమాలను ఆదర్శంగా తీసుకుంటున్నారా. బీఆర్ఎస్ హయాంలో పారిశ్రామిక భూముల బదలాయింపులలో జరిగిన తప్పిదాలను బయటపెడుతామని మీ క్యాబినెట్ సబ్ కమిటీ సహచరులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు మాట్లాడారు కదా, మరి ఎందుకని బయటపెట్టడం లేదు. బీఆర్ఎస్ పెద్దలతో మీకున్న మ్యాచ్ ఫిక్సింగ్ ఏంటి అని ప్రశ్నించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా, ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకే పరిశ్రమలను నగరం బయటకుపంపుతున్నట్లు మంత్రి ఉత్తమ్ గారు చెప్పారు. సరే, పరిశ్రమలను ఎక్కడికి తరలిస్తున్నారో, వారికి ఎక్కడ భూములను కేటాయించారో ఎందుకని చెప్పడం లేదన్నారు. పరిశ్రమలకు చెందిన 9,292 ఎకరాల భూముల్లో నిర్మాణాలు చేసుకోవచ్చంటూ, వాటిని ఆ ల్యాండ్ ఓనర్లకే అడ్డికి పావుశేరు ధరలకే ఎందుకు కట్టబెడుతున్నారు. రూ 6 లక్షల30 వేల కోట్ల విలువైన భూములను కేవలం రూ. 5 వేల కోట్లకే కట్టబెట్టడం కుంభకోణం కాక మరేంటని ప్రశ్నించారు. రూ.ఆరు లక్షల 29 వేల కోట్ల కుంభకోణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సహా మొత్తం క్యాబినెటుకు, కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలకు భాగస్వామ్యం ఉంది. కాంగ్రెస్ సర్కార్ చేస్తున్నది ల్యాండ్ కన్వర్షన్ కాదు, ల్యాండ్ లూటీకి పాల్పడుతోంది. రాష్ట్రాన్ని ల్యాండ్ లూటీ మాఫియా రాజ్యమేలుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ల్యాండ్ లూటీ మాఫియా డాన్ లా, మంత్రులు ల్యాండ్ లూటీ గ్యాంగ్ స్టర్లుగా వ్యవహరిస్తున్నారు. హిల్ట్ పాలసీలో ఎలాంటి అవినీతి లేదంటున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి గారిని ఒప్పించి తక్షణమే అసెంబ్లీని సమావేశపరచాలి. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే హిల్ట్ పాలసీని అమలు చేయాలి. ఈ పాలసీని అమలు చేసేందుకు జారీ చేసిన జీవో-27ను తక్షణమే రద్దు చేయాలి. లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ పాలసీ రద్దుకు భారీ ఉద్యమం చేపడతామని మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 42 శాతం కోటా ఎక్కడ?

● కాంగ్రెస్ పార్టీ మాటలు వట్టి బూటకం ● ఆరు వేల సర్పంచ్ స్థానాలు బీసీలవే.. జనరల్ స్థానాల్లో కూడా బీసీలు బరిలో నిలవాలి
● ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్ విజయవంతం చేయండి ● బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలకు 42 శాతం చట్టపరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, పార్టీ పరంగా ఇస్తామన్న 42% కూడా వట్టి బూటకం అని తేలిపోయిందని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైదరాబాదులోని బీసీ జేఏసీ ప్రధాన కార్యాలయంలో ఈనెల 30వ తేదీన చలో హైదరాబాద్ బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు సంబంధించిన సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. బీసీలకు చట్టబద్ధంగా ఇస్తామన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోగా, బీసీలను నమ్మించడానికి తమ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం నుండి 60 శాతం వరకు జనరల్ స్థానాల్లో కూడా అవకాశం కల్పిస్తామని కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రకటించాయని, కానీ ఆచరణలో అమలు చేయడానికి కనీస కసరత్తు కూడా చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీలకు నిజంగానే రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు బీసీల పైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం గతంలో తెచ్చిన జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా 5300 సర్పంచు స్థానాలను అన్ని జిల్లాలలో, వివిధ గ్రామాలను బీసీ లకు రిజర్వేషన్ చేసిందని, కనీసం ఈ ప్రతిపదిక అయిన బీసీలకు అవకాశం కల్పిస్తామని ఏ పార్టీ ప్రకటించడం లేదని , దీనిని బట్టి చూస్తే రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేయడానికి ప్రకటనలు గుప్పిస్తారు తప్ప ఆచరణలో మాత్రం శూన్యమని ఆయన అన్నారు. అగ్రకుల రాజకీయ పార్టీల మోసాన్ని బీసీలు గ్రహించి బీసీలకు చట్టబద్ధంగా రావలసిన ఆరువేల గ్రామపంచాయతీలు బీసీల వేనని, జనరల్ కోట అంటే అగ్రకులాలకు రిజర్వేషన్ కాదని, బీసీ రిజర్వేషన్లను గండి కొట్టి బీసీ రిజర్వేషన్లకు రావలసిన గ్రామ సర్పంచ్ స్థానాలను జనరల్ గా మార్చరని, అందుకే జనరల్ స్థానాలు కూడా బీసీలు కైవసం చేసుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా జనరల్ స్థానాలలో సర్పంచులుగా బీసీలు ఎన్నికల బరిలో నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు జనరల్ స్థానాలలో నిలబడిన బీసీలను గెలిపించుకునే బాధ్యత బీసీ సమాజం తీసుకుంటుందని, బీసీల రాజ్యాధికారానికి సర్పంచుల సీటే ప్రతిపదిక కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కో చైర్మన్ లు శేఖర్ సగర, కాటేపల్లి వీరస్వామి, వైస్ చైర్మన్ దీటి మల్లయ్య, కవుల జగన్నాథం, జుర్రిగల శ్రీనివాస్, పల్లపు సమ్మయ్య, జిల్లల నరసింహ, వెంకటేష్ గౌడ్, గూడూరు భాస్కర్, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం నుంచి ఒక్క చుక్క సాగు నీరు అందలేదు

● నిర్మాణంపై బీఆర్ఎస్ పార్టీ తనను విమర్శించినా, ఇదే నిజం ● జాగృతి జనం బాట కామారెడ్డిలో కవిత సంచలన ఆరోపణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు లక్ష్యం, ఉపయోగంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కామారెడ్డి మరియు నిజామాబాద్ జిల్లాలకు ఒక్క చుక్క సాగు నీరు కూడా అందలేదని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం నాడు జనం బాట లో భాగంగా కామారెడ్డిలో కవిత మాట్లాడుతూ సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై బీఆర్ఎస్ పార్టీ నేతలు తనను విమర్శించినా, ఇదే నిజం అని ఆమె పేర్కొన్నారు. ఈ భారీ ప్రాజెక్టు వల్ల ఈ రెండు జిల్లాలకు ఎలాంటి లాభం జరగలేదని ఆమె తేల్చి చెప్పారు. గతంలో కూడా కాళేశ్వరం నిర్మాణంలో అవినీతి జరిగిందని కవిత ఆరోపించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, సొంత పార్టీ మాజీ పాలనపై కవిత చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాలలో తీవ్ర చర్చకు దారి తీశాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లక్ష్యాలు, నీటి సరఫరా మరియు జరిగిన ఖర్చులపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ఈ వ్యాఖ్యలు మరింత బలాన్ని చేకూర్చాయి. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కామారెడ్డికి నీళ్లు వస్తాయని, నిజామాబాద్, దుబ్బాక, భాన్సువాడలకు నీళ్లు వస్తాయని ప్యాకేజీ 22 మొదలు పెట్టారన్నారు. ప్యాకేజీ 22కు మొత్తం రూ.1446 కోట్లు కావాలన్నారు. కానీ ఇప్పటి వరకు 450 కోట్లు ఇచ్చారని చెప్పారు. అంతే కాకుండా ప్యాకేజీ 22 కట్టాలంటే 1500 ఎకరాల భూమి కావాలన్నారు. కానీ అందులో రెండో వంతు భూమిని కూడా సేకరించలేదని చెప్పారు. బీఆర్ఎస్ వాళ్లు తనపై కంపనోరేసుకుని అరుస్తారని, కానీ కాళేశ్వరం ప్రాజెక్టు తో కామారెడ్డి జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రాలేదన్నారు. ఇంత వరకు నిజామాబాద్ కు కూడా రాలేదని చెప్పారు. ఒకేఒక్కసారి హల్దీవాగు నుండి నీళ్లు తీసుకువచ్చి నిజాంసాగర్ నింపారన్నారు. తరవాత నాలుగేళ్లు పుష్కలంగా వర్షాలు కురిశాయని దాని అవసరమే లేకుండా పోయిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు చుక్క నీరు కూడా రాలేదన్నారు. ఇదిలా ఉంటే గతంలో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హరీష్ రావు వల్లనే కేసీఆర్ కు అవినీతి మరక అంటుకుందని వ్యాఖ్యానించారు. తనను కుటుంబం నుంచి దూరం చేసే కుట్రలో బీఆర్ఎస్ నుండి సస్పెండ్ చేయించారని మండిపడ్డారు.అందుకు బాధగా ఉంది. సస్పెండ్ చేయించిన వారు శునకానందం పొందవచ్చు. కానీ మరో కుటుంబం అనుకునే తెలంగాణ కోసం పనిచేస్తూనే ఉంటా. నేను జైల్లో ఉన్నప్పుడు నా పిల్లల కన్నా కూడా మా అమ్మ ఆరోగ్యం గురించే ఎక్కువ బాధపడ్డా. తెలంగాణ అనే మరో కుటుంబం నాకు ఉంది. వారి కోసం ధైర్యంగా పనిచేస్తా. ఇక కామారెడ్డికి చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడ నుంచే కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. ఇక్కడి లీడర్లు చెబితే నమ్మరని కర్ణాటక సీఎం సిద్ధిరామయ్య గారిని తీసుకొచ్చి హామీలు ఇప్పించింది. కానీ అదే కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నిజామాబాద్ బీసీలకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదు. అయినప్పటికీ ప్రజలు వాళ్ల మాటలు నమ్మి గెలిపించారు. ఏతే ఎవరు అడగరని కాంగ్రెస్ భావిస్తుందేమో. జాగృతి తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. అసెంబ్లీలో పూలే గారి విగ్రహం, సాయిత్రి భాయ్ పూలే జన్మదినాన్ని మహిళ టీచర్ దినోత్సవం చేసేలా చేశాం. కామారెడ్డి డిక్లరేషన్ యధావిధిగా అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేశాం. మా పోరాటం ఫలితంగా మేము మూడు బిల్లులు అడిగితే రెండు బిల్లులు తెచ్చారు. కానీ ఆ రెండు బిల్లులు కూడా రాష్ట్రపతి గారి వద్ద ఆగిపోయాయి.ఆ తర్వాత మేము రైల్ రోకో చేస్తామని వార్నింగ్ ఇస్తే మళ్లీ ఆర్డినెన్స్ తెచ్చారు. కానీ ఆ ఆర్డినెన్స్ కూడా గవర్నర్ వద్దే ఆగిపోయింది. ఈ విషయంలో మేము బీజేపీ, కాంగ్రెస్ కొట్లాడుతూనే ఉంటాం. బీసీ రిజర్వేషన్ల సాధనలో జాగృతి ముందుంటుంది. కాంగ్రెస్ ఎంబీసీలకు మినిస్ట్రీ ఇస్తామని ప్రకటించింది. దాని జోలికి కూడా పోలేదు. నాయి బ్రాహ్మణులు, రజకులకు ఇచ్చిన ఫ్రీ కరెంట్ బంద్ పెట్టారు. 3 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న వాళ్లకు ఫీజు రీయింబర్స్ మెంట్ అన్నారు. ఇప్పుడు ఫీజు చెల్లించకపోవటంతో బీసీ, ఎంబీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలు బాధ పడుతున్నారు. ప్రభుత్వ కాంట్రాక్ట్ లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అన్నారు. మేము హైదరాబాద్ లో పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా చేశామని కల్వకుంట్ల కవిత అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విధ్యార్ధుల భోజనం దుర్భరం

● విద్యాశాఖ రెండేళ్లుగా మీ వద్దే ఉన్న ఎన్ని సార్లు సమీక్షించారు ● సీఎం రేవంత్ రెడ్డికి తన్నీరు హరీష్ రావు సూటి ప్రశ్న
● యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు అని డబ్బా కొట్టుకోవడం కాదు.. ● విధ్యార్ధులకు పురుగులు లేని అన్నం పెట్టండని హితవు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు అని డబ్బా కొట్టుకునే సీఎం రేవంత్ రెడ్డి ముందు ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టు అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు పురుగులన్నం పెట్టిన ఘటనపై స్పందించారు. ముఖ్యమంత్రి గారు.. ఇక నుంచి నేనే సమీక్షలు చేస్తానన్న మీ మాటలేమయ్యాయి? విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకే అన్న బెదిరింపులేమయ్యాయి? రెండేళ్లలో మీ వద్దనే ఉన్న విద్యాశాఖపై ఎన్ని సార్లు సమీక్షలు చేశారు? విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న ఎంత మందిని జైలుకు పంపారు? అని హరీశ్ రావు ప్రశ్నల వర్షం కురిపించారు. మీ మాటలకు విలువ లేదు, ఆచరణకు దిక్కులేదు.. అని ఆయన విమర్శించారు. బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులు.. పురుగులన్నం మాకొద్దు అని రోడ్లెక్కి నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా అసలు నువ్వేం చేస్తున్నట్లు? అని నిలదీశారు. చిల్లర మాటలు.. చీప్ పాలిటిక్స్.. స్కీంలు లేవుగానీ.. ఎందులో చూసినా స్కాంలు, అందిన కాడికి దండుకునే ప్లాన్లు.. వాటాలు, కమీషన్ల కోసం మీటింగులు.. అని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదే కదా 23 నెలలుగా నువ్వు చేస్తున్నది రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. బడి పిల్లలకు సరిగ్గా అన్నం పెట్టలేని ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ఉండి ఏం లాభం? అని విమర్శించారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు పురుగులన్నం పెట్టిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్ రావు డిమాండ్ చేశారు.

కాళేశ్వరం నీళ్లు రాలేదన్న కవిత మాటలు అవాస్తవం : మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కాళేశ్వరం నీళ్లు నిజామాబాద్ జిల్లాకు రాలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించడం సరికాదని, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ నీళ్లు ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్ట్ లోకి , అదే విధంగా కామారెడ్డి జిల్లా లోని నిజాంసాగర్ ప్రాజెక్ట్ లోకి తీసుకవచ్చి నింపామని వీటి గురించి ఎవరిని అడిగినా కవితకు చెబుతారన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఎస్ఆర్ ఎస్పీ లోకి ఆ పై నుండి నీరు రాకపోతే
ఎస్ఆర్ఎస్పీ పునరుజ్జీవం ప్రాజెక్టు ద్వారా దాదాపు 1900 కోట్లతో బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే పూర్తి చేసి ఎస్సారెస్పీ లోకి కింద నుండి రివర్స్ పంపింగ్ చేసి వరద కాలువ ద్వారా నీళ్లు తెచ్చాం. ఈ దృశ్యం జిల్లా ప్రజలు చూశారు. తర్వాత వర్షాలు బాగా పడటం వల్ల మళ్ళీ ఆ అవసరం రాలేదు . అట్లాగే కామారెడ్డి జిల్లాలోని నిజాం సాగర్ ప్రాజెక్టులోకి మంజీరా నుండి నీళ్లు రాకపోతే కాళేశ్వరం నీళ్లను కేసీఆర్ కట్టిన కొండపోచమ్మ సాగర్ నుండి హల్దీ వాగు ద్వారా నిజాం సాగర్ ప్రాజెక్టులోకి తీసుకొచ్చాం. స్వయంగా పోచారం గారు దగ్గరుండి కొండ పోచమ్మ సాగర్ దగ్గర గేట్లు ఎత్తారు.ఇక్కడ కూడా తర్వాత వర్షాలు బాగా పడటం వల్ల ఆ అవసరం రాలేదు ప్యాకేజ్ 21 పనులు బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే 70 శాతం పూర్తయినాయి. ప్యాకేజ్ 21 లో బినోల దగ్గర హెడ్ వర్క్స్, సొరంగ మార్గం, సారంగాపూర్ పంప్ హౌస్, మెంట్రాజ్ పల్లి పంప్ హౌస్ పూర్తయి. 21 ఏ లో మెయిన్ పైప్ లైన్ కూడా పూర్తయి కప్పల వాగు మరియు పెద్దవాగుల్లో కాళేశ్వరం నీళ్లు పోయించాము. అది అక్కడి రైతులందరు కండ్లార చూశారు. మొన్న సీజన్ లో నీళ్లు కావాలని భీంగల్ రైతులు అడిగితే ఈ ప్రభుత్వం ఇవ్వలేదు. 21 బీ లో సొరంగ మార్గం, మంచిప్ప పంప్ హౌస్, 70 శాతం మెయిన్ పైప్ లైన్ పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయినాయి. ప్యాకేజి 22 ప్రాజెక్ట్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మంజూరు అయ్యి పనులు కూడా మొదలైనాయి కాని కొండేం చెరువు భూసేకరణ వివాదంలో పడటం మూలంగా కొంత కాలం పాటు పనులు నిలిచిపోయాయి.
అసెంబ్లీ ఎన్నికల కంటే కొద్దీ ముందు ఈ వివాదం పరిష్కారం అయ్యింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్యాకేజ్ 21 మరియు ప్యాకెజ్ 22 పనులు ఎక్కడికి అక్కడ నిలిచిపోయినవి.
మిగిలిన పనులు తొందరగా పూర్తి చేయాని ఈ ప్రభుత్వాన్ని అసెంబ్లీ ద్వారా ఎన్నో సార్లు డిమాండ్ చేశాను. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్యాకేజ్ పనులు ఇంకా మొదలు పెట్టడం లేదు. వాస్తవాలు ఇలా ఉంటే ఎమ్మెల్సీ కవిత మిగిలి ఉన్న కొద్దీ పనులు పూర్తి చేయకుండా అలసత్వం వహిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నిలదీయాల్సింది పోయి గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం ఎంతవరకు సబబో, మాపై నిందలు వేయడం ఎవరి లాభం కోసం చేస్తున్నారో కవిత గారు ఆత్మ విమర్శ చేసుకోవాలని మాజీ మంత్రి స్పష్టం చేశారు.

# బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసి గెలవాలి

బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలు పోటీ చేసి గెలచి తమ సత్తా చాటాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు కోరారు. శుక్రవారం బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు: కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి ఇప్పుడు మోసం చేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించలేదని ఆయన విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ రక్షణ కల్పించిన తర్వాతనే ఎన్నికలు కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి, అసెంబ్లీలో బిల్లులు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపి ఆ బిల్లును చట్టంగా రూపొందించడానికి కనీస కార్యాచరణ చేపట్టకుండా, హైకోర్టు మరియు నిధుల విడుదల సాకుగా చూపించి ఎన్నికలు నిర్వహిస్తామని సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. కనీసం 22 శాతం రిజర్వేషన్ల నైనా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలలో బీసీలకు దక్కవలసిన కనీసం 22% సర్పంచ్ సీట్లు కూడా దక్కకుండా కుట్రపూరితంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలు బీసీలకు రిజర్వేషన్లు అత్యంత తక్కువగా అమలవుతున్నాయని ఆవేద వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో అన్ని జనరల్ స్థానాలలో బీసీలు పోటీ చేసి గెలవాలని సూచించారు. ఆ దిశగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీల జనాభా ప్రతి గ్రామంలో 50% పైనే ఉంటుందని బీసీలకు రాజకీయ రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ తమ సత్తా చాటుతూ సర్పంచులుగా గెలవాలని ,ప్రభుత్వానకి గుణ పాఠం చెప్పాలని ఈ సందర్భంగా టి చిరంజీవులు పిలుపునిచ్చారు.

# రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబం

లక్ష్మణ్ వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్

తెలంగాణ బ్యూరోప్రతినిది: తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి మరోసారి బీజేపీపై, ముఖ్యంగా బీజేపీ నేత లక్ష్మణ్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన, గాంధీ కుటుంబంపై వ్యాఖ్యలు చేసిన లక్ష్మణ్‌కు అనుభవం, అవగాహన ఏమీ లేవని, చరిత్రకు గౌరవం తెలియదని మండిపడ్డారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ.. "బీజేపీ లక్ష్మణ్ వయస్సు 69 ఏళ్లు. స్వతంత్రం వచ్చి 78 ఏళ్లు. అప్పటికి ఆయనే పుట్టలేదు. అలా ఉన్న వ్యక్తి రాహుల్ గాంధీ ఇంట్లో 3 ఎంపీ సీట్లు ఎందుకని మాట్లాడతాడా?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పుట్టింది 140 ఏండ్ల క్రితం. మీ పార్టీ పుట్టింది 40 ఏండ్ల క్రితం. మా చరిత్ర, మీ చరిత్రకు 100 ఏళ్ల తేడా ఉంది. అర్హతలేని వ్యాఖ్యలు చేయడం బీజేపీ నాయకులకు అలవాటయ్యింది అని అన్నారు. అలాగే, రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం చేసిన త్యాగాలు దేశం మొత్తం తెలుసు. మీ బీజేపీలో ఎవరైనా అలాంటి త్యాగం చేశారా? అని ప్రశ్నించారు. లక్ష్మణ్ నోరు ఉంది అని ఎవరిపైనా మాట్లాడలేం. ముందుగా మీ అమ్మ-నాన్నను అడుగు. గాంధీ కుటుంబం అంటే ఏమిటో వాళ్లతో తెలుసుకో. దేవుళ్ల తర్వాత దేవుళ్లు వాళ్లే అని చెబుతారు అని జగ్గారెడ్డి తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. లక్ష్మణ్‌కి స్వయంగా 3-4 పదవులు వచ్చాయి. బీజేపీ పార్లమెంటరీ బోర్డు మెంబర్ కూడా. దేశం కోసం ఏమి చేశాడు? అలాంటి వ్యక్తి రాహుల్ గాంధీని విమర్శించడం ఏం న్యాయం? అని ప్రశ్నించారు.

# పూలే ఆశయ సాధనకై కృషి చేయాలి

● వంద శాతం అక్షరాస్యతతో భారతదేశం అగ్ర రాజ్యంగా నిలవాలి
● తెలంగాణ బీసీ విధ్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో
● విధ్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ అధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్య ద్వారానే ఈ సమాజం యొక్క రూపు రేఖలు మార్చగలం అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్య చదువుకోవాలి, విద్యా హక్కు చట్టం అమలు చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం మరో 119 గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలి, విద్యకు పెద్దపీట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పీట్ల శ్రీధర్, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు వల్లపు శివ, యువజన సంఘం జాతీయ అధ్యక్షులు వేముల భరత్, తల్లారి మల్లేష్, బత్తుల లక్ష్మీకాంతయ్య, దండుగుల మైసయ్య, బండారు శంకర్ ,జెరుపటి రాజు, ముద్దంగుల ఆంజనేయులు, హీరో మంజునాథ్, జెరిపటి మధు, దండుగుల శేఖర్, వల్లెపు గిరీష్, గుంజ ఆంజనేయులు, గోగుల రమేష్, లక్ష్మీనారాయణ, మల్లె కృష్ణ, పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

● ఖైరతాబాద్ కొత్త డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్
● కాంగ్రెస్ నేత జి.లక్ష్మణ్ ఆధ్వర్యంలోఘన సన్మానం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు మోతె రోహిత్ అన్నారు. శుక్రవారం నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు జి. లక్ష్మన్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ జిల్లా కొత్తగా నియమితులైన డీసీసీ అధ్యక్షులు శ్రీ మోత రోహిత్కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహా బస్తీలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలోమోత రోహిత్ మాట్లాడారు. "డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన ఏఐసీసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కే.సీ. వేణుగోపాల్, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, మాజీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు అంబర్పేట్ ఇంచార్జ్ డాక్టర్ సీ. రోహిన్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు. అలాగే నన్ను ఈ పదవికి ప్రతిపాదించిన నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులందరికీ కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయినాథ్, కే. శ్రీకాంత్, కళ్యాణ్, ఠాగూర్ హరి తిలక్ సింగ్, సంజయ్, ప్రశాంత్ యాదవ్, శివ, అనిల్, కృష్ణ, జగదీష్, ఈశ్వర్, జీవన్, కె. సాయిరాం, ఇ. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# కర్ణాటక కాంగ్రెస్‌లో సంక్షోభం?

## సీఎంను మార్పుపై సిద్దూ- డికెల యుక్తులు
## ఇద్దరితోనూ ఆటలాడుకుంటున్న అధిష్ఠానం

**కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశంలో చాలా తక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాయి. ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రంలో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలను పక్కనపెట్టి సీట్ కోసం కొట్లాడుతున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సిద్ధరామయ్య సీఎంగా పదవిని అలంకరించారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎం గా డీకే శివకుమార్ ను ఎన్నుకున్నారు. ఈ ఇద్దరు నాయకులకి కర్ణాటక రాష్ట్రంలో మంచి పేరు కలిగిన వారే. కాంగ్రెస్ కర్ణాటకలో గెలిచిన తర్వాత ముందుగా సిద్ధరామయ్యకు సీఎం అవకాశం ఇచ్చి రెండున్నర సంవత్సరాల తర్వాత డీకే శివకుమార్ కు ఇస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ అధిష్ఠానం. అయితే తాజాగా రెండున్నర సంవత్సరాలు పూర్తి కావడంతో డీకే శివకుమార్ తనకు సీఎం పదవి కావాలని తిరుగుబాటు చేస్తున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

కర్ణాటకలో రాజకీయం రసవత్తరంగా మారింది. సీఎం సీటు కోసం అగ్ర సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య పోరు తీవ్రమైంది. కన్నడ నాటి రాజకీయాలు బిగ్ బాస్ ను మించిపోతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య నాయకత్వ పోరు తీవ్రమవుతోంది. తాజాగా సీఎం సీటు పంచాయితీ దిల్లీకి మారింది. వక్కలిగ వర్గానికి చెందిన శివకుమార్ ఇక తన ఓపిక నశించిందని పరోక్షంగా సూచనలు చేస్తున్నారు. ఓబీసీ నాయకుడు సిద్ధరామయ్య 2028 వరకు తానే సీఎం అంటున్నారు. దీంతో సిద్ధరామయ్య ప్రభుత్వం ఐదేళ్ల పూర్తి చేయడంపై సందేహం నెలకొంది. సిద్ధరామయ్య, శివకుమార్ వర్గాలు దిల్లీలో లాబీయింగ్ మొదలుపెట్టాయి. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు విధేయులైన 10 మంది ఎమ్మెల్యేలు దిల్లీకి బయలుదేరారని సమాచారం. అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల తర్వాత శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేస్తామని కాంగ్రెస్ అధి నాయకత్వం హామీ ఇచ్చిందని డీకే వర్గం చెబుతోంది.కర్ణాటకలో నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారానికి ఇంకా తెరపడలేదు. సీఎం సీటు కోసం సిద్ధరామయ్య, శివకుమార్?ల మధ్య కోల్డ్‌వార్ కొనసాగుతుంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. త్వరలోనే అధిష్ఠానం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.

### హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడ్

అయితే ఇద్దరు నాయకులు కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ప్రకటన చేస్తున్నారు. ముందస్తు ఎన్నికలు జరగనున్నాయని బీజేపీ ప్రచారం చేస్తుండడంతో.. ఆ వాదనలను ఇరువురు నేతలు తోసిపుచ్చారు. 140 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఐక్యంగా ఉన్నారని చెబుతున్నారు.

### నాన్నే ఐదేళ్లు సిఎం

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై చర్చలు జరుగుతున్న వేళ సీఎం కాంగ్రెస్ ఎమ్మెల్యే, సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎంను మార్చాల్సిన అవసరం లేదని, ఆ పదవిలో తన తండ్రి పూర్తి స్థాయిలో కొనసాగుతారని తెలిపారు. సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య అధికార భాగస్వామ్య ఒప్పందం గురించి తనకు తెలియదని పేర్కొన్నారు. విలేకర్లతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'నా అభిప్రాయం ప్రకారం ముఖ్యమంత్రిని మార్చాల్సిన అవసరం లేదు. సిద్ధరామయ్య పూర్తిస్థాయి ముఖ్యమంత్రిగా కొనసాగతారు. నేతృత్వ మార్పు ఎందుకు మళ్లీ మళ్లీ చర్చకు వస్తుందో నాకు తెలియదు. అధికారణ పంపిణీ విషయంలో ముందుగా ఏదైనా ఒప్పందం జరిగింది కూడా నాకు తెలియదు. అయినప్పటికీ, హైకమాండ్ నిర్ణయమే తుది నిర్ణయం. అధికార భాగస్వామ్యం గురించి నాకు ఎవరూ చెప్పలేదు. ఎమ్మెల్యేలు దిల్లీలో లాబీయింగ్ చేయడం ఇదే మొదటిసారి కాదు. ఇది ఇతర పార్టీల్లో కూడా జరిగింది. మేమంతా హైకమాండ్ నిర్ణయానికే కట్టుబడి ఉన్నాం. మార్పు అవసరం లేదు. అవసరంలేని చర్చలు ఉండకూడదు. హైకమాండ్ అన్ని విషయాలు పరిశీలించి ఉత్తమ నిర్ణయం తీసుకుంటుంది' అని యతీంద్ర తెలిపారు.

### కాంగ్రెస్ నేతలను కలవలేదు : డీకే శివకుమార్

ఇదిలా ఉండగా నాయకత్వ మార్పు గురించి వస్తున్న ఊహాగానాలను డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తోసిపుచ్చారు. ఏ విషయంలోనూ తొందరపడటం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి పదవి గురించి కాంగ్రెస్ సీనియర్ నాయకులతో ఎటువంటి చర్చలు జరపలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. ముంబయికి బంధువుల కార్యక్రమానికి వచ్చినట్లు విలేకర్లుతో తెలిపారు. ఇక్కడ ఎలాంటి సమావేశం జరగలేదని పేర్కొన్నారు. ముంబయిలో సమావేశం ఎందుకు జరుగుతుంది? సమావేశం జరగాలంటే అది బెంగళూరు లేదా దిల్లీలోనే జరుగుతుందని అన్నారు.

### ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలి

నవంబర్‌లో ఆ మార్పు ఉండొచ్చున్న వార్తలు, ఈ నెల ముగింపునకు వచ్చినా ఇంకా ఆగడం లేదు. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్? సంచలన పోస్ట్? చేశారు. పద శక్తి ప్రపంచ శక్తి అని, ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడమే ప్రపంచలోని అతిపెద్ద శక్తి అని అన్నారు. మాటను నిలబెట్టుకోవడంలో జడ్జి అయినా, రాష్ట్రపతి అయినా ఇచ్చిన మాట ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆయన ఎక్స్?లో రాసుకొచ్చారు.

### డి.కె సిఎం అయితే పూర్తిగా మద్దతిస్తా

మరోవైపు, కర్ణాటక హెూం మంత్రి జి. పరమేశ్వర సీఎం మార్పుపై కీలక వ్యాఖ్యలు చేశారు. డీకే శివకుమార్ సీఎం అయ్యేందుకు తాను పూర్తిగా మద్దతిస్తానని తెలిపారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడారు. అధికార మార్పిడి జరిగి, శివకుమార్?కు సీఎం బాధ్యతలు అప్పగించినా తాను దానికి అంగీకరిస్తానన్నారు. తనకు ముఖ్యమంత్రి అవ్వాలనే కోరిక ఉందని పరమేశ్వర తెలిపారు. పార్టీ కోసం తాను చేసి కృషి గురించి హైకమాండ్?కు తెలుసునని, వారే తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. మల్లిఖార్జున ఖర్గే కూడా కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి తగిన వ్యక్తి ఆయన అన్నారు.



### ఇది ఒకరిద్దరూ కలిసి తీసుకోవాల్సిన నిర్ణయం కాదు!

ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి పదవి ఎవరికి కట్టబెట్టాలన్న విషయంపై కాంగ్రెస్? జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే మీడియాతో మాట్లాడారు. ఇది ఒక్కరిద్దరు తీసుకోవాల్సిన నిర్ణయం కాదని, సమష్టిగా తీసుకోవాల్సిన నిర్ణయమని చెప్పారు. అందరినీ పిలిచి చర్చలు నిర్వహించాలని, ఈ చర్చలో కాంగ్రెస్? అగ్రనేత రాహుల్?గాంధీ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్?లు ఉంటారని తెలిపారు. వీరితో పాటు ఇతర సభ్యులు కూడా చర్చల్లో పాల్గొంటారని అన్నారు. అయితే వీరందరితో కలిసి చర్చించిన తర్వాతే అసలు నిర్ణయం తీసుకుంటామని ఖర్గే మీడియాకి వెల్లడించారు.

### అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు సన్నద్ధం కావాలి

కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కెఎన్ రాజన్న కూడా సీఎం మార్పుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్పీ) నిర్ణయించాలని, అందువల్ల అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు సన్నద్ధం కావాలని తెలిపారు. సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నది సీఎల్‌పీ అని ఆయన గుర్తుచేశారు. అయితే రాజన్న సిద్ధరామయ్య వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అదే విధంగా హెూంమంత్రి జి పరమేశ్వర గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ముఖ్యమంత్రి పదవికి ఆయన్ను రెండో ఎంపికగా అని సూచించారు. నాయకత్వం గురించి మాట్లాడవద్దని హైకమాండ్ చెప్పిందని, అందుకే తాను దాని గురించి మాట్లాడనని రాజన్న అన్నారు. సిద్ధరామయ్య ఐదేళ్లు సీఎంగా ఉండాలన్నది తన వ్యక్తిగత కోరిక అని చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో ఏఐసీసీ దీనిపై స్పష్టత ఇస్తుందని పేర్కొన్నారు.ఇక పార్టీలో ఈ గందరగోళ పరిస్థితులు సంక్షోభంగా మారకముందే చక్కబెట్టాలని సీనియర్ మంత్రి డాక్టర్ జి పరమేశ్వర్ అధిష్ఠానానికి సూచించారు. వీలైనంత త్వరగా ఓ నిర్ణయానికి రావాలన్నారు. మరోవైపు సతీశ్ జారి?హెూళి, హెచ్.సి.మహదేవప్ప, కె.రాజణ్ణ, శివరాజ్ తంగడిగె తదితర అహింద మంత్రులు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నివాసంలో ప్రత్యేకంగా సమావేశమై తమ కార్యాచరణపై తీర్మానాలు చేశారు. వీరంతా త్వరలో దిల్లీకి వెళ్లి తమ అభిప్రాయాలను స్పష్టం చేయాలని చూస్తున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రెండున్నరేళ్ల తర్వాత ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది.

**బి.వి.రమణ**
**94407 40015**

## ట్రబుల్ షూటర్ కే ట్రబుల్



కాంగ్రెస్‌లో ట్రబుల్‌షూటర్‌గా పిలిచే శివ కుమార్ తన ఎత్తుగడలు వేస్తున్నారు. శివకుమార్ మంగళవారం సిద్ధరామయ్య సహాయకుడు సతీష్ జార్కిహెూలితో అర్ధరాత్రి సమావేశం అయ్యారు. సిద్ధరామయ్యను విడిచిపెట్టనని జార్కిహెూళి ఆయనకు చెప్పారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. శివకుమార్ ఇటీవల బెంగళూరుకు వచ్చినప్పుడు కాంగ్రెస్ చీఫ్ ఖర్గేను కలవలేదు. ఖర్గే సిద్ధరామయ్యతో గంటసేపు సమావేశం అయ్యారు. రాహుల్ గాంధీతో కూడా శివ కుమార్ మాట్లాడలేకపోయారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

## సీఎం సీటు పంచాయితీ



కర్ణాటక డ్రామా ఇప్పుడు 1,800 కి.మీ దూరంలోని దిల్లీకి మారింది. ఈ సమస్యను పరిష్కరించడానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య, శివకుమార్ సహా సీనియర్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే చెప్పారు. కాంగ్రెస్ హైకమాండ్ చర్చించి ఈ గందరగోళానికి ముగింపు పలుకుతుందని ఖర్గే అన్నారు. హైకమాండ్ నిర్ణయిస్తే డీకే శివకుమార్‌ను సీఎంగా అంగీకరించడానికి తనకు ఎటువంటి అభ్యంతరం లేదని సిద్ధరామయ్యకు సన్నిహితుడైన హెూంమంత్రి పరమేశ్వర అన్నారు. సిద్ధరామయ్య మద్దతుదారుడు జమీర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. 2028 వరకు సీఎం పదవి ఖాళీగా లేదని స్పష్టంచేశారు. డీకే శివకుమార్ పరోక్షంగా తన అసహనానికి వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'ప్రపంచంలోనే అతిపెద్ద శక్తి మాట నిలబెట్టుకోవడం' అని రాశారు. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ అయిన శివకుమార్ .. గతంలో మాట్లాడుతూ.. పార్టీలోని 5-6 మందికి మాత్రమే అధికారాన్ని పంచుకునే "రహస్య ఒప్పందం" గురించి తెలుసని అన్నారు. తనను ముఖ్యమంత్రిని చేయమని ఏనాడూ అడగలేదన్నారు.



# ఓటమికి గంభీర్ కారణం కాదు : అశ్విన్



టీమిండియా సిరీస్ పరాజయానికి హెడ్కోచ్ గౌతం గంభీర్ ను బాధ్యుడిని చేయడం తగదని భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. ఆటలో గెలుపోటములు సహజమని.. ఓటమికి ఆటగాళ్లు కూడా బాధ్యులేనని పేర్కొన్నాడు. కాగా పాతికేళ్ల తర్వాత సొంతగడ్డపై టీమిండియా సౌతాఫ్రికా చేతిలో టెస్టులలో 2–0తో వైట్వాష్ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కోచ్ గంభీర్పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. అతడిని కోచ్ పదవి నుంచి తొలగించాలనే డిమాండ్ వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్లో కీలక వ్యాఖ్యలు చేశాడు.

అది సరైంది కాదు : "ఇదొక క్రీడ. గెలుపోటములు సహజం. జట్టును నిర్వహించడం అంత సులభం కాదు. ఈ పరాజయానికి గంభీర్ కూడా బాధపడుతున్నాడు. మనం దాన్ని అర్థం చేసుకోవాలి. దీనికి ఎవరినో ఒకరిని బాధ్యులను చేసి తప్పిస్తే మంచిదని అనిపించవచ్చు. కానీ అది సరైంది కాదు. ప్రతి ఒక్కరూ జవాబుదారీతనం ఆశిస్తుంటారు.

**తప్పంతా వాళ్లదే :** భారత క్రికెట్ ఆర్థికంగా చాలా పటిష్టంగా ఉంది. అందుకే బాధ్యత ఎవరు తీసుకుంటారు అని అందరూ ఎదురుచూస్తున్నారు. అలా అని కోచ్ బ్యాట్ పట్టుకొని మైదానంలోకి దిగి ఆడలేడు కదా. ఆటగాళ్లు కూడా బాధ్యత తీసుకోవాలి. వ్యక్తిగతంగా ఏ ఒక్కరి పైనా దాడి చేయడం తగదు.కోచ్, కెప్టెన్ జట్టు కూర్పు గురించి నిర్ణయాలు తీసుకుంటారు. అయితే, ఈసారి మన ఆటగాళ్లలో ఒక్కరూ బాధ్యతాయుతంగా ఆడినట్లు కనిపించలేదు. పిండి కొద్దీ రొట్టె అంటారు. అసలు పిండే లేకుంటే రొట్టెలు ఎలా చేస్తారు?

**గంభీర్ నా బంధువు కాదు..**

గంభీర్ కూడా ఓటమి విషయంలో బాధపడుతూ ఉంటాడు. నేను అతడికి మద్దతుగా మాట్లాడుతున్నానంటే.. అతడు నా బంధువు అని అర్థం కాదు. తప్పులు జరగడం సహజం. అయితే, ఇలాంటి ఘోర పరాభవాలు ఎదురైనపుడు జవాబుదారీతనంగా ఉండటం అత్యంత ముఖ్యం. తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకుని సరిదిద్దుకోవాలి" అని అశ్విన్ వివరించాడు : కాగా ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ 2025–27 సీజన్లో భాగంగా టీమిండియా స్వదేశంలో సౌతాఫ్రికాతో రెండు టెస్టులు ఆడింది. కోల్కతాలో 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన భారత్.. గువాహటిలో జరిగిన రెండో టెస్టులో మరీ దారుణంగా 408 పరుగుల భారీ తేడాతో చిత్తు చిత్తుగా ఓడింది. ఇక భారత టెస్టు క్రికెట్ చరిత్రలో పరుగుల పరంగా ఇదే అతిపెద్ద ఓటమి. అంతకు ముందు గంభీర్ మార్గదర్శనంలోనే టీమిండియా స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 3–0తో క్లీన్స్వీప్ అయిన విషయం తెలిసిందే.

# మహిళా టీ20 సిరీస్ షెడ్యూల్

భారత మహిళా క్రికెట్ జట్టు స్వదేశంలో శ్రీలంకతో టీ20 సిరీస్ ఆడనుంది. ఇందుకు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శుక్రవారం షెడ్యూల్ విడుదల చేసింది. సొంతగడ్డపై భారత జట్టు శ్రీలంకతో డిసెంబరు 21 నుంచి డిసెంబరు 30 వరకు ఐదు టీ20 మ్యాచ్లు ఆడనున్నట్లు తెలిపింది. ఈ సిరీస్కు విశాఖపట్నం, తిరువనంతపురం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు బీసీసీఐ తన ప్రకటనలో పేర్కొంది. నిజానికి భారత్– బంగ్లాదేశ్ మహిళా జట్ల మధ్య సిరీస్ జరగాల్సింది. ఇందుకోసం భారత జట్టు బంగ్లాదేశుకు వెళ్లాల్సి ఉండగా.. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య పరిస్థితుల దృష్ట్యా సెప్టెంబరు 2026కు ఈ టూర్ను వాయిదా వేశారు.

**టీ20 ప్రపంచకప్–2026కి సన్నాహకంగా**

ఈ క్రమంలో శ్రీలంకతో భారత్ మ్యాచ్లు ఆడే విధంగా తాజాగా షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో ఐసీసీ వన్డే ప్రపంచకప్–2025లో చాంపియన్గా నిలిచిన తర్వాత భారత జట్టు.. శ్రీలంకతో టీ20 సిరీస్ ద్వారా తమ తదుపరి ప్రయాణాన్ని మొదలుపెట్టనుంది.

ఇంగ్లండ్ వేదికగా జూన్ 12– జూలై 5 వరకు జరుగనున్న మహిళల టీ20 ప్రపంచకప్–2026 టోర్నీకి ఇరుజట్లకు ఇది మంచి సన్నాహకంగా ఉపయోగపడనుంది. ఇదిలా ఉంటే.. శ్రీలంకతో సిరీస్ ముగిసిన తర్వాత భారత మహిళా క్రికెటర్లు మహిళల ప్రీమియర్ లీగ్తో బిజీగా కానున్నారు.

మహిళల ప్రీమియర్ లీగ్ వేదికలు ఇవే

నవీ ముంబై, వడోదర వేదికలుగా జనవరి 9 – ఫిబ్రవరి 5 మధ్య ఈ టోర్నీ నిర్వహించనున్నట్లు బీసీసీఐ గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత మహిళా జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఫిబ్రవరి 15– మార్చి 6 వరకు మల్టీ ఫార్మాట్ టోర్నీ ఆడనుంది.

భారత్ వర్సెస్ టీ20 సిరీస్ షెడ్యూల్

డిసెంబరు 21– ఆదివారం– తొలి టీ20– విశాఖపట్నం

డిసెంబరు 23– మంగళవారం– రెండో టీ20– విశాఖపట్నం

డిసెంబరు 26– శుక్రవారం– మూడో టీ20– తిరువనంతపురం



డిసెంబరు 28– ఆదివారం– నాలుగో టీ20– తిరువనంతపురం

డిసెంబరు 30– మంగళవారం– ఐదో టీ20– తిరువనంతపురం.

# జూనియర్ హాకీ ప్రపంచకప్‌కు భారత్ వేదిక




చెన్నై/మదురై: గత 12 ఏళ్లలో నాలుగోసారి జూనియర్ పురుషుల ప్రపంచకప్ అండర్–21 హాకీ టోర్నీకి భారత్ ఆతిథ్యమివ్వనుంది. చెన్నై, మదురై నగరాల్లో జరిగే ఈ మెగా టోర్నీకి నేడు తెర లేవనుంది. 46 ఏళ్ల ఈ టోర్నమెంట్ చరిత్రలో తొలిసారి 24 జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. 2009లో 20 జట్లు బరిలోకి దిగగా... ఆ తర్వాత జరిగిన నాలుగు ప్రపంచకప్లలో 16 జట్లు పోటీపడ్డాయి. ఈసారి 24 జట్లకు అవకాశం కల్పించారు.

మాజీ చాంపియన్ పాకిస్తాన్ జట్టు అర్హత సాధించినా... భారత్తో ఉద్రిక్త వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈ టోర్నీ నుంచి వైదొలిగింది. పాకిస్తాన్ స్థానాన్ని ఒమన్ జట్టుతో భర్తీ చేశారు. నేడు జరిగే తమ తొలి లీగ్ మ్యాచ్లో చిలీ జట్టుతో భారత్ ఆడుతుంది. భారత కాలమానం ప్రకారం రాత్రి గం. 8:30 నుంచి ఈ మ్యాచ్ జరుగుతుంది. అనంతరం భారత్ 29న ఒమన్ జట్టుతో, డిసెంబర్ 2న స్విట్జర్లాండ్ జట్టుతో తలపడుతుంది.

సీనియర్ జట్టు దిగ్గజ గోల్కీపర్ పీఆర్ శ్రీజేశ్ హెడ్ కోచ్గా ఉన్న భారత జూనియర్ జట్టుపై భారీ అంచనాలే ఉన్నాయి. ప్రపంచ ర్యాంకింగ్స్లో రెండో స్థానంలో ఉన్న భారత్కు ప్రపంచ నంబర్వన్, ఏడుసార్లు విజేత జర్మనీ జట్టు నుంచి గట్టిపోటీ ఎదురవనుంది. ఇటీవల మలేసియాలో జరిగిన సుల్తాన్ ఆఫ్ జొహెూర్ కప్లో భారత జట్టు రజత పతకం సాధించి మంచి ఫామ్లో ఉంది.

యితే పెనాల్టీ కార్నర్లను గోల్స్గా మలిచే అంశమే భారత్ను వేధిస్తోంది. జొహెూర్ కప్లో భారత జట్టుకు 53 పెనాల్టీ కార్నర్లు లభించగా... కేవలం ఎనిమిదింటిని మాత్రమే గోల్స్గా మలిచింది. 'అవును. పెనాల్టీ కార్నర్లను గోల్స్గా మలిచే అంశంపై మేము దృష్టి పెట్టాం. ప్రాక్టీస్ సెషన్స్లో రోజుకు 200–300 సార్లు డ్రాగ్ ఫ్లిక్ చేశాము.

ఈ సాధన ఫలితాలు ఇస్తుందని ఆశాభావంతో ఉన్నాం' అని హెడ్ కోచ్ శ్రీజేశ్ వ్యాఖ్యానించాడు. రోహిత్ సారథ్యంలో భారత జట్టు ఈ మెగా టోర్నీలో ఆడనుంది. ఇప్పటికే భారత సీనియర్ జట్టుకు 21 మ్యాచ్లో ప్రాతినిధ్యం వహించిన డ్రాగ్ఫ్లికర్ అరిజిత్ సింగ్ హుండల్పై భారీ అంచనాలు ఉన్నాయి.

ఏ గ్రూప్లో ఎవరున్నారంటే...

గ్రూప్ 'ఎ': కెనడా, జర్మనీ, ఐర్లాండ్, దక్షిణాఫ్రికా.

గ్రూప్ 'బి': భారత్, చిలీ, ఒమన్, స్విట్జర్లాండ్.

గ్రూప్ 'సి': జపాన్, న్యూజిలాండ్, చైనా, అర్జెంటీనా.

గ్రూప్ 'డి': బెల్జియం, స్పెయిన్, ఈజిప్ట, నమీబియా.

గ్రూప్ 'ఇ': ఇంగ్లండ్, మలేసియా, నెదర్లాండ్స్, ఆస్ట్రియా.

గ్రూప్ 'ఎఫ్': ఆస్ట్రేలియా, కొరియా, బంగ్లాదేశ్, ఫ్రాన్స్.

ముందుకెళ్లాలంటే...

మొత్తం 24 జట్లను ఆరు గ్రూప్లుగా విభజించారు. ఒక్కో గ్రూప్లో నాలుగు జట్లకు చోటు కల్పించారు. వరుసగా ఐదు రోజులపాటు లీగ్ మ్యాచ్లు జరుగుతాయి. తొలి మూడు రోజులు ఎనిమిది లీగ్ మ్యాచ్ల చొప్పున... ఆ తర్వాతి రెండు రోజులు నాలుగు మ్యాచ్ల చొప్పున నిర్వహిస్తారు. లీగ్ దశ ముగిశాక ఆరు గ్రూప్లో అగ్రస్థానంలో నిలిచిన ఆరు జట్లు... ఆ తర్వాత రెండో స్థానంలో నిలిచిన మేటి రెండు జట్లు క్వార్టర్ ఫైనల్కు అర్హత సాధిస్తాయి. మిగతా 16 జట్లు వర్గీకరణ మ్యాచ్లు ఆడతాయి. ఇప్పటి వరకు ఐదు జట్లు మాత్రమే జూనియర్ ప్రపంచకప్లో విజేతలుగా నిలిచాయి. ఈ జాబితాలో జర్మనీ, భారత్, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, పాకిస్తాన్ ఉన్నాయి. జూనియర్ ప్రపంచకప్ టోర్నీకి భారత్ ఆతిథ్యమివ్వడం ఇది నాలుగోసారి. గతంలో భారత్ 2013, 2016, 2021లలో కూడా ఈ మెగా ఈవెంట్కు వేదికగా నిలిచింది. ఇప్పటి వరకు 13 సార్లు జూనియర్ ప్రపంచకప్ జరిగింది. అత్యధికంగా జర్మనీ జట్టు 7 సార్లు టైటిల్ సాధించింది. భారత్ (2001, 2016) అర్జెంటీనా (2005, 2021) జట్లు రెండు సార్లు చొప్పున చాంపియన్గా నిలిచాయి. ఆస్ట్రేలియా (1997), పాకిస్తాన్ (1979) ఒక్కోసారి టైటిల్ అందుకున్నాయి.

# తన్వీ శర్మ సంచలనం

లక్నో: భారత యువ షట్లర్ తన్వీ శర్మ సంచలనం సృష్టించింది. సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ సూపర్–300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ప్రపంచ మాజీ చాంపియన్, ప్రపంచ మాజీ నంబర్వన్ నొజోమి ఒకుహరా (జపాన్)ను ఓడించి క్వార్టర్ ఫైనల్ చేరింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో 16 ఏళ్ల తన్వీ శర్మ 13–21, 21–16, 21–19తో రెండో సీడ్ ఒకుహరాపై విజయం సాధించింది.

59 నిమిషాల పాటు సాగిన హెూరాహెూరీ పోరులో తొలి గేమ్ కోల్పోయిన అనంతరం పుంజుకున్న తన్వీ... అద్వితీయ ఆటతీరుతో 2017 ప్రపంచ చాంపియన్ ఒకుహారాను కంగుతినిపించింది. ఈ ఏడాది యూఎస్ ఓపెన్ సూపర్–300 టోర్నీలో ఫైనల్కు దూసుకెళ్లిన తన్వీ... ఒకుహరాపై గెలవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొంది. 'ఈ ఏడాది నాకు గొప్పగా సాగుతోంది. ప్రపంచ జూనియర్ చాంపియన్షిప్లో రజత పతకం సాధించా. ఒకుహరాను ఓడిస్తానని అస్సలు ఊహించలేదు. అత్యుత్తమ ఆటతీరు కనబర్చాలనే లక్ష్యంతో బరిలోకి దిగా. తొలి గేమ్లో చాలా అనవసర తప్పిదాలు చేశాడు. ఆ సమయంలో గెలుపోటముల గురించి పక్కనపెట్టి నీ ఆట నువ్వు ఆడు అని కోచ్ సూచించారు. దాన్నే కొనసాగించి ఫలితం సాధించా. సుదీర్ఘ ర్యాలీస్ ఆడేందుకు నేను సిద్ధమే. ఒకవైపు చదువు కొనసాగిస్తూనే మ్యాచ్లకు సిద్ధమవుతున్నా' అని తన్వీ పేర్కొంది.

ప్రణయ్ పరాజయం

ఇక పురుషుల సింగిల్స్లో 19 ఏళ్ల మన్రాజ్ 21–15, 21–18తో హెచ్ఎస్ ప్రణయ్పై విజయం సాధించాడు. 43 నిమిషాల్లోనే ముగిసిన పోరులో ప్రణయ్ వరుస గేమ్లో పరాజయం పాలయ్యాడు. మహిళల సింగిల్స్ ఇతర మ్యాచ్లో టాప్ సీడ్ ఉన్నతి హుడా 21–15, 21–10తో తస్నీమ్ మీర్పై విజయం సాధించి క్వార్టర్స్లో అడుగుపెట్టింది.

ఇషారాణి బారువా 21–15, 21–8తో ఆరో సీడ్ పొలినా బుహ్రోవా (ఉక్రెయిన్)పై, రక్షిత శ్రీ 16–21, 21–19, 21–17తో దేవికా సిహాగ్పై విజయాలతో ముందంజ వేశారు. తాన్యా, అనుపమ పరాజయాలతో ఇంటిబాట పట్టారు.

శ్రీకాంత్ ముందుకు

పురుషుల సింగిల్స్లో ప్రపంచ మాజీ నంబర్వన్ కిడాంబి శ్రీకాంత్ 21–6, 21–16తో సనీత్ దయానంద్పై నెగ్గి క్వార్టర్స్కు చేరుకున్నాడు. ఇతర మ్యాచ్లో మిథున్ మంజునాథ్ 21–16, 17–21, 21–17తో ఆరో సీడ్, హైదరాబాద్ ప్లేయర్ తరుణ్ మన్నేపల్లిపై, ప్రియాన్షు రజావత్ 21%–16, 10–21, 21–12తో రాహుల్ భరద్వాజ్పై గెలిచి క్వార్టర్స్కు చేరుకున్నారు. కిరణ్ జార్జ్, ఆలాప్ మిశ్రా, సిద్ధార్థ్ గుప్తా టోర్నీ నుంచి నిష్క్రమించారు. పురుషుల డబుల్స్లో ఐదో సీడ్ హరిహరన్–అర్జున్ జంట 21–12, 21–18తో లా యీ షెంగ్–లిమ్ జె జియాన్ (మలేసియా) జోడీపై గెలిచింది. మహిళల డబుల్స్లో టాప్ సీడ్ గాయత్రి గోపీచంద్–ట్రెసా జాలీ ద్వయం 21–17, 21–12తో జెనిత్–లిఖిత (భారత్) జంటపై నెగ్గి క్వార్ట్ ఫైనల్లో అడుగు పెట్టింది.



# ఆర్‌సిబి, ఆర్ ఆర్ అమ్మకానికి సిద్ధం




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వచ్చే సీజన్కు ముందు కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ అమ్మకానికి సిద్ధమైనట్లు ప్రకటించగా, తాజాగా ఈ జాబితాలోకి రాజస్థాన్ రాయల్స్ (%==%) కూడా చేరినట్లు తెలుస్తోంది. ప్రముఖ పారిశ్రామికవేత్త హర్ష్ గొయెంకా చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ఈ వార్తలకు బలాన్నిచ్చింది."ఒకటి కాదు.. రెండు ఐపీఎల్ జట్లు అమ్మకానికి ఉన్నాయి. అవే ఆర్సీబీ, రాజస్థాన్ రాయల్స్. వీటిని దక్కించుకునేందుకు నలుగురైదుగురు కొనుగోలుదారులు రేసులో ఉన్నారు. పూణె, అహ్మదాబాద్, ముంబయి, బెంగళూరు, యూఎస్ఏ నుంచి కొత్త యజమానులు వస్తారేమో చూడాలి!" అని హర్ష్ గొయెంకా తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్గా మారి, క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ జట్టులో రాయల్స్ స్పోర్ట్స్ గ్రూప్కు 65 శాతం వాటా ఉంది.ఇదిలా ఉండగా, ఆర్సీబీ యాజమాన్య సంస్థ డియాజియో ఇప్పటికే ఫ్రాంచైజీ విక్రయ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించింది. ఈ విషయాన్ని బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్కు కూడా తెలియజేసింది. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆర్సీబీని కొనుగోలు చేసేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త అదర్ పూనావాలాతో పాటు మరో రెండు సంస్థలు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఈ పరిణామాలతో వచ్చే ఐపీఎల్ సీజన్లో ఈ రెండు జట్లు కొత్త యాజమాన్యాల చేతికి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# 2030 కామన్వెల్త్ ఆతిథ్యంపై సంబరాలు




న్యూఢిల్లీ: భారత్కు మళ్లీ కామన్వెల్త్ క్రీడల ఆతిథ్య భాగ్యం దక్కడంపై భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ), క్రీడాశాఖ కంటే కూడా అంతర్జాతీయ క్రీడా షూటింగ్ సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్), ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) తెగ సంబరపడిపోతున్నాయి. భారత్కు 2030 ఆతిథ్య హక్కులు దక్కడాన్ని ఈ రెండు క్రీడా సమాఖ్యలు స్వాగతించాయి. దీంతో ఈ మెగా ఈవెంట్లో తిరిగి ఈ రెండు క్రీడాంశాలు చేరతాయని ఆశిస్తున్నాయి. వచ్చే ఏడాది స్కాట్లాండ్ దేశంలో జరిగే గ్లాస్గో–2026 కామన్వెల్త్ క్రీడల నుంచి షూటింగ్, బ్యాడ్మింటన్ ఈవెంట్లను తొలగించారు. ఇది భారత శిబిరాన్నే కాదు... ఐఎస్ఎస్ఎఫ్, బీడబ్ల్యూఎఫ్లను సైతం తీవ్రంగా నిరుత్సాహపరిచింది. ఎందుకంటే ఈ రెండు ఈవెంట్లలో చెప్పుకోదగ్గ సంఖ్యలో బంగారు, రజత, కాంస్య పతకాల్ని మన క్రీడాకారులు సాధిస్తారు. ఈ పతకాలతో ఆయా అథ్లెట్లకు నజరానాలు, ప్రభుత్వ ఉద్యోగాలు, ఈపాటికే ఉద్యోగాలుంటే పదోన్నతులు సైతం దక్కుతాయి. కానీ ఈవెంట్లకు కత్తెర వేయడంతో భారత షూటర్లు, షట్లర్లకు అశనిపాతమైంది. అయితే 2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్య హక్కుల్ని బుధవారం భారత్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఆతిథ్య దేశం ప్రాధాన్యతలకు అనుగుణంగా ఈ రెండు క్రీడల్ని చేరుస్తారని ఐఎస్ఎస్ఎఫ్, బీడబ్ల్యూఎఫ్ గట్టిగా ఆశిస్తున్నాయి.

**వడోదరలో క్రికెట్!**

అహ్మదాబాద్ వేదికగా జరిగే కామన్వెల్త్ క్రీడల్లో భాగంగా నిర్వహించబోయే క్రికెట్ పోటీలకు సమీప నగరం వడోదర వేదికయ్యే అవకాశముందని ఐఓఏ సీఈఓ రఘురామ్ అయ్యర్ తెలిపారు. దీనిపై ఇంకా అధికారక నిర్ణయం తీసుకోలేదని ఆయన చెప్పారు. భారత్లో జరిగే మెగా ఈవెంట్లో 15 నుంచి 17 క్రీడాంశాలకు చోటు ఉంటుందని క్రీడా వర్గాలు వెల్లడించాయి.

# గంభీర్‌పై తివారీ విమర్శలు



భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్పై మాజీ ఆటగాడు మనోజ్ తివారీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించాడు. సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్లో టీమిండియా 0–2 తేడాతో ఘోరంగా ఓడిపోవడంతో గంభీర్ను టెస్ట్ కోచ్ పదవి నుంచి వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశాడు. రెండో టెస్టులో భారత్ 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే.ఈ ఓటమి తనను ఏమాత్రం ఆశ్చర్యపరచలేదని, గంభీర్ అనుసరిస్తున్న తప్పుడు వ్యూహాల వల్లే ఇది జరిగిందని తివారీ ఆరోపించాడు. "ఈ ఫలితం ముందే ఊహించిందే. జట్టులో అనుసరిస్తున్న ప్రక్రియ, ప్రణాళికలు సరైనవి కావు. జట్టులో పదేపదే మార్పులు చేయడం స్పష్టంగా కనిపించింది. ఈ ధోరణి గత కొన్ని సిరీస్ల నుంచి కొనసాగుతోంది" అని ఆయన ఓ జాతీయ మీడియాతో అన్నారు."భారత టెస్ట్ క్రికెట్ను కాపాడాలంటే బీసీసీఐ వెంటనే ఓ కఠిన నిర్ణయం తీసుకోవాలి. టెస్టులకు ప్రత్యేక కోచ్ను నియమించడానికి ఇదే సరైన సమయం. ఇందులో ఎలాంటి సందేహం లేదు" అని తివారీ పేర్కొన్నాడు.ఇటీవల గంభీర్ తన హయాంలో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ గెలిచామని, ఇంగ్లండ్లో టెస్ట్ సిరీస్ డ్రా చేసుకున్నామని చెప్పడాన్ని తివారీ తప్పుబట్టాడు. "గంభీర్ చెబుతున్న వన్డే జట్టును రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, విరాట్ కోహ్లీ కలిసి నిర్మించారు. గంభీర్ కోచ్గా లేకపోయినా భారత్ ఆ టోర్నీలు గెలిచేది. ఇక, ఇంగ్లండ్ సిరీస్ డ్రా కావడం గొప్పేమీ కాదు. ఆఖరి రోజు ఇంగ్లండ్ ఆటగాళ్లు అనవసర షాట్లు ఆడటంతోనే సిరీస్ 3–1తో కోల్పోకుండా బయటపడ్డాం" అని తివారీ విమర్శించాడు. కిందిస్థాయిలో అనుభవం లేని ఒక వైట్–బాల్ మెంటర్ను హెడ్ కోచ్గా చూడటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించాడు.

# 'అనగనగా ఒక రాజు' నుంచి మొదటి గీతం 'భీమవరం బల్మా'



వరుసగా మూడు ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి, 2026 సంక్రాంతికి తన తదుపరి చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించనున్నారు. ప్రచార చిత్రాలలో వైవిధ్యం చూపిస్తూ, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్న ఈ చిత్రం నుంచి తాజాగా మొదటి గీతం విడుదలైంది. 'భీమవరం బల్మా' పేరుతో వచ్చిన ఈ పాట, కాస్త ముందుగానే పండుగ వాతావరణాన్ని తీసుకొని వచ్చింది. మాస్ ప్రేక్షకులతో పాటు, యువత మెచ్చేలా 'భీమవరం బల్మా' గీతం ఉంది. ఈ పాటతో మొదటిసారి గాయకుడిగా మారిన నవీన్ పొలిశెట్టి, తొలి ప్రయత్నంలోనే ఆకట్టుకున్నారు. వినోదాన్ని పంచడంలోనే కాదు, పాటను ఆలపించడంలోనూ దిట్ట అనిపించుకున్నారు. ఇక కథానాయిక మీనాక్షి చౌదరితో కలిసి ఈ పాటలో ఆయన చేసిన నృత్య ప్రదర్శన కట్టిపడేసింది. ఇద్దరి జోడి చక్కగా కుదిరి, పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. మిక్కీ జె మేయర్ సంగీతం ఈ పాటకు ప్రధాన బలంగా నిలిచింది. విన్న వెంటనే శ్రోతల మనసు దోచుకోని, వారిచే కాలు కదిపించేలా.. ఆయన స్వరపరిచిన తీరు మెప్పించింది. చంద్రబోస్ అందించిన సాహిత్యం కూడా ఆకట్టుకునేలా ఉంది. అందరూ పాడుకునేలా తేలికైన పదాలతో.. ఎంతో అందంగా, అర్థవంతంగా పాటను రచించారు. నవీన్ పొలిశెట్టితో కలిసి గాయని నూతన మోహన్ అద్భుతంగా ఆలపించారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ పాట.. థియేటర్లలో పండగ వాతావరణాన్ని సృష్టిస్తుంది అనడంలో సందేహం లేదు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# డిజిటల్ పైరసీని ఎదుర్కోవాలి

హైదరాబాద్‌ను చలనచిత్ర కార్యకలాపాలకు ప్రపంచ కేంద్రంగా మార్చాలనే తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దార్శనికత, సంకల్పం అందరికీ తెలిసిందే. CODA (కంటెంట్ ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ - టోక్యో, జపాన్) నుండి జపాన్ ఫిల్మ్ & అనిమే పరిశ్రమ ప్రతినిధి బృందంతో సంభాషించిన



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతను, దానిని సాకారం చేయడానికి తెలంగాణ ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించారు డిజిటల్ పైరసీని ఎదుర్కోవడానికి చిత్ర పరిశ్రమకు పూర్తి మద్దతును అందిస్తామని హామీ ఇచ్చారు. CODA తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (TFCC)తో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన సందర్భంగా జపాన్ ప్రతినిధి బృందాన్ని మరియు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధిలను గౌరవనీయ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అభినందించారు మరియు చిత్ర పరిశ్రమ లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం నుండి ఎప్పటికప్పుడు అవసరమైన అన్ని సహాయాలను అందిస్తామని హామీ ఇచ్చారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవ ఉప ముఖ్యమంత్రులకు వారు ఇస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపింది. జపాన్ ప్రతినిధి బృందం గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపింది. ముందుగా వారు ప్రజా భవన్‌లో ఉప ముఖ్యమంత్రి గారికి CODA ప్రయాణం భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా జపనీస్ కంటెంట్‌కు పెరుగుతున్న ప్రజాదరణ గురించి వివరించారు. జపాన్‌లో తెలుగు చిత్రాలకు పెరుగుతున్న ఆదరణ గురించి కూడా తెలిపారు.

# అఖండ వెహికిల్ అద్భుతంగా డిజైన్ చేసిన అమర్ కి అభినందనలు- డైరెక్టర్ బోయపాటి శ్రీను

అఖండ 2 లో హీరో నందమూరి బాలకృష్ణ వాహనాన్ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. XDrive అత్యాధునిక ఇంజినీరింగ్‌తో నిర్మించగా, XStudios దానికి అద్భుతమైన సినిమాటిక్ లుక్‌ను అందించింది. పవర్, వారసత్వం, మాస్ ఎనర్జీకి నిదర్శనంగా నిలిచేలా ఈ వాహనం రూపుదిద్దుకుంది. నందమూరి బాలకృష్ణ గారి శక్తివంతమైన స్క్రీన్ ప్రెజెన్స్‌కు ప్రతిబింబంగా, కథనానికి అనుసంధానమైన డిజైన్‌తో రూపొందించబడింది. ఈ వేడుకకు దర్శకుడు బోయపాటి శ్రీను, ఆయన కోర్ క్రియేటివ్ టీమ్ ప్రత్యేకంగా హాజరయ్యారు. వెహికిల్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈరోజు ఈ వెహికల్ పరిచయ



కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. ఇప్పుడు మీరు చూసిన ఏవి వీడియోలో నా సినిమా కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన దాదాపుగా పది వెహికల్స్ ఉన్నాయి. అమర్ గారు అద్భుతంగా డిజైన్ చేస్తారు. ఇప్పుడు మీరు చూస్తున్న ఈ వెహికల్ రాత్రి పగలు కష్టపడి గొప్పగా డిజైన్ చేశారు. అందుకు ఆయనని అభినందించాలి. ఈ వెహికల్ ని యాక్షన్ లో ఎంత అద్భుతంగా వాడుకున్నామో అది మీరు థియేటర్స్ లో చూస్తున్నప్పుడు అర్థమవుతుంది. అది మీరు స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు చాలా ప్రౌడ్ గా ఫీల్ అవుతారు. ఒక పవర్ వున్న క్యారెక్టర్ దిగి వస్తుంటే దానికి తగ్గ ఒక ఆబ్జెక్ట్ ఉండాలి. క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్ గా ఉంటుందో ఈ వెహికల్ కూడా అంత పవర్ ఫుల్ గా ఉంటుంది.

# "అన్నగారు వస్తారు" టీజర్

స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ "వా వాతియార్" తెలుగు ప్రేక్షకుల ముందుకు "అన్నగారు వస్తారు" టైటిల్‌తో రాబో తోంది. ఈ సినిమా డిసెంబర్ లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "అన్నగారు వస్తారు" చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్ లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్



కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి సోషల్ మీడియా ద్వారా "అన్నగారు వస్తారు" సినిమా టీజర్ ను రిలీజ్ చేశారు. టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉందన్న అనిల్ రావిపూడి..హీరో కార్తీ, ప్రొడ్యూసర్ జ్ఞానవేల్ రాజా, ఇతర టీమ్ మెంబర్స్‌కు తన బెస్ట్ విశెస్ అందించారు. "అన్నగారు వస్తారు" టీజర్ ఎలా ఉందో చూస్తే - 'పోలీస్ ఆఫీసర్‌గా హీరో కార్తి రాకను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేస్తుంటారు స్థానిక ప్రజలు. వారితో కలిసి జోష్ ఫుల్ డ్యాన్స్ స్టెప్స్‌తో స్టైలిష్‌గా ఎంట్రీ ఇస్తాడు కార్తి. ఈ సెలబ్రేషన్స్ జరుగుతుండగానే, మరోవైపు కృతిశెట్టి, సత్యరాజ్, ఆనంద్ రాజ్, రాజ్ కిరణ్ వంటి కీ రోల్స్‌ను పరిచయం చేశారు. హీరో కార్తి చేసిన పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్సులతో టీజర్ ఆకట్టుకుంది'. "అన్నగారు వస్తారు" సినిమాలో ప్రేక్షకులు ఎంజాయ్ చేయబోయే యాక్షన్, కామెడీ ఎలిమెంట్స్ ను టీజర్ చిన్న శాంపిల్‌గా చూపించింది.

# 'పతంగ్' ఎమోసనల్ డ్రామా లిరికల్ వీడియో

న్యూ టాలెంట్‌ను ఎంకరైజ్ చేయడంలో ఎప్పుడూ ముందుండే సురేష్ ప్రొడక్షన్స్ అధినేత, ప్రముఖ నిర్మాత డి.సురేష్ బాబు తాజాగా 'పతంగ్' చిత్ర టీమ్‌తో చేతులు కలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ డి.సురేష్ బాబు సమర్పణలో ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల ఈ



చిత్రంను ప్రత్యేక్షంగా వీక్షించి, చిత్ర టీమ్‌ను ప్రశంసించిన ఆయన 'పతంగ్' చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తన సమర్పణలో చిత్రాన్ని విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. పతంగుల పోటీతో రాబోతున్న ఈ కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్, రిషన్ సినిమాస్, మాన్‌సూన్ టేల్స్ సంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నీ ఈ స్పోర్ట్స్ డ్రామా ఈ చిత్రానికి విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి నిర్మాతలు. ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, డి.సురేష్ బాబు సమర్పణలో ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రంలోని ఎమోసనల్ డ్రామా అంటూ కొనసాగే ఓ మాసివ్ పాటను చిత్ర సమర్పకుడు సురేష్‌బాబు విడుదల చేశారు.

# 'అర్జునుడి గీతోపదేశం'



రాజు వెడ్స్ రంబాయి ఫేమ్ అఖిల్ రాజ్ దివిజ ప్రభాకర్, ఆదిత్య శశికుమార్, సదన్, వసంతిక మచ్చ, హీరో హీరోయిన్స్‌గా రూపొందుతున్న చిత్రం అర్జునుడి గీతోపదేశం. వరలక్ష్మి శరత్ కుమార్ ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తున్నారు. సతీష్ గోగాడని దర్శకుడిగా పరిచయం చేస్తూ ఫస్ట్ కట్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై త్రిలోక్ నాథ్ కాళి శెట్టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. 80% షూట్ హైదరాబాద్, రాజమండ్రి, అమలాపురం పరిసర ప్రాంతాల్లో జరిగింది. ఆఖరి షెడ్యూల్ డిసెంబర్‌లో మొదలవుతుందని చిత్ర నిర్మాత త్రిలోక్ నాథ్ కాళిశెట్టి తెలిపారు. ఈ చిత్రంలో ఆదిత్య శశికుమార్, సదన్, వసంతిక మచ్చ, రాజీవ్ సాలుర్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# "త్రీ రోజెస్" సీజన్ 2 నుంచి 'లైఫ్ ఈజ్ ఎ గేమ్..' లిరికల్ సాంగ్




ఈషా రెబ్బా, సత్య, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ "త్రీ రోజెస్". ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ సీజన్ 2 డిసెంబర్ 12వ తేదీ నుంచి స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. రాశీ సింగ్ మరో కీ రోల్ చేసింది. ఈ సిరీస్‌ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. ఈ వెబ్ సిరీస్ నుంచి లైఫ్ ఈజ్ ఎ గేమ్ లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. లైఫ్ ఈజ్ ఎ గేమ్ పాటకు భాస్కరభట్ల రవికుమార్ ఇన్స్ పైరింగ్ లిరిక్స్ రాయగా, లిప్సిక అందంగా పాడారు. అజయ్ అరసాడ ఛాట్ బస్టర్ ట్యూన్ చేశారు. "త్రీ రోజెస్" సీజన్ 2 సిరీస్ లో ఫీమేల్ లీడ్ రోల్స్ చేసిన ఈషా రెబ్బా, రాశీ సింగ్, కుషిత కల్లపు వెకేషన్ లో ఎంజాయ్ చేస్తున్న సందర్భంగా ఈ సాంగ్ ను రూపొందించారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే - 'లైఫ్ అంటేనే ఆగని ఆట, కథ ముగిసేది ఆగిన చోట, గెలుపే లేని పందెం ఉందా, నేడో రేపో పరిచయమవనంటుందా, ఎన్నాళ్లు ఎన్నాళ్లు ఎన్నాళ్లిలా, కల జారిపోతుంటే కన్నీళ్లలా, కల్లాలు సంకెళ్లు తెంచాలిగా, నీ లైఫ్ , నీ బాసు నువ్వేగా..' అంటూ సాగుతుందీ పాట.

# డిసెంబర్ 6న సావిత్రి 90 వ జయంతి సభ : 'మహానటి' చిత్ర దర్శక నిర్మాతలకు సత్కారం



"మా మాతృమూర్తి, మహానటీ అయిన శ్రీమతి సావిత్రి గారి 90వ జయంతి వేడుకలను హైదరాబాద్ రవీంద్రభారతిలో డిసెంబర్ 1 నుంచి 6 వరకు 'సావిత్రి మహోత్సవ్' పేరిట నిర్వహిస్తున్నాము. ప్రముఖ కళా సంస్థ "సంగమం" ఫౌండేషన్ తో కలిసి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో డిసెంబర్ 1 నుంచి 5 వరకు సావిత్రి గారి సినిమాల ప్రదర్శన, పాటల పోటీలు ఉంటాయి. డిసెంబర్ 6న జరిగే సావిత్రి 90 వ జయంతి సభలో 'మహానటి' చిత్ర దర్శక నిర్మాతలైన నాగ్ అశ్విన్, ప్రియాంకాదత్, స్వప్నాదత్ లనూ, 'సావిత్రి క్లాసిక్స్' పుస్తక రచయిత సంజయ్ కిషోర్, ప్రచురణకర్త బొల్లినేని కృష్ణయ్య లనూ ప్రత్యేకంగా సత్కరిస్తున్నాము. మండలి బుద్ధప్రసాద్ గారి అధ్యక్షతన జరిగే ఈ సభకి భారత పూర్వ ఉపరాష్ట్రపతి వర్యులు శ్రీ వెంకయ్య నాయుడు గారు ముఖ్య అతిథిగా, చలన చిత్ర ప్రముఖులు ఆత్మీయ అతిథులుగా విచ్చేయనున్నారు"

- విజయచాముండేశ్వరి

# 'ఆంధ్ర కింగ్ తాలూకా'కు అద్భుతమైన రెస్పాన్స్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషించారు. ఈ చిత్రం నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలై బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్ ని నిర్వహించారు.

రియల్ స్టార్ ఉపేంద్ర మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ కథ విన్నప్పుడే థ్రిల్ అయిపోయాను. ఎమోషనల్ గా అద్భుతంగా అనిపించింది. కానీ టైటిల్ ఆంధ్ర కింగ్ అని చెప్పినప్పుడు కాస్త టెన్షన్ అనిపించింది. నేను ఎలా ఆంధ్ర



కింగ్ అవుతాను అనిపించింది. కానీ ఇప్పుడు అనిపిస్తుంది. ఇక్కడ ఉన్న వాళ్ళందరూ కూడా ఆంధ్ర కింగ్స్. నేను కింగ్ లాగా ఫీల్ అవుతున్నాను అంటే అది మీ గొప్పతనం. అంత పెద్ద మనసు మీది. నేను గత 25 ఏళ్లుగా ఎప్పుడు ఇక్కడికి వచ్చినా ఇది నా ప్లేస్ అనిపిస్తుంది. మైత్రి మూవీ మేకర్స్ లో ఫస్ట్ టైం వర్క్ చేయడం చాలా ఆనందంగా అనిపించింది. ఇది ఒక మంచి అవకాశంగా భావిస్తున్నాను. డైరెక్టర్ మహేష్ గారు అద్భుతమైన సినిమా తీశారు. హీరో ఫ్యాన్ మధ్య వున్న డివైన్ ఎమోషన్ ని అద్భుతంగా చూపించారు. నా ఫ్యాన్ సాగర్(రామ్) మహాలక్ష్మి(భాగ్యశ్రీ) అమెరికాలో సినిమా ప్రమోట్ చేస్తున్నారు. ఇప్పుడు కూడా ఫ్యాన్ ని అక్కడ పెట్టారు(నవ్వుతూ). సినిమాకి ఇంత అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన ఆడియన్స్ కి థాంక్యూ.

# 'లవ్ డేస్' పెద్ద విజయం సాధించాలి- దర్శకుడు సముద్ర

నవీన్, కుసుమ చందక జంటగా ఆన్ క్యాన్ ఎంటర్టైన్మెంట్స్, క్రిసెంట్ సినిమాస్ బ్యానర్ల మీద మాదల వెంకటకృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం 'లవ్ డేస్'. ఏ టాక్సిక్ లవ్ స్టోరీ అనేది ఉప శీర్షిక. ఈ మూవీని సురేష్ లంకలపల్లి తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన టైటిల్, గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు




సముద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు సముద్ర మాట్లాడుతూ .. "గీతాంజలి', 'తొలి ప్రేమ', 'అందాల రాక్షసి' లాంటి అద్భుతమైన ప్రేమ కథల్లా ఈ 'లవ్ డేస్' నిలిచిపోతుంది. 'లవ్ డేస్' పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. టీం అందరికీ ఈ మూవీ జీవితంలో ఎన్నో మెమోరీస్‌ను అందించాలని కోరుకుంటున్నాను. మనస్ఫూర్తిగా ఈ మూవీ బిగ్ సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నిర్మాత మాదల వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూలి .. "సురేష్ లంకలపల్లి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఈ ప్రయాణంలో అతని డెడికేషన్ నాకు చాలా నచ్చింది. ఆయనతోనే మళ్లీ నెక్ట్స్ సినిమా కూడా చేయబోతోన్నాం. భవిష్యత్తులో కూడా ఆయనతో సినిమాలు చేస్తాను. నేను చేయనున్న నాలుగో సినిమాలో ఆయనే హీరోగా నటిస్తారు. నవీన్, కుసుమ, ఆదిత్య ఇలా అందరూ ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు. మా మూవీ టైటిల్, గ్లింప్స్ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. త్వరలోనే మేం ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాం' అని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044